
మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph:9440032006

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 20.07.2026 | సంపుటి : 01 | సంచిక : 199 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 20.07.2026 | Volume : 01 | Issue : 199 | Pages : 12 | Cost : 2/- |

# బిల్లులు పాసయ్యేనా?



## నేటి నుంచి వర్షాకాల సమావేశాలు

## పార్లమెంట్ ముందుకు కీలక బిల్లులు

- రసవత్తరంగా సాగనున్న సమావేశాలు
-కేంద్రాన్ని నిలదీసేలా ప్రతిపక్షాల వ్యూహం
-నీట్, అయోధ్య అంశాలపై పోరుకు సిద్ధం
దీటుగా ఎదుర్కొనేందుకు అధికారపక్షం రెడీ
అఖిలపక్ష భేటీలో రగడ.. విపక్షాల వాకౌట్

**న్యూ ఢిల్లీ, జూలై 19**
నేటి నుంచిపార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభంకానున్నాయి. సోమవారం నుంచి ఆగస్టు 13 వరకుజరగనున్న ఈ సమావేశాలు దేశ చరిత్రలోకీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా కేంద్రండీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ లాంటి కీలకబిల్లులను తీసురాబోతున్నట్లుగా మెజారిటీరాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. గతసమావేశాల్లో ఆమోదించు కోలేకపోయిన మోదీసర్కార్ ఈ సెషన్లో వాటిని ఆమోదించుకోవాలనేగట్టి పట్టుదలతో ముందుకు వెళ్తున్నాయి. ఇప్పటికేపార్టీల్లో చీలికలు, ప్రాంతీయ పార్టీల నుంచిఎన్డీఏకు లభిస్తున్న మద్దతుతో మెజార్టీ మార్క్ఉన్నట్లుగా అంచనాతో ఉన్నారు. దీంతో ఈసమావేశాలు రసవత్తరంగాసాగనున్నాయి. మిగతా 2లో.



# పీవీ సింధు చారిత్రక విజయం

## జపాన్ ఓపెన్ టైటిల్ వశం

### ఫైనల్లో యమగూచిపై ఘన విజయం

**టోక్యో (జపాన్) జూలై 19 :**
భారత అగ్రశ్రేణి షట్లర్, తెలుగు తేజం పి.వి సింధు చరిత్ర సృష్టించింది. జపాన్ ఓపెన్ సూపర్ 750 టైటిల్ సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో మూడుసార్లు ప్రపంచ చాంపియన్ అకానె యమగూచి (జపాన్)పై 21-17, 21-17తో పి.వి సింధు వరుస గేముల్లో గెలుపొందింది. 50 నిమిషాల టైటిల్ పోరు థ్రిల్లర్‌లో అన్‌సీడెడ్ సింధు అద్భుత విజయం సాధించింది. 2024 సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ (సూపర్ 300) తర్వాత సింధుకు ఇదే తొలి టైటిల్ కాగా.. 2022 సింగపూర్ ఓపెన్ (సూపర్ 500) తెలుగు తేజానికి ఇదే తొలి మేజర్ టైటిల్. 31 ఏండ్ల వయసులో జపాన్ ఓపెన్ విజేతగా నిలిచిన సింధు.. ఈ ఘనత సాధించిన తొలి భారత మిగతా 2లో.



## జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం..

### ట్రైనీ ఐపీఎస్ పై కేసు

హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో దారుణ ఘటన
మహిళా ఐపీఎస్ ట్రైనీపై లైంగిక వేధింపులకు పాల్పడిన సహోద్యోగి
ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు
కత్తితో బెదిరించి, అభ్యంతరకర వీడియోలు తీశాడని బాధితురాలి ఫిర్యాదు
బాధితురాలి భర్తకే ఆ వీడియోలను పంపినట్లు ఆరోపణలు




**హైదరాబాద్జూలై 19**
దేశంలోనే అత్యున్నత పోలీస్ శిక్షణా కేంద్రమైన హైదరాబాద్ లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ లో ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న తీవ్ర ఆరోపణలపై ఉదయ్ కృష్ణారెడ్డి అనే ట్రైనీ ఐపీఎస్‌పై కేసు నమోదైంది. ఈ ఘటన పోలీస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. మిగతా 2లో.

# లిస్టు రెడీ..

## ఆ ఎమ్మెల్యేలు సర్దుకోవాల్సిందే.. డిసైడ్ అయిన చంద్రబాబు

**జూలై 19**
కట్టుతప్పిన ఎమ్మెల్యేల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. రెండేళ్లుగా ఎమ్మెల్యేల పనితీరుపై దిశానిర్దేశం చేస్తున్నా కొందరు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఇకపై అటువంటి వారిని ఎంత మాత్రం ఉపేక్షించే పరిస్థితి లేదని సీఎం స్పష్టం చేస్తున్నారు. పార్టీ ముఖ్యనేతలతో ఈ విషయమై తన అంతరంగాన్ని సీఎం బయటపెట్టడంతో టీడీపీ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. కొందరు ఎమ్మెల్యేలు ఎన్నిసార్లు చెప్పినా పనితీరు మార్చుకోవడం లేదని, దాంతో వారిని వదిలించుకోవడమే మేలు అన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చారని


మిగతా 2లో.

## జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం..

### 12 మంది మృతి

భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విరిగిపడిన కొండచరియలు
పూంచ్, రాజౌరీ జిల్లాల్లో తీవ్ర ఆస్తి నష్టం
నిరసన రద్దు చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీఎం
ఇంకా పలువురి ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న సహాయక చర్యలు


2లో.

# ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర

రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్
రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ
టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు
ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్

**జూలై 19(**
రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల


మిగతా 2లో.


2లో.

## తమ్మినేని భూ కబ్జా

2023లో కుమారుడి పేరిట రిజిస్ట్రేషన్
సీతారాం, భార్య, కుమారుడిపై కేసు
యజమాని ఉన్నా ఫేక్ డెత్ సర్టిఫికెట్
తప్పుడు వారసత్వ పత్రాల సృష్టి
బాధితుడి ఫిర్యాదుతో 13 మందిపై కేసు
సహకరించిన సబ్ రిజిస్ట్రార్‌పైనా నమోదు

# సర్ పై దృష్టి

పది రోజులు నియోజకవర్గాల్లో పర్యటించాలి
ఈ నెల 30న పూర్తి స్థాయిలో మళ్లీ సమీక్ష నిర్వహిస్తాం
: సర్ పై జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్జూలై 19**
సర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పది రోజులు నియోజకవర్గాల్లో పర్యటించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. పొడిగింపును ఒక అవకాశంగా తీసుకోవాలని సూచించారు. సర్ పై ప్రతి ఒక్కరు సీరియస్ గా దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ చుట్టూ తిరుగుతూ గాంధీభవన్ కు వస్తామంటే కుదరదని తేల్చి చెప్పారు. అన్ని విషయాలపై ఈ నెల 30న పూర్తి స్థాయిలో మళ్లీ సమీక్ష నిర్వహించి, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు స్వీకరిస్తామని


మిగతా 2లో.

# పీవీ సింధు చారిత్రక విజయం

**మొదటిపేజీ తరువాయి**

షట్లర్‌గా రికార్డు నెలకొల్పింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో టాప్ సీడ్ చైనా జోడీ ఫెంగ్, పింగ్‌లు విజేతలుగా నిలువగా.. పురుషుల సింగిల్స్‌లో క్రిస్టో పాపొవ్ (ఫ్రాన్స్) టైటిల్ సాధించాడు. మహిళల డబుల్స్‌లో కిమ్, కాంగ్ (దక్షిణ కొరియా), పురుషుల డబుల్స్‌లో ఫజర్, ఫిక్రి (ఇండోనేషియా) చాంపియన్లుగా అవతరించారు.నువ్వా..నేనా

మహిళల సింగిల్స్ ఫైనల్ హోరాహోరీగా సాగింది. లోకల్ స్టార్ యమగూచి ఈ ఏడాది సింధుపై ఆడిన రెండు మ్యాచుల్లోనూ గెలుపొందింది. సింధు వరుసగా క్వార్టర్స్, సెమీఫైనల్లో ప్రత్యర్థుల వాకోవర్ ఇవ్వటంతో చెమటపట్టకుండా ఫైనల్‌కు చేరుకుంది. రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత సింధు.. టైటిల్ పోరులో సత్తా చాటింది. తొలి గేమ్‌లో 3–0తో మందంజ వేసింది. యమగూచి పుంజుకుని 5–5తో స్కోరు సమం చేసినా సింధు 9–6తో మెరిసింది. విరామ సమయానికి 9–11తో సింధు వెనుకంజ వేసింది. కానీ విరామం తర్వాత సింధు రెచ్చిపోయింది. వరుస పాయింట్లు సాధించింది. 12–12తో స్కోరు సమం చేయటంతో పాటు 16–12, 17–15తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 38 షాట్ల సుదీర్ఘ ర్యాలీలో పైచేయి సాధించిన యమగూచి 17–17తో సమవుజ్జీగా నిలిచింది. కానీ, ఇక్కడ కచ్చితమైన స్మాష్‌లు, క్రాస్ కోర్టు డ్రాప్స్‌తో సింధు వరుసగా నాలుగు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. తొలి గేమ్‌ను 21–17తో సొంతం చేసుకుంది. కీలక రెండో గేమ్‌లోనూ సింధు జోరు తగ్గలేదు. యమగూచిపై ఎదురుదాడి చేస్తూ పాయింట్లు సాధించింది. 8–3, 14–7తో ముందంజలోకి దూసుకెళ్లింది. యమగూచి 17–19తో రేసులోకి వచ్చే ప్రయత్నం చేసినా.. సింధు 21–17తో రెండో గేమ్‌తో పాటు జపాన్ ఓపెన్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.

# జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం..

**మొదటిపేజీ తరువాయి**

వివరాల్లోకి వెళితే, అకాడమీలో శిక్షణ పొందుతున్న ఒక ఐపీఎస్ ప్రొబేషనర్, తన సహోద్యోగి అయిన ఉదయ్ కృష్ణారెడ్డి తనను కొంతకాలంగా వేధిస్తున్నాడని అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు తనకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో పాటు, మానసికంగా వేధిస్తూ, దుర్భాషలాడుతున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ క్రమంలో జూలై 9న నిందితుడు తనను బలవంతంగా ఒక గదిలోకి లాక్కెళ్లాడని, జుట్టు పట్టుకుని మెడపై కత్తి పెట్టి బెదిరించాడని బాధితురాలు ఆరోపించారు. అంతేకాకుండా, ఆమె ప్రైవేట్ వీడియోలను బలవంతంగా చిత్రీకరించి, ఆమె మొబైల్ ఫోన్ లాక్కుని, ఆ వీడియోలను ఆమె భర్త వాట్సాప్‌కు పంపాడని ఫిర్యాదులో వివరించారు.బాధితురాలి ఫిర్యాదు స్వీకరించిన అత్తాపూర్ పోలీసులు, నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (BNS)లోని సెక్షన్లు 74, 75, 77, 315(2)తో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 66(C) కింద కేసు నమోదు చేశారు.

# తమ్మినేని భూ కబ్జా

**శ్రీకాకుళం, జూలై 19**

గత వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలు చేసిన అక్రమాలు బయటపడుతూనే ఉన్నాయి. స్పీకర్‌గా పనిచేసిన వైసీపీ నేత తమ్మినేని సీతారాం, ఆయన కుటుంబ సభ్యులు 4 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని కబ్జా చేశారు. భూ యజమాని బతికుండగానే చనిపోయినట్టుగా మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించారు. నకిలీ వారసులను చూపి తప్పుడు పత్రాలతో తమ్మినేని కుమారుడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్ వంత పాడారు. ఇదంతా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023లో ఆయన స్పీకర్‌గా ఉన్నప్పుడే జరిగింది. ఇటీవల బాధితుడి ఫిర్యాదుతో కబ్జా బాగోతం వెలుగులోకి వచ్చింది. శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో తమ్మినేని సీతారాం (ఏ6)తో పాటు ఆయన భార్య తమ్మినేని వాణి (ఏ7), కుమారుడు తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ (ఏ5)పై కేసు నమోదు చేశారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 13 మంది ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 8 మందిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. నిందితుల నుంచి నకిలీ రబ్బరు స్టాంపులు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తమ్మినేని కుటుంబ సభ్యులతో పాటు మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు ఎస్పీ వెల్లడించారు. తమ్మినేని సీతారాం, తమ్మినేని వాణి, తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ (నాని), ఏ13 బొడ్డేపల్లి అరుణ (ప్రస్తుత హిరమండలం సబ్ రిజిస్ట్రార్), ఏ4 త్రినాథ్ కోసం గాలిస్తున్నామని, త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

ఎస్పీ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం రూరల్ పరిధిలోని చాపురం గ్రామ పంచాయతీ బలగ పరిధిలో సర్వే నంబర్ 35/13లో ఉన్న 84, 85, 86 ప్లాట్లను (900 గజాల స్థలం) అంధవరపు గోవిందరాజులు అనే వ్యక్తి నుంచి కట్టా కనకలింగేశ్వరరావు అనే వ్యక్తి 1988, 1992లో రెండు దఫాలుగా కొనుగోలు చేశారు. లింగేశ్వరరావు కుటుంబం ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడింది. ఆ స్థలం చాలా కాలంగా ఖాళీగా ఉంటోంది. ప్రస్తుతం ఆ స్థలం విలువ రూ.3–4 కోట్లు ఉంటుంది. ఆ ఖాళీ స్థలంపై నిందితుల కన్ను పడింది. కనక లింగేశ్వరరావుకు భూమిని విక్రయించిన అంధవరపు గోవిందరాజుల లింక్ డాక్యుమెంట్‌లను పైకి తీశారు. గోవిందరాజులు బతికి ఉండగానే.. ఆయన చనిపోయినట్లు తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించారు. వాస్తవానికి గోవిందరాజులుకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. అయితే ఒడిశాలోని జయపుర్ ప్రాంతానికి చెందిన అడబాల రజనిని తెరపైకి తెచ్చారు. 'ఎ.రజని'గా రికార్డుల్లో చూపించి గోవిందరాజులకు ఏకైక వారసురాలుగా రెవెన్యూ అధికారుల నుంచి వారసత్వ ధ్రువీకరణ (ఫ్యామిలీ మెంబర్) పత్రాన్ని తయారు చేయించారు. వీటితో తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలను రూపొందించారు. ఆమదాలవలస సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తమ్మినేని సీతారాం కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్‌కు విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ చేయించారు. తమ్మినేని సీతారాంకు చెందిన ఆమదాలవలసలోని ప్రైవేటు కళాశాలలో పనిచేస్తున్న నలుగురు లెక్చరర్లను ఇందుకు సాక్షులుగా సంతకం చేయించారు. ఇదంతా 2023లో జరిగింది. ఇటీవల ఆ స్థలానికి ప్రహరీ నిర్మించేందుకు యత్నించగా.. అసలు యజమాని కనకలింగేశ్వరరావు కుమారుడు కట్టా జైకిశోర్ పోలీసులను ఆశ్రయించారు. తమ వద్ద ఉన్న ఒరిజినల్ పత్రాలను పోలీసులకు సమర్పించారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి అసలు గుట్టు రట్టు చేశారు.

# లిస్టు రెడీ..

**మొదటిపేజీ తరువాయి**

సీనియర్లు చెబుతున్నారు. కొత్తగా ఎన్నికైన వారితోపాటు కొందరు సీనియర్ల పనితీరు నిరాశజనకంగా ఉందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆయా ఎమ్మెల్యేలకు చెప్పినా వారు మారడం లేదన్నట్లు అధినేత భావిస్తున్నారు. వాళ్లతో పాటే అందరినీ ముంచేస్తారని ఆందోళన చెందుతున్న చంద్రబాబు 2029 ఎన్నికలకు 1999 ఫార్ములా తీసుకువస్తానని తాజాగా జరిగిన ఎంపీల సమావేశంలో స్పష్టం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. పార్లమెంటరీ పార్టీ సమావేశం సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై చర్చ జరిగిందని, కొందరు ఎమ్మెల్యేలు తమ మాట వినడం లేదని సీనియర్ ఎంపీలు చెప్పగా సీఎం ఘాటుగా స్పందించినట్లు చెబుతున్నారు. చాశ్రీంశీ =ఘు - భార్యల చేతిలో 554 మంది భర్తలు ఖతం.. కలియుగంలో ఇదో దారుణం చాంజవతీఅంవఎవత్ పార్టీకి మంచి జరిగేలా అందరూ నడుచుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి మొహమాటలకు తావు లేదని చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. పార్టీకి నష్టం చేస్తున్న వారికి ఇప్పటికే పలుమార్లు హెచ్చరించామని, ఇకపై అటువంటి మాటలు ఉండవని సీఎం తేల్చిచెప్పారని అంటున్నారు. దీంతో పార్టీలో వివాదాలు, విమర్శలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలకు కౌంట్ డౌన్ మొదలైనట్లేనని వ్యాఖ్యానిస్తున్నారు. ఇకపై వారికి ఎటువంటి అవకాశం ఇవ్వమని చెప్పడం ద్వారా పార్టీలో ప్రభుత్వంలో ఆయా ఎమ్మెల్యేల ప్రాధాన్యం తగ్గించడమే కాకుండా వారిస్థానంలో ప్రత్యామ్నాయ నేతలను ప్రోత్సహించే పరిస్థితి ఉందని చెబుతున్నారు.

# జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం..

**జూలై 19 :**

జమ్మూ కశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలు పూంచ్, రాజౌరీలలో ఆదివారం కురిసిన కుండపోత వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో మొత్తం 12 మంది మరణించారు. ఇంకా పలువురి ఆచూకీ తెలియరాలేదు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వందలాది ఇళ్లు, పాఠశాలలు ధ్వంసమవగా, భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

అధికారుల వివరాల ప్రకారం, పూంచ్ జిల్లాలో 9 మంది మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. రాజౌరీ జిల్లాలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గల్లంతయ్యారు, ఒకరు గాయపడ్డారు. గల్లంతైన వారి కోసం ఆర్మీ, పోలీసులు, స్థానిక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని సురన్‌కోట్ తహసీల్‌లో నష్టం తీవ్రంగా ఉంది.

ఈ రెండు జిల్లాల్లో కలిపి 130కి పైగా ఇళ్లు, 18 పాఠశాలలు, అనేక వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ పూర్తిగా స్తంభించిపోయింది. వందలాది ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. సుమారు 127 కనాల్స్ విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా.విషయం తెలియగానే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీలో తలపెట్టిన తన నిరసన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హుటాహుటిన జమ్మూకు చేరుకున్నారు. ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయక చర్యలను సమీక్షించారు. బాధితుల ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఇతర రాజకీయ నేతలు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

# ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు.

**మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం**

నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన వివరించారు. ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

**పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు**

రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు.

అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు.వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

**రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం**

ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

# బిల్లులు పాసయ్యేనా

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కొన్ని గంటల ముందు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో గందరగోళం చెలరేగింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెబల్ ఎంపీలకు ఆహ్వానం పలకడాన్ని నిరసిస్తూ విపక్ష పార్టీల నేతలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అయితే, ఇది కేవలం సాంకేతిక నిరసన మాత్రమేనని తెలిపి, కొద్ది నిమిషాలకే తిరిగి సమావేశంలో పాల్గొన్నారు.

సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల అజెండాను చర్చించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం మొదలైన వెంటనే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆప్, శివసేన (యూబీటీ) సహా పలు విపక్ష పార్టీల నేతలు నిరసనగా బయటకు వెళ్లిపోయారు.

టీఎంసీ నుంచి తిరుగుబాటు చేసిన సుమారు 20 మంది ఎంపీలు నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)లో చేరారు. అయితే, ఈ విలీనానికి లోక్‌సభ స్పీకర్ నుంచి అధికారికంగా ఎలాంటి ఆమోదం లభించలేదని, పార్లమెంట్ రికార్డుల్లో వారు ఇంకా టీఎంసీ ఎంపీలుగానే ఉన్నారని విపక్షాలు వాదించాయి. పార్లమెంట్ వెబ్‌సైట్‌లో ఎన్‌సీపీఐ అనే పార్టీయే లేనప్పుడు వారిని ఎలా ఆహ్వానిస్తారని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ ప్రశ్నించారు. ఇది నిబంధనలను ఉల్లంఘించడమేనని విపక్షాలు ఆరోపించాయి.

ఈ పరిణామంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. స్పీకర్ వద్ద గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పార్టీలను ఆహ్వానించడం తమ బాధ్యత అని తెలిపారు. మరోవైపు, తమకు ఆహ్వానం అందడాన్ని ఎన్‌సీపీఐ నేత కకోలి ఘోష్ దస్తిదార్ స్వాగతించారు. ఈ ఘటనతో వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో నీట్ పరీక్షల లీకేజీలు, వ్యవసాయ సమస్యలు, రామాలయ విరాళాల అంశాలను లేవనెత్తాలని విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# ప్రయివేటు యూనివర్సిటీలు ఎందుకు పెట్టారు?

**వాటి లక్ష్యాలు ఏంటి?**

**బోధనా సిబ్బంది విద్యార్హతలు..**

**ఎంట్రన్స్‌కు ఉన్న నిబంధనలేమిటి?**

**ప్రయివేట్ యూనివర్సిటీల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రశ్నలు**

**పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని ఆదేశం**

**సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో యూనివర్సిటీల్లో తనిఖీలు**



**హైదరాబాద్‌జూలై 19**

పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్న ప్రయివేటు యూనివర్సిటీల వెనుక ఉన్న అసలు ఉద్దేశాలు, వాటిని ఏర్పాటు చేస్తున్న సంస్థలు/ వ్యక్తుల అసలు లక్ష్యాలు ఏమిటి..? ఆ యూనివర్సిటీల్లో బోధిస్తున్న వారికి ఉన్న విద్యార్హతలు ఏమిటి అనే దానిపై సర్వోన్నత న్యాయస్థానం దృష్టి సారించింది. అయేషా జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విచారణలో తన దృష్టికి వచ్చిన అనేక ఫిర్యాదులను పరిశీలించిన సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ప్రయివేట్ యూనివర్సిటీల్లో తనిఖీలకు ఆదేశం చింది. ప్రయివేట్ యూనివర్సిటీలు ఏకపక్షం గా వ్యవహరిస్తుండడంతో అసలు వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు మొదలు వాటిలో అందుతున్న విద్యా ప్రమాణాల స్థాయి వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పూర్తి వివరాలతో అఫిడవిట్లు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు యూనివర్సిటీల్లో తనిఖీల కోసం కాలేజీయేట్ ఎడ్యుకేషన్ చైర్మెన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో కన్వీనర్‌గా తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, సభ్య కన్వీనర్‌గా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, సభ్యులుగా పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యా కమిషనర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అకడమిక్–సి)లను నియమించింది.

అవసరమైతే ఒక సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌ను నియమించుకునే అవ కాశాన్ని కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.

# సర్ పై దృష్టి

ఆయన తెలిపారు. ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సర్ పై నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్ ప్రక్రియను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 119 నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్‌పై 489 సమావేశాలు జరిగాయని సీఎం తెలిపారు. బాగా వెనుకబడిన నియోజకవర్గాల్లో ఇప్పటికైనా స్పందించాలని సూచించారు. చైర్మెన్ పదవులు, పార్టీ పోస్టులు కావాలని గాంధీభవన్ చుట్టూ తిరగొద్దని ఆశావహులను కోరారు. అలాంటి వారికి అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కొందరు నాయకులు హైదరాబాద్‌లో కూర్చొని పనిచేయడం లేదని ఆయన తప్పుపట్టా రు. సోమవారం పది మంది ఇంచార్జి మంత్రు లు అన్ని జిల్లాల్లో సర్ పై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని సీఎం వెల్లడించారు.

పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నప్పటికీ ఎంపీలు ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలన్నారు. ఇంచార్జిలుగా వ్యవహరిస్తున్న చోట ఎంపీలు పనిచేయకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పార్టీ పరంగా సర్ ఇంచార్జిలుగా ఉన్నవారు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు, చైర్మెన్లు బీఎల్ఓల రిపోర్టుల కంటే బీఎల్ఏల రిపోర్టులను ఎక్కువగా పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. బీఎల్ఓల రిపోర్టుల మీద మాత్రమే ఆధారపడితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పార్టీ పరంగా పని చేస్తున్న బీఎల్ఏలను నాయకులు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు పూర్తిగా క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే పది రోజులు ఎన్నికల ప్రచారం తరహాలో నియోజకవర్గాల్లో పర్యటించాలనీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు, కార్పొరేషన్ చైర్మెన్లు, సర్ కోసం నియమించిన పార్టీ ఇంచార్జిలు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని తేల్చి చెప్పారు.

## ప్రజా ప్రయోజనాలే షార్ట్ ఫిల్మ్స్ లక్ష్యంగా ఉండాలి: కొండేల మారుతి




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 19, ప్రజావాణి:** తెలంగాణ స్థాయి నంది అవార్డు గ్రహీతలు, సంధ్య పద్మ నటీమణుల సత్కార కార్యక్రమం ఆదివారం షార్ట్ ఫిల్మ్స్ మూవీ మేకర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీతలతో పాటు స్థానిక షార్ట్ ఫిల్మ్ నటి పుష్ప, సుమధుర గాయని జవహారీలను సత్కరించారు. ఈ సందర్భంగా కొండేల మారుతి మాట్లాడుతూ షార్ట్ ఫిల్మ్స్ కేవలం వినోదానికే పరిమితం కాకుండా ప్రజా ప్రయోజనాలను ప్రతిబింబించేలా రూపొందించాలని సూచించారు. డైరెక్టర్, రచయిత నారమల్ల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ మాండలికానికి మంచి ఆదరణ లభిస్తోందని, ఈ భాషలో మరిన్ని షార్ట్ ఫిల్మ్స్ రావడం శుభపరిణామమని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాజీ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు మాట్లాడుతూ వ్యాపార ధోరణికన్నా జనహితం కోసం సృజనాత్మక ప్రయోగాలు చేయాలని చిత్ర నిర్మాతలు, దర్శకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షార్ట్ ఫిల్మ్ హితవాదులు రవితేజ గౌడ్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెర్కిట్‌లో గ్రామదేవతలకు ఘనంగా గంగాజలాభిషేకం






**ఆర్మూర్ టౌన్, జూలై 19(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్ గ్రామంలో ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు గంగాజలాలతో ప్రత్యేక జలాభిషేకం నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవతలకు నైవేద్యాలు సమర్పించి గ్రామ శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. ప్రతి ఏడాది గ్రామ శ్రేయస్సు, వ్యవసాయాభివృద్ధి కోసం ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐబిఇ బిఎక్స్ ఎక్స్ ఐ(AIBE-XXI) పరీక్షలో అనంతగిరి యువకుడు






ALL INDIA BAR EXAMINATION - XXI

Candidate Result Card Details for AIBE-XXI | Candidate Photo & Signature

| | |
|---|---|
| NAME OF THE CANDIDATE | TIRUMALARAO BANDAPU |
| Father's/Husband's/Mother's Name | CHANDRA SEKHARAM |
| ROLL NO | 21171219 |
| Enrollment Number | |
| Application Id | [illegible] |
| Result Status | Pass (Undertaking) |

Instructions for Candidates Who Filled Undertaking

Final Semester Law Students & Law Graduates awaiting results, who appeared for AIBE-XXI under an undertaking Category must complete their enrolment within Six months of the AIBE result declaration barring exceptional cases, where an outer limit of one year is fixed AND the Law Graduates, not yet enrolled with State Bar Council & Law Graduate currently employed, who appeared for AIBE-XXI under an undertaking Category must complete their enrolment within Six months of the AIBE result declaration Failure to do so will require you to reappear for AIBE to be eligible to practice law. The specific instructions for each category are as follows

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ (AIBE-XXI)లో శ్రీకాకుళం జిల్లాలోని వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి గ్రామానికి చెందిన బందాపు తిరుమల ఉత్తీర్ణత సాధించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఐబిఇ AIBE – 2026) పరీక్ష ఫలితాలు శనివారం దేశ వ్యాప్తంగా విడుదల అయ్యాయు. ఎచ్చెర్ల యూనివర్సిటీ నందు మూడేళ్ళ న్యాయ శాస్త్రం మొదటి శ్రేణి (first ఫస్ట్ క్లాస్) లో ఉత్తీర్ణులు అయ్యారు. ఐదవ సెమిస్టర్ పరీక్షల సమయంలో తన తల్లి మరణించిన రోజు అంత్య క్రియలు అనంతరం పరీక్షకు హాజరయ్యారు. భార్య మీనా డి. ఐ ఇ టి తో పూర్తి చేసి ప్రవేటు ఉపాధ్యాయరాలుగా పనిచేస్తూ అతని ఎల్. ఎల్. బి చదువుకు సహకరించింది. ప్రధాన పత్రికల్లో జర్నలిస్టు గా పని చేస్తూ కుటుంబాన్ని నెట్టుకు వస్తూనే మరో వైపు జర్నలిజంలో మాస్టర్స్ పూర్తి చేసి ఉన్నారు. వీరికి కుమార్తె ఈషా ప్రకృతి, కుమారుడు హైందవ్ లు ఉన్నారు. ఇతనికి ఇద్దరు అన్నయ్యలలో ఒకరు ఎస్ఐ (సుబేదార్)గా పనిచేస్తున్నారు. కోర్టుల్లో అధికారికంగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసే హక్కు, జిల్లా కోర్టులు, హైకోర్టు, సుప్రీంకోర్టులో న్యాయవాదిగా హాజరయ్యే అవకాశం, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో లీగల్ ఆఫీసర్, లీగల్ అడ్వైజర్ వంటి ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచరులు, జర్నలిస్టు లు, న్యాయవాదులు, స్వగ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో న్యాయరంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలి: డివిజన్ అధ్యక్షుడు సాగర్ల శివరావు



**చిలుకూరు జూలై 19(ప్రజావాణి):** చిలుకూరు మండలంలోని అన్ని రేషన్ కార్డుదారులు తమ రేషన్ కార్డులకు సంబంధించి ఈ-కేవైసీ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన గడువు జూలై 31 లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు సాగర్ల శివరావు తెలిపారు .రేషన్ కార్డులో నమోదైన ప్రతి సభ్యుడు తప్పనిసరిగా సమీపంలోని చౌకధరల దుకాణానికి వెళ్లి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేయని సభ్యులకు భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రేషన్ సేవల కొనసాగింపులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు,అనారోగ్యంతో బాధపడుతున్నవారు లేదా ఇతర కారణాల వల్ల స్వయంగా చౌకధరల దుకాణానికి హాజరు కాలేని వారి వివరాలను సంబంధిత చౌకధరల దుకాణ డీలర్లకు ముందస్తుగా తెలియజేయాలని సూచించారు. మండలంలోని రేషన్ కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ సేవలను నిరంతరాయంగా పొందాలని రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు సాగర్ల శివరావు విజ్ఞప్తి చేశారు.

## పట్టు చేనేత సంఘ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



**ఆర్మూర్ టౌన్ , జూలై 19(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని పట్టు చేనేత సహకార సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఆదివారం సహస్రార్జున కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని రామ్‌నగర్ శ్రీరామాలయంలో కమిటీ అధ్యక్షుడు బోచ్కర్ పీఎఫ్ దత్తాద్రి, కార్యదర్శి దొండి కొబ్బని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు గంగామోహన్ చక్రు, ఉపాధ్యక్షుడు షికారి శ్రీనివాస్, కార్యదర్శి బోచ్కర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి బదాం రాజ్‌కుమార్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గంగామోహన్ చక్రు మాట్లాడుతూ, పట్కరీ క్షత్రియ సమాజ్, పట్టు చేనేత సహకార సంఘ సభ్యుల సహకారంతో పాటు ప్రభుత్వం, దాతల సహాయంతో సంఘానికి నూతన భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఓటర్ల జాబితా నుంచి తొలగిపోయిన సభ్యులను తిరిగి సంఘంలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమాజ సభ్యులంతా ఐకమత్యంతో కలిసి పనిచేసి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దొండి ఈశ్వర్‌తో పాటు డీకే శ్రీహరి, దమాంకర్ రవీందర్, నగరి వినోద్, బారడ్ ప్రవీణ్, గట్టడి సత్యనారాయణ, కర్తన్ విజయ్‌పాల్, పోహార్ విటోబా శేఖర్, దొండి వినోద్, హజారి ఈశ్వర్, వైద్య గణేష్, జీకే విజయేంద్ర, నీరజ్, బచ్చేవాల్ రవి, గట్టడి బాబు, మామిడి లక్ష్మీనారాయణ, బారడ్ అర్వింద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడకు నోచుకోని స్త్రీ శక్తి భవనం

- పాములు, తేళ్లతో ఉద్యోగులకు భయం





**రాయికల్: జూలై 19(ప్రజావాణి)** రాయికల్ పట్టణంలోని పొలెన్ కుంట మత్తడి వద్ద మహిళా సంఘాలు, వీబీజీ, రాంజీ డిపార్ట్మెంట్ విధుల నిర్వహణ కొరకు ప్రభుత్వం సంయుక్తంగా స్త్రీ స్వశక్తి భవనం నిర్మించారు. కాగా భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భవనం చుట్టూ వ్యవసాయ భూములు, పశువులకు గడ్డి సాగు చేసే భూములు, ముళ్ళ పొదలు ఉండడంతో కార్యాలయంలోకి తరుచుగా పాములు, తేళ్లు, క్రిములు చేరుతున్నాయి. భవనం పక్కనే కుంట మత్తడి, వ్యవసాయ భూములు ఉండడంతో ముళ్లపొదలు విపరీతంగా పెరిగాయి. దీంతో పాములు, తేళ్లు, క్రిమి కీటకాలతో పాటు కుక్కలు కూడా కార్యాలయం ద్వారాల ముందు చేరి ఉద్యోగులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా ఉదయం ఎవరూ లేని సమయంలో ఒక్కరు కార్యాలయానికి రావాలంటే "ఎక్కడ ఏ పాము, ఏ మూలన ఏ తేలు పొంచి ఉండి కాటు వేస్తుందో" అనే భయంతోనే విధులకు వస్తున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణంలో నాసిరకం ద్వారాలు, డోర్లు ఏర్పాటు చేయడం వల్ల అవి విరిగిపోయాయి. దానివల్ల గదులకు తలుపులు వేయలేని పరిస్థితి నెలకొంది. మెట్లపై వర్షం నుండి రక్షణ కోసం వేసిన రేకులు ఈదురు గాలులకు ఎగిరిపోయాయి. వాటిని ఇప్పటివరకు అమర్చలేదని వాపోతున్నారు. నెలకు కనీసం 2-3 సార్లు మండలంలోని 32 గ్రామపంచాయతీల నుంచి స్వశక్తి సంఘాల మహిళలు, వీబీజీ, రాంజీ కూలీలు సమావేశాలకు వస్తుంటారు. వీబీజీ, రాంజీ పథకంలో పనిచేసిన కూలీల మస్టర్లను నమోదు చేసి పేమెంట్ చేయడం కూడా ఇక్కడే జరుగుతుంది. ఇంతటి రద్దీ కలిగిన కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్త్రీ శక్తి భవనం చుట్టూ తక్షణమే ప్రహరీ గోడ, ద్వారాలు, తలుపులు మరమ్మతులు చేయాలని ఉద్యోగులు, స్వశక్తి సంఘాల మహిళలు కోరుతున్నారు.

## సామాజిక కార్యకర్త సోనం వాంగ్ చుక్ అక్రమ తరలింపును నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...

- విద్యార్థులు, యువజనుల న్యాయబద్ధమైన డిమాండ్స్ ని వెంటనే పరిష్కరించాలి
- జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక...







**పలాస ప్రజావాణి ప్రతినిధి** సామాజిక కార్యకర్త సోనం వాంగ్ చుక్ అక్రమ తరలింపును నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక వెల్లడించింది.. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా పలాస మండలం బొడ్డపాడు లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి జంతర్ మంతర్ దగ్గర జరుగుతున్న విద్యార్థుల ఉద్యమానికి పూర్తిస్థాయి మద్దతు ప్రకటించలని ప్రజా ప్రజా సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపునిచ్చారు (పౌర హక్కుల సంఘం ప్రగతిశీల కార్మిక సమైక్య దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం డేమాక్రిటిక్ టీచర్స్ ఫెడరేషన్ కుల నిర్మూలన పోరాట సమితి అమరుల బంధుమిత్రుల సంఘం) ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకత్వంలో ఈరోజు బొడ్డపాడు లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పత్రి. దానేష్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో నేడు జరుగుతున్న విద్యార్థి యువజన ఉద్యమానికి దేశ ప్రజల మద్దతు కావాలని వాళ్ళ డిమాండ్స్ ని పరిష్కరించాలని పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో టీచర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు కోత. ధర్మారావు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి రాజధానిలో జరుగుతున్న విద్యార్థుల యువకుల ఉద్యమానికి మద్దతుగా సోనం వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్షను కేంద్ర ప్రభుత్వం భగ్నం చేయటం ఆ ప్రజాస్వామిక చర్య. న్యాయబద్ధమైన డిమాండ్స్ ని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించకుండా అర్ధాంతరంగా దీక్షను భగ్నం చేయటం పై తీవ్రమైన అభ్యంతరాన్ని తెలియజేశారు నీట్ పేపరు లీకేజీ పై దాని బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాలు ఇలాంటి అక్రమ నిర్బంధ చర్యలకు పాల్పడం నిరంకుశ విధానాలని అభిప్రాయపడ్డారు న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, లిబరేషన్ నాయకులు మద్దిల రామారావు, పి డి ఎస్ యు ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ జంతర్ మంతర్ లో జరుగుతున్న పోరాటానికి మద్దతు సంఘీభావాన్ని తెలుపుతూ వెంటనే కేంద్ర ప్రభుత్వం వాళ్ల న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరించాలని నిరసనకు కారణమైన అజెండాలను పరిష్కరించకుండా అక్రమంగా నిరసనకారులను తరలించడంపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. పాలకుల విధానాలను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు అక్రమ నిర్బంధాలు చేయటం సరికాదని దేశంలో పటిష్టమైన విద్య పరీక్షలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులైన దుర్యోధన మాస్టారు కరుణాకర్ మాస్టారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు విద్యార్థుల ఆత్మహత్యలను వాటికి కారణమైన విద్యాశాఖ మంత్రులను వెంటనే బాధ్యత నుంచి తప్పించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు విద్య నేడు మార్కెట్లో సరుకుగా మార్చే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సూచన చేశారు ఆ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు యువకులకు దేశ ప్రజలు మద్దతు ఇవ్వాలని వాళ్ళ డిమాండ్స్ ను పరిష్కరించే వరకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు ప్రగతిశీల కార్మిక సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పుచ్చ దుర్యోధన దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు సాలిన వీరాస్వామి లక్ష్మణ కుల నిర్మూలన పోరాట సమితి ప్రభాకర్ అమరుల బంధుమిత్రుల సంఘం నాయకుల కోదండరాం మాట్లాడుతూ దేశంలో ప్రభావితం చేసిన జంతర్ మంతర్ ఉద్యమానికి అందులో పాల్గొని ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న సోనం గారి అక్రమ తరలింపు పై తీవ్రమైన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు దేశ పురోగతికి జ్ఞానానికి సంబంధించిన విద్యను నిర్లక్ష్యం చేయటం సబబు కాదని విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన వారిని కేంద్ర ప్రభుత్వ శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘాల నాయకులు ప్రజాస్వానుకవాదులు వామపక్ష పార్టీ నాయకులు మన్మధరావు అజయ్ కుమార్ ల మాట్లాడుతూ ప్రశ్నించే వారి సమస్యలను పరిష్కరించకుండా అక్రమంగా అరెస్టులు చేయటం విధ్వంసం చేయడం సరైనది కాదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పౌర హక్కుల సంఘం నాయకులు సోమనాదం వైకుంఠరావు జోగారావు మాస్టారు దానయ్య లక్ష్మను మరియు లిబరేషన్ పార్టీ నాయకులు కుతం దుష్యంతు గేదెల జగదీష్ తదితరులు పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేశారు...

## MPTC వాళ్ళ వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

- రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి






**ప్రజావాణి ప్రతినిధి వి ఆర్ పురం మండలం జూలై.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ విఆర్ పురం మండలం సీనియర్ నాయకులు జీడిగుప్ప మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు వాళ్ళ వెంకటరెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. వరరామచంద్ర పురం మండలం జీడిగుప్ప లో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో వాళ్ళ వెంకటరెడ్డి (49) భౌతిక కాయంపై పూలమాల లు, పార్టీ జెండా ఉంచి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటరెడ్డి పార్టీ పట్ల మంచి క్రమశిక్షణ కలిగిన మంచి వ్యక్తి అన్నారు. ఆయన గతంలో కూడా MPTC గా పనిచేసి ప్రస్తుతం కూడా MPTC గా సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన పార్టీ కి చేసిన సేవలు మరువ లేనివన్నారు. ఆయన మరణం కుటుంబానికి, పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులైన భార్య వెంకట లక్ష్మి, కుమారుడు దుర్గా ప్రసాద్, కుమార్తె సీతామహాలక్ష్మి లను ఓదార్చారు. వారు శోకాన్ని చూసిన ఆమె కంటతడి పెట్టుకున్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, వాళ్ళ రంగారెడ్డి,ముత్యాల రామారావు,ఆచంట శ్రీను,బొర్రా నరసింహా రావు, బీరక ప్రకాష్ రావు, ఆకోజు భాగ్యలక్ష్మి, వడ్డాణపు భాగ్యలక్ష్మి ఎంపీటీసీ, జంగాల మల్లికార్జునరావు, సవలం రాజేంద్రప్రసాద్, ముత్యాల చంద్రశేఖర్, గొంది చంద్రయ్య, బురక కన్నా రావు, మామిడి రాజు, పులి సాహెబ్, శ్రీను, రేవు సింహాచలం, భాను, జీవీసత్యనారాయణ, సీరమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శాలివాహన బోనాలు.. ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి

**సంగారెడ్డి మన ప్రజావాణి జులై :19** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శాలివాహన బోనాల మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే



బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. సంగారెడ్డి ఐబీ నుంచి కొనసాగిన బోనాల ఊరేగింపు అస్తబల్‌లోని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శాలివాహన బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, శ్రీధర్ రెడ్డి, రామప్ప, జలేందర్, అంజద్, వాజిద్‌తో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# 18 రోజుల కొడుకును కొట్టి చంపిన కేసులో తండ్రి రిమాండ్

● కన్న కొడుకుపైనే కర్కశత్వం.. తండ్రి చేతిలో పసికందు మృతి



**మన సమగ్ర ప్రజావాణి జులై 19( జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** కొడుకు ఆలనా పాలనా భరించలేకపోతున్నానని, భార్యపై కోపంతో 18 రోజుల కన్న కొడుకును మంచంపై వేసి దారుణంగా కొట్టి చంపిన ఘటనలో జోగిపేట సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ జోగిపేట ఇందిరానగర్ కాలనీలో నివాసం ఉంటున్న కృష్ణ గౌరమ్మ లు గత సంవత్సరం క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీళ్లకు కుమారుడు జన్మించాడు. పుట్టిన18 రోజులకే పోషించడం నాకు కష్టంగా వుంది అలాగే నాకు వంట చేయడం లేదు అని బాబును అమ్మేస్తా అని కృష్ణ చెప్పడంతో ఇద్దరిమధ్య గొడవ మొదలైశేది. ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడంతో కోపంతో కన్న కొడుకును కాళ్ళు పట్టుకొని మంచంకు వేసి కొట్టడంతో బాబు స్పృహ తప్పడంతో తల్లి పక్కింటి కవితను పిలిచి బాబును హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం తో బాబు పరిస్థితి చూసి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో మార్గమధ్యంలోని చనిపోయాడు అని జోగిపేట సిఐ అనిల్ కుమార్ మరియు ఎస్సై గిరి శ్రీకాంత్ చెప్పడం జరిగింది. నిందితుడైన కృష్ణను ఈరోజు ఉదయం జోగిపేట బస్టాండ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతనిపై హత్య కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# బహుజనులంతా సంఘటితం కావాలి:

● తగరం శంకర్ లాల్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 19**మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం -- జూలై 26న హైదరాబాద్‌లో ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి సదస్సు తెలంగాణలోని బహుజన వర్గాలన్నీ సంఘటితమై సామాజిక న్యాయం సాధన కోసం ఉద్యమించాలని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 1902లోనే ఛత్రపతి సాహు మహారాజ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసి సామాజిక న్యాయానికి నాంది పలికారని గుర్తు చేశారు. నేటి పాలకులు జనాభాలో 80 శాతానికి పైగా ఉన్న బహుజన వర్గాలకు రాజ్యాంగబద్ధంగా అందాల్సిన అవకాశాలు, రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా వారిని దేశ సంపద, అభివృద్ధికి దూరం చేస్తున్నారని విమర్శిం



చారు. ఛత్రపతి సాహు మహారాజ్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, స్ఫూర్తితో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా జరిగే ఉద్యమాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా బహుజన సేన ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సుందరయ్య విజ్ఞాన



కేంద్రంలో నిర్వహించే సదస్సుకు ప్రజాస్వామ్యవాదులు, బహుజన సంఘాల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నోమూరి శ్రీధర్, నూనె కుమార్, ఆసం తిరుపతి, కట్కూరి సందీప్, గద్దల శంకర్, సంకెనపల్లి లక్ష్మణ్, బి. లక్ష్మణ్, లింగంపల్లి శంకర్, రాగమల్ల మధుకర్, దొడ్ల రమేష్, కోల శ్రీనివాస్, నల్లవెల్లి శంకర్, కంకటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాల సందర్భంగా బోనమెత్తిన 11వ వార్డు కౌన్సిలర్





**మన సమగ్ర ప్రజావాణి జులై 19సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**జోగిపేట పట్టణంలో ఆషాఢ మాస బోనాల సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ గూడెం కల్పన నాగరాజ్ బోనమెత్తి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, నమస్తే ఇందూర్ పట్టణ రిపోర్టర్ మదారి నాగరాజు, కాలనీవాసులు, పెద్దలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకోసం కోటగిరిలో మూడురోజులుగా శివలింగానికి సామూహిక జలాభిషేకం

- ఈ ఆధ్యాత్మిక క్రతువులో మహిళలు,పురుషులు చిన్నారు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
- పూర్వీకుల కాలం నుంచి వస్తున్న ఆచారాన్ని పాటిస్తున్న గ్రామస్థులు.
- చివరిరోజున గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహణ.

**కోటగిరి/ప్రజావాణి:-**
వర్షాకాలము ఆరంభమై 45 రోజులు కావస్తున్నా నేటి వరకు సమృద్ధిగా వర్షాలు కురవక, కరువు పరిస్థితులు కనిపిస్తున్న వేళ కోటగిరి గ్రామ ప్రజలు తమ పూర్వీకుల నాటి ఆచారాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. కోటగిరి గ్రామంలోని ముక్తేశ్వర్ శివాలయంలో గత మూడు రోజులుగా పిల్లలు, పెద్దలు, మహిళలు పురుషులు అనే తారతమ్యం లేకుండా అందరు సామూహికంగా ఓం నమశ్శివాయ నామస్మరణతో శివయ్యకు జలాభిషేకం



నిర్వహించి వర్షాలు సమృద్ధిగా పడి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారికి మొక్కలు మొక్కుకున్నారు. ఈ సాంప్రదాయ ఆచారాన్ని గ్రామ ప్రజలు గత మూడు రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చివరి రోజున ఆలయ అర్చకులు, వేద పండితులు రాజేశ్వర్ మహారాజ్ జోషి, దత్తాత్రీ మహారాజ్ చేత ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి జలాభిషేకం సమర్పించి. ధూపదీప నైవేద్యాలు అర్పించి వర్షాలు సమృద్ధిగా కురవాలని స్వామివారిని వేడుకున్నారు. ఈసారి



వర్షదేవత కరుణించి వర్షాలు సమృ ద్ధిగా కురిపించి వాగులు వంకలు, చెరువులు, జలాశయాలు జలకళతో కనిపించాలని రైతులు ఈ సందర్భంగా స్వామి వారిని కోరుకున్నారు. అనంతరం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ కులకర్ణి అనిల్, వార్డు మెంబర్ పందిముక్కుల బుజ్జన్న, బీర్కూ ర్ శ్యామ్, వడ్ల గంగారం, రమేష్ గుప్తా, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని ఎత్తొండ మైనారిటీలు ప్రత్యేక ప్రార్థనలు



**కోటగిరి/ప్రజావాణి:-**సకాలంలో వర్షాలు కురవాలని కోటగిరి మండలంలోని ఎత్తొండ గ్రామ మైనార్టీ సోదరులు ఆదివారం ఈద్గాలో అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నమాజ్ - ఏ - ఇస్తిస్క పేరుతో జరిగిన ఈ ప్రార్థనలో మత పెద్దలు, మైనార్టీ సమాజం పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వర్షాల కొరతతో ఇటు ప్రజలతో పాటుగా అటు ప్రకృతి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. అందుకే రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని పలువురు అల్లాను వేడుకున్నారు. అల్లాహ్ తాల మన ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిపించి. రైతుల కష్టాలను తొలగించి. ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు ప్రసాదించాలని పలువురు మనస్ఫూర్తిగా అల్లాకు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఏత్తొండ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఫారూఖ్, మసీదు సదర్ అన్వ ర్, మజీద్ కమిటీ సభ్యులు, గ్రామ మత పెద్దలు, మౌల, అల్లావుద్దీన్, తయ్యబ్, సర్దార్, గౌస్, ఆసిఫ్, ఘన్సీ, యువకులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై ముందస్తు సన్నద్ధతకు ప్రాధాన్యం

● కరీంనగర్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 19**కరీంనగర్, ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, విపత్తు నిర్వహణ చర్యలపై కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, ఎమ్మెల్సీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ఎల్ నినో ప్రభావంతో సంభవించే వర్షాభావ పరిస్థితులు, తాగునీటి సరఫరా, సాగునీటి నిర్వహణ, పంటల సంరక్షణ, రైతులకు అందించాల్సిన సూచనలు, విపత్తు నిర్వహణ చర్యలు, శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.



ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన



సలహాలు, సహాయ సహకారాలు అందిస్తూ పంటల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఎల్ నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# వేములవాడ బోనాల మహోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

● ఆషాఢ బోనాల వేడుకల్లో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**లిప్రజావాణి వేములవాడ టౌన్ 19 జులై 2026** ఆషాఢ మాసం బోనాల సందర్భంగా వేములవాడ పట్టణంలో పలు కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న బోనాల మహోత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనాల ఊరేగింపుల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. స్థానిక కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వేములవాడలో ఆషాఢ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతుండగా, పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావును కలిసిన

● పెద్దపల్లి పాక్స్ నూతన పాలకవర్గం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 19:** పెద్దపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) నూతనంగా ఎన్నికైన చైర్మన్ ముత్యాల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలోని పాలకవర్గం ఆదివారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందింది. ఈ సందర్భంగా విప్ చింతకుంట విజయరమణారావు నూతన చైర్మన్ ముత్యాల నరేష్ ముదిరాజ్‌తో పాటు డైరెక్టర్లను అభినందించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ సహకార సంఘం ద్వారా అందించే సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంట రుణాలు తదితర సదుపాయాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు .రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని, సహకార సంఘాన్ని రైతులకు మరింత ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని నూతన పాలకవర్గానికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ సీఈఓ మెట్టు మధు, డైరెక్టర్లు నాంసాని సతీష్, ఎనగందుల రవీందర్, పిన్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి, మేకల మల్లేష్, కలవేన సంపత్, జూపల్లి తిరుపతిరావు, ధోనేటి స్వరూప, వేల్పుల శ్రీనివాస్, పూరేళ్ల శంకర్ గౌడ్, భగీరం శ్రీనివాస్, ఈదునూరి ప్రసన్న, మానుపాటి రవి పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు నూతన పాక్స్ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడలో భక్తిశ్రద్ధల మధ్య పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం

● బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**ప్రజావాణి వేములవాడ టౌన్ 19 జులై 2026**వేములవాడ పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల సందర్భంగా పోచమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోచమ్మ తల్లికి బోనం సమర్పించి, భక్తులతో కలిసి నిర్వహించిన బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. భక్తుల జైజై ధ్వానాలు, సంప్రదాయ కళారూపాల మధ్య బోనాల ఉత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

# ఇంద్రకీలాద్రి అమ్మవారిసేవలో శ్రీ రామదాసు భక్తమండలి

- మహిళా భక్త బృందానికి అమ్మవారి సేవకు





**జమ్మికుంట జులై 19 (ప్రజావాణి)** బెజవాడ కనకదుర్గమ్మ ఆలయ ఈవో కిశ్రీరామదాసు భక్త మండలి చెల్పూర్ జయశంకర్ భూపాలపల్లి మహిళా భక్త బృందానికి అమ్మవారి సేవకు అవకాశం కల్పించడం గూర్చిపై విషయానుసారంగా శ్రీరామదాసు భక్తమండలి చెల్పూర్ జయశంకర్ భూపాలపల్లి ద్వారా తమరికి మనవి చేయునది ఏమనగా మేము గత 11 సంవత్సరాలుగా మా భక్త మండలి భక్తుల ద్వారా శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం భద్రాచలం లో జరిగే సీతారాముల కల్యాణానికి ప్రతి ఏటా వరి ధాన్యం పండించి కోటి గోటి తలంబ్రాలు తయారుచేసి రామసేవకు అందిస్తున్నాముమా భక్త బృందం నుండి 30 మంది మహిళా భక్తులు తేదీ 18/7/2026 19/7/2026 రోజులలో అమ్మవారి సేవకై ఇంద్రకీలాద్రి కి వస్తున్నారుకావున మాయందు దయ తలచి మా భక్త బృందానికి అమ్మవారి దర్శన భాగ్యము సేవా భాగ్యము కల్పించి సహకరించగలరని మనవి కృతజ్ఞతలతో శ్రీరామదాసు భక్తమండలి చెల్పూర్ జయశంకర్ భూపాలపల్లి

# కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలందరికి కృతజ్ఞతలు

- ఎల్లవేళలా మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవాచేస్తా...!
- మండల అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్

**వీర్నపల్లి జూలై 19 ప్రజావాణి:**రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా భూక్య సంతోష్ నాయక్ ను పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించి నియమించింది కాగా ఆదివారం రోజు జిల్లా అధిష్టానం పెద్దలు నూతన అధ్యక్షులుగా నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ మండలంలో మండల నాయకులు కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి పని చేస్తానని అన్నారు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమలు సంక్షేమ పథకాలను అర్హులైన వారికీ అందేలా చూస్తూ పార్టీ కార్యక్రమలను ప్రజాక్షేత్రంలో ఉంచుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనను ప్రజలకు తెలిసేలా చేస్తానని అన్నారు తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు ప్రత్యేక్షంగా పరోక్షంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా పెద్దలకు,మండల నాయకులు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ మండల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు



Mobile: 9885216306
8328004425

DISTRICT CONGRESS COMMITTEE
RAJANNA SIRCILLA

SANGEETHAM SRINIVAS
President

ORDER

Sri. Bhukya Santosh, Veernapally Mandal is hereby appointed as President for Veernapally Mandal Congress Committee.

He is requested to work sincerely for the strengthening of the Congress Party under the leadership of AICC President Shri Mallikarjun Kharge Ji, AICC Telangana In-charge Smt. Meenakshi Natarajan Ji, and TPCC President Shri B. Mahesh Kumar Goud Ji.

This appointment comes into effect immediately.

SANGEETHAM SRINIVAS
President

H.No 5-1-32, Venkateshwara Temple Street, SIRCILLA-505301.

# భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు పలు దేవాలయాల్లో వర్షాలు కురవాలని దేవుళ్లకు జల అభిషేకాలు

- గ్రామసర్పంచ్ బావు సంపత్ గ్రామస్తులు



**జమ్మికుంట జులై 19 (ప్రజావాణి)** బొంతుపల్లి గ్రామస్థులు వర్షాలు సంవృద్ధిగా కురవాలని గ్రామస్థులు జల బీషేకాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బావు సంపత్ మాట్లాడుతూ వర్షా కాలం మొదలై దాదాపు 50 రోజులు అవుతున్నా వర్షాలు లేకపోవడంతో ఖరీఫ్ పంటల సాగు పై ప్రభావం చూపుతున్నదని పత్తి మొలకెత్తినా వర్షాలు లేక పంట దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయనివరి నాట్లు ఆలస్యం అవుతున్నాయని అన్నారు వర్షాలు సమృద్ధిగా పడాలని కోరుకుంటూ పోచమ్మ హనుమాన్ వేమన చెట్టు బొంతుపల్లిలో ఉన్న అన్ని దేవుళ్లకు భక్తి శ్రద్ధలతో గ్రామస్తులుకలిసి కప్ప తల్లి ఆడుతూ జలాభిషేకం చేశారు సాయంత్రం గ్రామస్థులు ఎల్బాక గ్రామంలో ఉన్న చౌడళమ్మ తల్లి వద్దకు బోనం యాట పిల్ల ట్రాక్టర్ లతో వెళ్లారు ఆతల్లికి పసుపు అలంకారం చేసి బోనం చేస్తే చేస్తే అట్టి తల్లి అలంకారాన్ని ఉంచుకోదని అందుకొరకైనా వర్షం కురుస్తు ఉందని అనాదిగా బొంతుపల్లితో పాటు ఎల్బాక గంగారాం గ్రామాల ప్రజలు నమ్ముతారు. ఇందులో ఉప సర్పంచ్ నర్సింహా రెడ్డి మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి కర్ర మంజుల చొప్పరి జ్యోతితాటికొండ పావనిపొన్నాల జ్యోతిజె రత్నాకర్ రెడ్డి సిహెచ్ జైపాల్ రెడ్డి ముషిక ఎల్లయ్య మోహన్ రెడ్డి సమ్మయ్య రాయమల్లు తదితరులు ఉన్నారు

# సీపీఐ నాయకుడు సూరం ఐలయ్య కుటుంబానికి చాడ వెంకటరెడ్డి పరామర్శ..

- పార్టీ అండగా ఉంటుందని భరోసా



**చిగురుమామిడి జూలై 19 (మన ప్రజావాణి):** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు సూరం ఐలయ్య తండ్రి ఇటీవల మృతి చెందగా, సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, ఐలయ్యతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు సీపీఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఆ బాధను తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కుటుంబానికి అవసరమైన సహకారం అందించేందుకు పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం అక్కడికి చేరుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుడికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీరీ సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్నస్వామి, బోయిని వల్లభాయ్ పటేల్, బూడిద సదాశివ, తేరాల సత్యనారాయణ, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి మహ్మద్ ఉస్మాన్ పాషా, తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దేల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య, తమ్మిశెట్టి రవీందర్, బింగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు సభ్యత్వమే బలం

- సిరిసిల్ల నియోజకవర్గంలో టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమం
- అక్రిడిటేషన్, బస్‌పాస్, ఇళ్ల స్థలాల కోసం ఉద్యమానికి ప్రణాళికలు: జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా



**ప్రజావాణి వేములవాడ టౌన్ 19 జులై 2026**రాజన్న సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) సభ్యత్వ నమోదు కార్యక్రమం ఊపందుకుంది. రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో కొనసాగుతున్న సంఘం సభ్యత్వ విస్తరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వం పొందిన జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు రసీదులు అందజేశారు.ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, హక్కుల పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే హెచ్-143 నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో బలమైన సంఘటిత శక్తి అవసరమని, సభ్యత్వ నమోదు ద్వారా సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, ఆర్టీసీ బస్‌పాస్ సౌకర్యం, ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి కీలక అంశాలపై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసే విధంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కేవలం డిమాండ్లు చేయడం మాత్రమే కాకుండా, ప్రభుత్వంతో చర్చలు, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సంఘం సిద్ధంగా ఉందని చెప్పారు.అక్రిడిటేషన్, బస్‌పాస్, ఇళ్ల స్థలాలు వంటి అంశాలు చాలా కాలంగా జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లుగా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్ కుమార్, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ సయ్యద్ రసూల్, జిల్లా కమిటీ సభ్యుడు కమటాల విజయ్, వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, తంగళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి బాబ్జి, సీనియర్ పాత్రికేయులు బుగ్గ కృష్ణమూర్తి, ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ బాధ్యులు బాలరాజు, ముస్తాబాద్ బాధ్యులు లక్ష్మీనారాయణతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# శ్రీ వాగ్దేవి డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం

- స్పెషల్ ఫేజ్ షెడ్యూల్ ప్రకారం జులై 20 నుంచి 26 వరకు విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి
- శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మైపాల్ రెడ్డిప్రిన్సిపాల్ బొక్కల ప్రవీణ్ రెడ్డి




**జమ్మికుంట జులై 19 ( ప్రజావాణి)** శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల లో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ దోస్త్ ప్రక్రియ చివరి విడత స్పెషల్ ఫేజ్ షెడ్యూల్ ను జూలై 17న ఉన్నత విద్యా మండలి విడుదల చేసిందని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మైపాల్ రెడ్డిప్రిన్సిపాల్ బొక్కల ప్రవీణ్ రెడ్డి తెలిపారు స్పెషల్ ఫేజ్ షెడ్యూల్ ప్రకారం జులై 20 నుంచి 26 వరకు విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు 27 వరకు వెబ్ ఆప్షన్ల ద్వారా కళాశాలలో కోర్సులను ఎంపిక చేసుకోవచ్చన్నారు జులై 30న సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు సీటు పొందిన వారు జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు ఆన్లైన్ లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలన్నారు జులై 31 నుంచి ఆగస్టు 1లోపు కళాశాలలో రిపోర్ట్ చేయాలన్నారు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయకపోయినా లేదా నిర్ణీత గడువులో కళాశాలలో రిపోర్ట్ చేయకపోయినా కేటాయించిన సీటు రద్దు అవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులు రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి స్పెషల్ ఫేజ్ లో పాల్గొనవచ్చనీ పేర్కొన్నారు. సిసి ఓటిపి ద్వారా కళాశాలలో ప్రవేశం పొందిన వారికి విద్యార్థిని విద్యార్థులకు స్పెషల్ ఫేజ్ లో అవకాశం ఉండదన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై యువత తిరుగుబాటు చేయాలి

- కల్లూరి ధర్మేంద్ర ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.










**చిలుకూరు, జూలై 19 (ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా మూడోవ మహాసభను కస్తూరి అప్పారావు ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాస్ జెండాను ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై యువత తిరుగుబాటు చేయాలని,యువతను ఓటు బ్యాంక్ గా మాత్రమే చేసే రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని, దేశాన్ని అభివృద్ధి పేరుతో కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రాష్ట్ర ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ లక్షలాది ఉద్యోగ అవకాశాలను కాలరాస్తున్నారని, మరోవైపు కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ పేరుతో శాశ్వత ఉద్యోగాలనే అంతం చేసే కుట్ర జరుగుతుందని, చదివిన యువత ఉద్యోగాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే పాలకులు మాత్రం ప్రచారాలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగం,ఫీజురియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వ విద్య, వైద్య రంగాల నిర్వీర్యం, కార్మిక హక్కుల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సమాధానం చెప్పాలని ఏవైఎఫ్ సూర్యాపేట జిల్లా మహాసభ నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ 8 9 10 తేదీలలో యాదగిరిగుట్ట యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని నిర్దేశిస్తామని ఆయన అన్నారు. అనంతరం సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి యువత కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే కాకుండా సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకునే సైద్ధాంతిక అవగాహన కూడా అత్యంత అవసరమని,శాంతి అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం అనే ఏఐవైఎఫ్ సిద్ధాంతాన్ని యువతలో విస్తృతంగా తీసుకెళ్లి ప్రజా సమస్యలపై చైతన్యం పెంపొందిస్తూ ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళీ ధనుంజయ నాయుడు, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చేపూరి కొండల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడెల్లి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగరాజు, సైదులు, వీరన్న, శ్రీను, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, షేక్ సాయి బల్లి, ఎస్.కె లతీఫ్, గుండు వెంకటేశ్వర్లు బత్తిని హనుమంతరావు ప్రజా సంఘాల బాధ్యులు పిల్లుట్ల కనకయ్య, రెమిడాల రాజు, చిలువేరు ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం నూతన కమిటీ నియామకం

- మండల అధ్యక్షుడిగా గొల్లెన ఎల్లయ్య నియామకం.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**తెలంగాణ వడ్డెర సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు బొంత రమేష్ అధ్యక్షతన ఆదివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల వడ్డెర సంఘం సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని అన్ని గ్రామాల కుల పెద్దల సమక్షంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించి నియామక పత్రాలు అందజేశారు.నూతన మండల అధ్యక్షుడిగా గొల్లెన ఎల్లయ్య (దండేపల్లి) ప్రధాన కార్యదర్శిగా అల్లెపు ప్రశాంత్ (దామెర) కోశాధికారిగా అల్లెపు రాజు (దామెర) ఉపాధ్యక్షులుగా బొంత కుమారస్వామి (రామకృష్ణాపూర్) ఆలకుంట సమ్మయ్య (దామెర) కార్యదర్శులుగా శివరాత్రి బిక్షపతి (జగన్నాథ్‌పూర్) గండికోట రాము (గోపాల్‌పూర్) సహాయ కార్యదర్శులుగా వల్లపు సాంబరాజు (కోతులనడుమ) గండికోట జంపయ్య (గోపాల్‌పూర్) ఎల్కతుర్తి పట్టణ అధ్యక్షుడిగా ఓర్సు కుమారస్వామి (ఎల్కతుర్తి) మండల యూత్ ఇన్‌చార్జిగా బొంత అర్జున్ (రామకృష్ణాపూర్) ఏకగ్రీవంగా నియమితులయ్యారు.అనంతరం జరిగిన సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలంలో మూడు వేలకుపైగా వడ్డెరలు నివసిస్తున్నారని వారి హక్కుల పరిరక్షణ సంక్షేమం అభివృద్ధి కోసం అందుబాటులో ఉండే విధంగా బలమైన మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వడ్డెర సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించి సంఘం ఎన్నో ఏళ్లుగా కోరుతున్న న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆయన కోరారు.వడ్డెరలకు విద్య,ఉపాధి,గృహాలు సంక్షేమ పథకాలు సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యం కల్పించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో వడ్డెరలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు శివరాత్రి రాజమ్మ రాష్ట్ర కోశాధికారి గుర్రం శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు వల్లెపు సమ్మయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సూర రవీందర్ జిల్లా కోశాధికారి వల్లెపు సాంబరాజు జిల్లా ఉపాధ్యక్షులు వల్లపు సుధాకర్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు వల్లపు రంజిత్ కుమార్ ధర్మసాగర్ మండల ఉపాధ్యక్షులు వల్లపు వెంకన్న వివిధ గ్రామాల కులపెద్దలు సంఘ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కాంట్రాక్టర్లపై విచారణ చేపట్టాలి: కలెక్టర్‌కు పాలకుర్తి విజయ్ కుమార్ వినతి



**చెన్నారావుపేట జూలై 19 ప్రజావాణి** వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు కమిటీ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్ పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. చెన్నారావుపేట మండలం జల్లి గ్రామపంచాయతీ భవనం, పల్లె దవాఖాన నిర్మాణాల్లో నిధులు దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్లు, అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో నర్సంపేట డివిజన్‌లో గుడుంబా, బెల్ట్ షాపులను అరికట్టాలని, రాజకీయ ఒత్తిళ్లతో నమోదవుతున్న తప్పుడు అట్రాసిటీ కేసులను నియంత్రించి నిజమైన బాధితులకు న్యాయం చేయాలని విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన ముఖ్యమంత్రి హామీ..!

- మధిరకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు
- ప్రభుత్వం ఆధ్వర్యంలో రెండో ఇంజనీరింగ్ కళాశాల కు శ్రీకారం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**

ఈనెల 10వ తారీఖున చింతకాని మండలం జగన్నాధపురం రైతు ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు తొమ్మిది వేల రూపాయల రైతు భరోసా విధులను రైతుల ఖాతాలలో జమ చేసిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు కొన్ని సంవత్సరాలుగా కలగా మిగిలిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల విజ్ఞప్తికి నాడు సీఎం బహిరంగ సభలో మదీనా ఇంజనీరింగ్ కళాశాల మంజూరుకు చర్యలు తీసుకోనున్నట్లు తక్షణమే మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చిన నేపథ్యంలో ఈనెల 18వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయటంతో పాలేరు మధిర వైరా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నారాయణపేట జిల్లా కొడంగల్ మండలం కోస్గి లో ప్రభుత్వం తొలిసారి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసి అనంతరం ఖమ్మం జిల్లాలో మధిర నియోజకవర్గం లో ప్రభుత్వ ఆధ్వర్యంలో మరో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు కావటం పట్ల జిల్లా విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నాడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మధిర ఇంజనీరింగ్ కళాశాల మంజూరు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

TECHNICAL EDUCATION – Establishment of New Government Engineering College at Madhira Constituency, Khammam District – Orders - Issued – Reg.

HIGHER EDUCATION (TE) DEPARTMENT

G.O.Ms.No. 25 Dated: 18-07-2026

Read:

From the Principal Secretary to CM, Note Rc No.15/PSCM(NS)/2026, 11.07.2026.

*****

ORDER:

Government has decided to accord permission for establishment of new Government Engineering College at Madhira Constituency, Khammam District, subject to fulfillment of conditions as stipulated by the All India Council for Technical Education.

2. Orders regarding courses, staff and other amenities to be sanctioned to the Government Engineering College at Madhira Constituency, Khammam District will be issued separately.

3. The Commissioner of Technical Education, Telangana, Hyderabad, the Secretary, TGCHE and the Registrar, JNTUH, Telangana, Hyderabad shall take necessary further action in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

DR.YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To:
The Commissioner of Technical Education, Telangana, Hyderabad.
The Secretary, TGCHE, Hyderabad.
The Registrar, JNTUH, Hyderabad

Copy to:
ThePS to Principal Secretary to Hon'ble Chief Minister.
The PS to Secretary, Higher Education Department.
Sf/Sc.

//FORWARDED BY ORDER//

SECTION OFFICER

# చిలుకూరు మండలం నారాయణపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్,రైతుల సమస్యలపై కార్యాచరణ సమావేశం

**చిలుకూరు జూలై 19(ప్రజావాణి):** చిలుకూరు మండలం నారాయణపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమైన అంశమని అన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే కోదాడ నియోజకవర్గంలో సాగునీటి కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, రైతులు ఎంతో ఆశతో వరి సాగు కోసం నారు పోసినప్పటికీ, సాగునీరు అందక పంటపొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. రైతులకు భూమి ఉన్నప్పటికీ సాగుకు అవసరమైన నీరు అందక తీవ్ర నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి ముందుచూపు లోపించిందని, వ్యవసాయ రంగానికి అవసరమైన శాస్త్రీయ ప్రణాళికతో పనిచేయడంలో విఫలమైందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ అంశంగా చూపిస్తూ బీఆర్ఎస్ పార్టీపై



విమర్శలు చేయడం కంటే, రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. అమాయక రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వెంటనే సాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను నారాయణపురం గ్రామస్థాయి నుంచి కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులతో చర్చ కొరకు కార్యాచరణ నిర్వహిస్తామని తెలిపారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని స్థాయిల్లో పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సోమగాని రాజశేఖర్, సోసైటి చైర్మన్ అలసగాని జనార్దన్, జిల్లా మాజీ కో ఆప్షన్ షేక్ జానిమియా,,మట్టపల్లి పుల్లయ్య గౌడ్, సంపేట ఉపేందర్, మేకల విరభద్రయ్య,





దేశబోయిన. సైదులు, మోయిన్ పాషా, పల్లా నరసింహారావు, గండ్ర. సుధాకర్, పోలేబోయిన. లక్ష్మీనారాయణ, గండ్ర. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వోక్సెన్ యూనివర్సిటీలో కొండాపూర్ విద్యార్థిని ఘనత

- టాప్-10లో చోటు... ప్రతిష్టాత్మక 'డీన్స్ లిస్ట్'లో శ్రావీణ్యకు స్థానం.

**కొండాపూర్, జూలై 19(ప్రజావాణి):** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గడీల అనిత -- బాలరాజ్ గౌడ్ దంపతుల కుమార్తె శ్రావీణ్య ప్రముఖ వోక్సెన్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి విశిష్ట ప్రతిభ కనబరిచి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. యూనివర్సిటీ నిర్వహించిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రావీణ్య టాప్-10 విద్యార్థుల జాబితాలో స్థానం సంపాదించింది. అంతేకాకుండా విద్యార్థుల విద్యా ప్రతిభ, క్రమశిక్షణ, అత్యుత్తమ అకాడమిక్ ఫలితాలను గుర్తిస్తూ అందించే లిప్రతిష్టాత్మక 'డీన్స్ లిస్ట్'లిలో కూడా ఆమెకు చోటు దక్కడం విశేషం. కొండాపూర్ మండలానికి చెందిన విద్యార్థిని ఈ స్థాయి గుర్తింపు పొందడం అరుదైన




విషయమని గ్రామస్తులు పేర్కొన్నారు. శ్రావీణ్య సాధించిన విజయంపై గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆమె విజయం మండలంలోని యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రావీణ్యను ఆమె తల్లిదండ్రులు అనిత, బాలరాజ్ గౌడ్ అభినందిస్తూ, చిన్ననాటి నుంచే చదువుపై ఆమె చూపిన ఆసక్తి, కృషి, పట్టుదల ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందని తెలిపారు. శ్రావీణ్య మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ప్రతి అడుగులోనూ అండగా నిలిచిన నా తల్లిదండ్రుల ప్రోత్సాహమే నా విజయానికి కారణం. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని వారి ఆశయాలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని పేర్కొంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి విద్యాసంస్థలో ప్రతిభ చాటుతూ టాప్-10లో నిలవడం, డీన్స్ లిస్ట్‌లో చోటు దక్కించుకోవడం గొల్లపల్లి గ్రామానికే కాకుండా కొండాపూర్ మండలానికి గర్వకారణంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అడవి మద్దులపల్లి గ్రామంలో రూ. 2.85 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ ఉపకేంద్రం ద్వారా ప్రాంత ప్రజలకు మరింత నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందే అవకాశం కలగనుంది. అనంతరం రూ. 3.95 కోట్ల వ్యయంతో తాళ్లగూడెం నుంచి నర్సయ్యకుంట వరకు (యం.పి.పి.యస్. పాఠశాల మీదుగా) చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.5 కోట్ల అంచనా వ్యయంతో ఇల్లందు ఆర్‌డబీ రోడ్డు నుంచి కామేపల్లి స్మశాన వాటిక వరకు కామేపల్లి పెద్ద చెరువు మీదుగా నిర్మించనున్న బీటీ రహదారి పనులను ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా విద్యుత్, రహదారి మౌళిక సదుపాయాలు



మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, టీజీ ఎన్పిడిసిఎల్ ఎండి వరుణ్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం



కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీజీ ఎన్పిడిసిఎల్ డైరెక్టర్ వి. మోహన్ రావు, సిఇ రాజు చౌహాన్, ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాస చారి, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఇఇ మహేష్ బాబు, కామేపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# భారీ వాహనాల రాకపోకలతో మట్టి కంకర రోడ్డు ధ్వంసం.

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో ని ఇటుకబట్టి వరకు వెళ్లే భారీ వాహనాల మూలంగా మట్టి రోడ్డుపై అధిక లోడుతో కూడిన భారీ వాహనములు నిరంతరం రాకపోకలు సాగి శీచడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వర్షం కురిసిన సమయంలో రోడ్డుపై బురద పేరుకుపోయి ఉండడంతో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారిందని రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అంటున్నారు భారీ వాహనాల మూలంగా రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటుకబట్టికి భారీ వాహనాలు వెళ్ళకుండా అడ్డుకోవాలని అంటున్నారు దీనికి పూర్తి బాధ్యత ఇటుక బట్టి యజమాని భరించాలని స్థానికులు అంటున్నారు



# పేదింటి బిడ్డల పెద్ద దిక్కు శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావన్






**మన సమగ్ర ప్రజావాణి జులై 19 (జహీరాబాద్ )** సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం చింతల గట్టు గ్రామపంచాయతీ పరిధిలో బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటగా పూలమాల వేసి అంబేద్కర్ ఆశీస్సులతో దర్గాను సందర్శించి చర్చ్ కి వెళ్లి దైవానుగ్రహం పొంది పోచమ్మ తల్లిఅనుగ్రహం పొందడం జరిగింది. మన ఊరు మన బిడ్డ మన స్థానికుడు మన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తల్లి పేరున కొడుకు నిర్మించిన ఓ అద్భుతమైన రూపకల్పననే ఈ శాంతి ఫౌండేషన్. కోల్పోయిన దాని విలువ ఎంత అనేది పోగొట్టుకున్న వాళ్లకే తెలుస్తుందని ఈ సందర్భంగా తన తల్లి శాంతమ్మ జ్ఞాపకం చేసుకున్నారు. మనం ఎవరికీ ఏది ఇస్తామో తిరిగి అదే మనకు వస్తుందని కన్నతల్లి ఆశయం నెరవేర్చడంలో నిజమైన విజయం ఉందని చింతల గట్టు గ్రామపంచాయతీ దగ్గర జరిగిన సమావేశంలో శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అన్నారు. దానం చేసే చేతులే సమాజానికి నిజమైన సంపదని పేదింటి బిడ్డలకు పెద్దదిక్కుగా నిస్వార్ధమైన సేవ ప్రేమికుడిగా మీ ముందుకు ఈ చిరుకానుకలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో కడు పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మరియు బియ్యం పంపిణీ రోజువారి అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు డప్పుల దరువులతో ఆటపాటలతో గ్రామంలో ఉన్న అన్ని కులాలను ఏకం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ ఉప సర్పంచ్ ఖలీల్ భాషా మరియు వార్డు సభ్యులు యువకులు గ్రామస్తులు మరియు బీమ్ ఆర్మీ టీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ ని సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా: ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడు కన్నం సందీప్

**చెన్నారావుపేట జూలై 19 ప్రజావాణి :** చెన్నారావుపేట కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా పాపయ్యపేటకు చెందిన యువ నాయకుడు కన్నం సందీప్ నియమితులయ్యారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు...జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకంపై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డికి, సొసైటీ చైర్మన్లు వెంకట్ రెడ్డి, గోపాల్ నాయక్, మండల నాయకులకు సందీప్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# రాయికల్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునిగా గంప ఆనందం ఎన్నిక



**రాయికల్: జూలై 19 (ప్రజావాణి) :** రాయికల్ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులుగా గంప ఆనందం, ప్రధాన కార్యదర్శిగా చింత అశోక్, కోశాధికారిగా అనంతుల సంపత్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలుగందుల సత్యనారాయణ, చౌడారపు లక్ష్మీనారాయణ, పిప్పరి జగన్, నాగమల్ల శ్రీకర్ పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గంప ఆనందం మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# ఆటో యూనియన్ అధ్యక్షుడిగా సిద్ధ ఉపేందర్ ఎన్నిక

**చెన్నారావుపేట జూలై 19 ప్రజావాణి :** చెన్నారావుపేట ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా సిద్ధ ఉపేందర్ ఎన్నికయ్యారు. స్థానికంగా నిర్వహించిన యూనియన్ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సభ్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఉపేందర్ కి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమానికి, యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఉపేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్ పెద్ద చెరువులో జేసీబీ, ట్రాక్టర్లతో మొరం తరలింపు

- అధికారుల అనుమతి ఉందా? ప్రజల ఆగ్రహం



**రాయికల్: జూలై 19(ప్రజావాణి)** రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువులో జేసీబీ మరియు ట్రాక్టర్లతో చెరువులోని మట్టి, మొరంను అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్షాకాలంలో చెరువుల్లో మట్టి తీయడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గడంతో పాటు పర్యావరణానికి నష్టం జరుగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల అనుమతితో జరుగుతుందా? లేక అక్రమంగా జరుగుతుందా? అనే దానిపై స్పష్టత లేదు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ నాయకుడి ఇంట్లో వేడుక.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి





చెన్నారావుపేట జూలై 19 ప్రజావాణి చెన్నారావుపేట మండల కేంద్రంలోని చెరువుకొమ్ముతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాజు–గౌతమి దంపతుల చిన్నారులు సహస్ర, దీపక్ ల నూతన వస్త్ర ఫల అలంకరణ (దోతి కట్టు) ఆదివారం జరిగిన మహోత్సవానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, సొసైటీ చైర్మన్లు భూక్య గోపాల్ నాయక్, మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి కంది కృష్ణచైతన్య రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, సర్పంచులు విక్రమ్, కనకమల్లు, సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్, ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు బండి హరీష్, ఉప సర్పంచ్ కొర్ర మోహన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్, రమేష్, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఓదార్పు



చెన్నారావుపేట జూలై 19 ప్రజావాణి :చెన్నారావుపేట మండలం కొనాపురం గ్రామానికి చెందిన అన్నెబొయిన సమ్మాలు అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. సమ్మాలు స్వగృహానికి చేరుకున్న ఎమ్మెల్యే, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు సారంగం, రాకేశ్‌లను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామనంద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్, సొసైటీ చైర్మన్లు భూక్య గోపాల్ నాయక్, మోగిలి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య రెడ్డి, సర్పంచ్ మైదమ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వానదేవుడు కరుణించాలని జల్లి దళితుల వనభోజనాలు



చెన్నారావుపేట జూలై 19 ప్రజావాణి :ఈ ఏడాది వానదేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించాలని కోరుకుంటూ చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన దళితులు ఆదివారం వనభోజనాలకు వెళ్లారు. గ్రామానికి సమీపంలోని బంధం బోడు వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్షాలు సమృద్ధిగా పడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మంచాల సుధాకర్, భాస్కర్, శ్రీనివాస్, నరేష్, కాలపాక కుమారస్వామి, దినేష్, విష్ణు, కిరణ్, రవి, మధు, భరత్, తిరుపతి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# పూరి జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్





అమీన్పూర్, జూలై 19 (ప్రజావాణి):అమీన్పూర్ మండలంలోని రాఘవేంద్ర కాలనీలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండోసారి పూరి జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ రథయాత్రలో పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి, బలభద్ర స్వామి, సుభద్ర అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జై జగన్నాథ నామస్మరణలు, భజనలు, కీర్తనలు, మంగళ వాయిద్యాల నడుమ రథయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని, సనాతన ధర్మ విలువలను, భక్తి భావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. శ్రీ జగన్నాథ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులను ఆయన అభినందించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ



షాబాద్, //జూలై 19( ప్రజావాణి) షాబాద్ మండలంలోని అన్మల్ గార్డెన్‌లో 1991--92 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. చాలా ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ విద్యార్థి దశలోని మధుర అనుభవాలను పంచుకున్నారు. తమ ఉపాధ్యాయులను స్మరించుకుంటూ, స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక భోజనాలతో వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి.

# రక్తదానంతో జన్మదిన వేడుకలు

● దాసరి ఉష

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 19 పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నాయకురాలు శ్రీమతి దాసరి ఉష జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జండా చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.సేవా కార్యక్రమాల్లో భాగంగా దాసరి ఉష ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ సభ్యులు, స్వేరోస్ ప్రతినిధులు, అభిమానులు పాల్గొనగా సుమారు 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, ప్రతి ఏడాది తన జన్మదినాన్ని రక్తదాన శిబిరం నిర్వహించడం ద్వారా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. రక్తదానం ప్రాణాలను కాపాడటమే కాకుండా, దాతల ఆరోగ్యానికి కూడా



మేలు చేస్తుందని పేర్కొన్నారు.అనంతరం రైతుల సమస్యలపై స్పందించిన ఆమె, నియోజకవర్గంలో సాగునీటి కొరత కారణంగా రైతులు వరినాట్లు వేయలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నేపల్లి పంప్ హౌస్‌లోని బాహుబలి మోటార్లను వెంటనే ప్రారంభించి, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, ఎల్ఎండీ చెరువులను నీటితో నింపి రైతులకు సాగునీరు అందించాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, మహిళా అధ్యక్షురాలు సిరవేణి స్వప్న, మీడియా ఇన్‌చార్జ్ ఎండి. మాలిక్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ కళాకారులకు ప్రభుత్వం అండగా నిలవాలి

● తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి.

రాయపోల్ జూలై 19(ప్రజావాణి)తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగ కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయం చేసి, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి అన్నారు. ఆదివారం హైదరాబాద్ అమరజ్యోతి ఆవరణంలో కేకే కమిటీ తెలంగాణ ఉద్యమకారుల కోసం నిర్వహించిన నిరుద్యోగ కళాకారుల సమావేశంలో కళాకారులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్నతో సమావేశమై ప్రభుత్వం దృష్టికి నిరుద్యో కళాకారుల సమస్యలను తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గ్రామాలు, పట్టణాల్లో సాంస్కృతిక



కార్యక్రమాల ద్వారా ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారులు విశేష కృషి చేశారని అన్నారు. రాష్ట్రం ఏర్పడి దశాబ్దం దాటినా ఉద్యమ కళాకారుల్లో అనేక మంది ఇప్పటికీ ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 550 మంది కళాకారులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు ఇచ్చిందని, ఇంకా ఎంతో మంది కళాకారులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. నిరుద్యోగ కళాకారుల బ్రతుకులు చిన్నాభిన్నంగా ఉన్నాయని పూట గడగడమే కష్టంగా మారిందన్నారు.ప్రభుత్వం ఉద్యమ కళాకారుల సమస్యలను గుర్తించి ప్రత్యేక సంక్షేమ విధానాన్ని రూపొందించాలని, అర్హులైన కళాకారులకు ప్రభుత్వ శాఖల్లో తగిన ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కళాకారుల సంక్షేమానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి, సామాజిక భద్రతతో పాటు వైద్య సౌకర్యాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాకారులు లింగారెడ్డి పల్లి హనుమంతు, మల్లేశం, విష్ణు, బాల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ నగర్ కాలనీ భూములపై సమగ్ర విచారణ జరపాలి

● రిలే నిరాహార దీక్షలో గుండాల ముఖేష్ రెడ్డి డిమాండ్

రామచంద్రపురం, జూలై 19 (ప్రజావాణి):భారతి నగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్ వాటర్ ట్యాంక్ మెయిన్ సెంటర్ వద్ద విద్యుత్ నగర్ ఎంఐజీ ఫేజ్--2 కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ భూముల పరిరక్షణ కోసం కాలనీ సభ్యులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు కాలనీ సభ్యుడు గుండాల ముఖేష్ రెడ్డి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో సుమారు 125 ఎకరాల విస్తీర్ణంలో బీహెచ్ఈఎల్ కో–ఆపరేటివ్ ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీగా విద్యుత్ నగర్ ఎంఐజీ ఫేజ్--2 ఏర్పాటైందని, ప్రస్తుతం 1,924 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని తెలిపారు. కాలనీ ఏర్పాటైనప్పటి నుంచి ఐదుసార్లు సొసైటీ ఎన్నికలు జరిగినప్పటికీ, సొసైటీకి చెందిన విలువైన భూములను లీజు పేరుతో ప్రైవేటు



సంస్థలు, విద్యాసంస్థలకు అప్పగించడం వల్ల కాలనీ ఆస్తులు శాశ్వతంగా కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.కాలనీ ఏర్పడి 26 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఫైనల్ లేఔట్ రాకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కాలనీకి కేటాయించాల్సిన 10 శాతం కమ్యూనిటీ భూమి అందుబాటులో లేకపోవడమే ఫైనల్ లేఔట్ పెండింగ్‌కు ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్ తరాల అవసరాల కోసం ఉద్దేశించిన ఖాళీ స్థలాలను సొసైటీ నిర్వాహకులు లీజుల పేరుతో ఇతరులకు కేటాయించడం కాలనీవాసుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తోందని అన్నారు.ఈ వ్యవహారంపై రెవెన్యూ, సహకార శాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ జరిపి, భూముల అసలు స్థితిగతులు, లీజుల వివరాలు, ఆర్థిక లావాదేవీలు, భూముల వినియోగంపై పూర్తి సమాచారాన్ని కాలనీవాసులకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా నిలిపివేయాలని, పూర్తి పారదర్శకత అనంతరమే ఎన్నికలు నిర్వహించాలని గుండాల ముఖేష్ రెడ్డి కోరారు.
రిలే నిరాహార దీక్షకు కాలనీ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

● కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా..
● తల్లిని కోల్పోయిన పిల్లలు ధైర్యంగా ఉండాలి..

రాయపోల్ జూలై 19(ప్రజావాణి) సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి చింతకింది మహేశ్ మాతృమూర్తి చింతకింది యాదమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా యాదమ్మ మృతదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చిన ఫారూఖ్ హుస్సేన్, ధైర్యంగా ఉండాలని సూచించారు. తన వంతు సహాయంగా బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్యపడవద్దని కష్టకాలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబానికి అన్ని



రకాలుగా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి లింగాయపల్లి యాదగిరి, సర్పంచ్



మాసంపల్లి రాజు, ఉప సర్పంచ్ హనుమంతు రాజు, వార్డు సభ్యులు పరశురాములు,బీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, జీవన్ రెడ్డి,నవీన్ గౌడ్,మంజూర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘ నాయకులకు ఘన స్వాగతం



మన ప్రజావాణి మందమర్రి:- జులై 19: పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణానికి విచ్చేసిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు ఘన స్వాగతం పలికారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం పటేల్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇంచార్జ్ ఇందూరి తిరుపతి పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబిపు శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి గాదె సత్యం పటేల్, జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్ పటేల్ లు పట్టణానికి విచ్చేయగా, వారికి పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మిట్ట లక్ష్మణ్ పటేల్, పార్వతి రాజిరెడ్డి పటేల్ ల ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి, ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు రాకం సంతోష్, బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, బట్టు శ్రీనివాస్,కడారి శ్రీధర్, మాదాసు కుమార్, ఉప్పు రవి, తెంద్ర శ్యాం, బద్రి సతీష్, సాతిని శ్రీనివాస్, పాదం రవీందర్, బేర వేణుగోపాల్, సకినాల రాజు, స్వాతిని సంజీవ్, మిల్కూరి సుధాకర్, పెంచాల రాజు, నారా లింగయ్య, కాసర్ల శ్రీనివాస్, బుబత్తుల శ్రీనివాస్, సిద్ధం తిరుపతి, అగ్గు శ్రీనివాస్, అట్టపల్లి శ్రీనివాస్, సంగర్తి సంతోష్, సకినాల శంకర్, కులకాని రాజు, గాండ్ల సంజీవ్, గాజుల విజయ్, సంఘం యువజన నాయకులు పాల్గొన్నారు.

# పలాస డివిజన్ లోని మోటార్ వెహికల్ ఆఫీసులో ప్రజల చెంతకు వస్తున్నాయి..

- జిల్లాలో 17 మండలాలకు ప్రయోజనం
- ఎం వి ఇ ఆఫీసులు అభివృద్ధికి చర్యలు సిద్ధము.

**పలాస ప్రజావాణి ప్రతినిధి** జిల్లాలో వాహన దారులకు సంబంధించి కూటమి సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది..ఈ మేరకు ఆదేశాలు చేరాయి. డీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఇంతవరకు వాహన దారులకు సంబంధించిన సర్టిఫికెట్ లు కోసము జిల్లా కేంద్రము వద్దకు వాహన దారులు వెళ్లే వారు ..దీంతో ఎన్నో కష్టాలు పడేవారు. ఈ సమస్య ను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుని చర్యలు తీసుకున్నారు.ఇందులో భాగంగా పలాస డివిజెన్ పాటు తో పాటు జిల్లాలోనీ 17 మండలాలకు చెందిన ఎం ఇ ఓ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాల్లో సర్కార్ ఉంది..ఇందులో భాగంగా మోటార్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసులు అభివృద్ధికి కూడా చర్యలు తీసుకోవాలని అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.




వ్యక్తిగత వాహనాలకు సంబంధించి 84 రకాలు సేవలకు పై యూనిట్ కార్యాలయంలోనే అందుబాటులోకి రానున్నాయి. జిల్లాలో ప్రతి సేవకు ఇకపై ఆర్టీవో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు అధికారులు చెబుతున్నారు. ఇచ్చాపురం, పలాస, టెక్కలి ఎం వి ఐ ఆఫీసులను యూనిట్లుగా అభివృద్ధి చేయనున్నారు. వీటి ద్వారా వ్యక్తిగత వాహనాలకు సంబంధించిన అన్ని సేవలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లో అక్కడే నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు డ్రైవింగ్ లైసెన్స్ తనిఖీలు అపరాధ రసంలో విధించే వరకే పరిమితమయ్యా యి . ఇకపై అన్ని రకాల సేవలు ఈ కేంద్రాల్లో అందించాల్సి ఉంటుంది. యూనిట్ కార్యాలయం పరిధిలోకి వచ్చే మండలాలు ఎలా ఉన్నాయి ఇచ్చాపురం నియోజక వర్గంలో నీ ఇచ్చాపురం, సోంపేట, కంచిలి, అలాగే అలాగే టెక్కలి నియోజకవర్గంలో నీ కోట బొమ్మాలి ,సంతబొమ్మాలి, సారవకోట ,పోలాకి, నరసన్నపేట ,జలుమూరు, ఇక పలాస సెగ్మెంట్ లో పలాస ,వజ్రపు కొత్తూరు, పాతపట్నం ,మెలియాపుట్టి, నందిగాం మండలాల్లో ట్రాన్స్ పోర్ట్ ఆఫీసులు అందుబాటు లోకి రానున్నాయి...ఇది అమలు జరిగితే వాహన దారులకు సంబంధించి.మంచి.జరిగేందుకు ఆస్కారం ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

# గ్రామీణ గాన గంధర్వుడు రామళ్ళ నాగరాజు

- రామళ్ళ నాగరాజు గాత్రం వింటే మైమరిచిపోతారని తెలిపిన మందలపల్లి గ్రామస్థులు.
- ఇంస్టాగ్రామ్ లో ఆర్ నాగరాజు 734 గా అందుబాటులో.....



**దమ్మపేట, ప్రజావాణి న్యూస్ జూలై 19:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలంలోని మందలపల్లి గ్రామానికి చెందిన రామళ్ళ నాగరాజు(38) వృత్తిరీత్యా వ్యవసాయ కూలి. కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో చదువును కొనసాగించలేక చిన్న వయసులోనే వ్యవసాయం,కూలి పనులను తన జీవనాధారం గా మార్చుకున్నారు. అయినప్పటికీ సంగీతంపై ఆయనకున్న అభిరుచి, మధురమైన గాత్రం మాత్రం ఎప్పుడూ తగ్గలేదు.పగలంతా పొలాల్లో కష్టపడి పనిచేసే నాగరాజు, తీరిక దొరికినప్పుడల్లా జానపద, భక్తి, సినీ గీతాలను ఆలపిస్తూ తన గాన ప్రతిభను చాటుకుంటున్నారు. ఎలాంటి సంగీత శిక్షణ లేకుండానే సహజసిద్ధంగా వచ్చిన స్వరంతో గ్రామస్థులను ఆకట్టుకుంటున్నారు. ఆయన పాట విన్న ప్రతి ఒక్కరూ "ఇలాంటి ప్రతిభ గ్రామానికే పరిమితం కాకూడదు" అని అభిప్రాయపడుతున్నారు.నాగరాజుకు భార్య,ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే తనలోని కళను సజీవంగా ఉంచుకోవడం ఆయన ప్రత్యేకత. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభకు నాగరాజు ఒక నిదర్శనంగా నిలుస్తున్నారు.స్థానికులు, సంగీతాభిమానులు ఆయనకు తగిన గుర్తింపు రావాలని, ప్రభుత్వంతో పాటు వివిధ సాంస్కృతిక సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలని కోరుతున్నారు. సరైన వేదిక, అవకాశం లభిస్తే రామల్ల నాగరాజు తన గానంతో మరెంతో మందిని అలరించే సామర్థ్యం కలిగిన కళాకారుడని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# తీపి గురుతుల కలబోత..! అంబరాన్నంటిన ఆత్మీయత...!!

- కనులపండువగా అరవింద విద్యాలయం (1987,88)
- పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- మహోన్నత సేవా పతక గ్రహీత, సీఐ శ్రీనివాసరావుకు ఘన సత్కారం
- అమెరికా నుంచి విచ్చేసిన మిత్రుడు ఆనంద్‌కు ఉత్సాహభరిత స్వాగతం
- బాల్యపు జ్ఞాపకాలతో సందడి చేసిన పాత నేస్తాలు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఎక్కడో వదిలేసిన బాల్యం మళ్లీ కళ్ల ముందుకొచ్చింది. నాలుగు దశాబ్దాల క్రితం నాటి స్మృతులు ఆత్మీయ పలకరింపులతో ప్రాణం పోసుకున్నాయి. పలకల మీద రాసుకున్న అక్షరాలు చెరిగిపోయినా.. మనసుల మీద ముద్రించుకున్న స్నేహం చెరగదని ఆ పాత నేస్తాలు నిరూపించారు. నేలకొండపల్లి మండలం అనంతనగర్‌లోని అరవింద విద్యాలయం 1987, 88 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఖమ్మం వైరా రోడ్డులోని త్రివేణీ స్కూల్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగిన ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని గతస్మృతుల్లో పరవశించిపోయారు.

**ఆటపాటలతో సందడి..**

ఉదయం అల్పాహారం అనంతరం పీఈటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో పూర్వ విద్యార్థులంతా వయసును మరిచిపోయి ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూల్ రోజుల నాటి ఆటలు, పాటలతో ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుక ఏర్పాట్లలో, ముఖ్యంగా క్రీడలు, విందు, బహుమతుల పంపిణీలో తిరుపతి నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన మిత్రురాలు రూపారాణి తీసుకున్న చొరవను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.







**ఈ సత్కారం నా జీవితంలో మరువలేనిది..**

ఈ సందర్భంగా, పోలీసు శాఖలో అద్భుత ప్రతిభ కనబరిచి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే మహోన్నత సేవా పతకం అందుకున్న ఖమ్మం ఇంటెలిజెన్స్ సీఐ చల్లగుండ్ల శ్రీనివాసరావును మిత్రులంతా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆత్మీయ సన్మాన పత్రాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఉద్వేగంతో మాట్లాడుతూ.. పోలీసు శాఖలో నేను ఎన్నో పతకాలు సాధించినా.. కూనవరం వరదల్లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చగలిగానంటే.. ఆ ధైర్యం, క్రమశిక్షణ నాకు ఈ బడిలోనే అలవడ్డాయి. నేను ఎన్ని స్టేట్ మెడల్స్ అందుకున్నా, నా చిన్ననాటి స్నేహితుల చేతుల మీదుగా అందుకుంటున్న ఈ ఆత్మీయ సత్కారం నా జీవితంలో అత్యంత మధురమైనది, చిరస్థాయిగా నిలిచిపోయేదని తన అనుభవాలను పంచుకున్నారు

**మళ్లీ కలుసుకోవడం నా అదృష్టం..**

ఇదే బ్యాచ్‌కు చెందిన మిత్రుడు, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో విద్యనభ్యసించి ప్రస్తుతం అమెరికాలో ఉన్నతస్థాయిలో స్థిరపడిన అవినేని ఆనంద్ ఈ కార్యక్రమానికి హాజరు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్వాహకులు ఆయనను వేదికపై ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడినా, తన మూలాలు, మిత్రులు ఇక్కడే ఉన్నారన్నారు. తాను ఇండియాకు వచ్చిన సమయంలోనే ఈ కార్యక్రమం జరగడం, దశాబ్దాల తర్వాత అందరినీ మళ్లీ ఇలా కలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. దూరప్రాంతాల్లో ఉన్నా, తమ స్నేహం ఏమాత్రం చెక్కుచెదరలేదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం, నిర్వాహక బృందం తరఫున టి.ఎస్.రెడ్డి మాట్లాడారు. ఈ సమ్మేళనానికి ఏమాత్రం ఆలోచించకుండా వేదికను సమకూర్చిన త్రివేణీ విద్యాసంస్థల అధినేత వీరేంద్రనాథ్ చౌదరికి, అడుగడుగునా ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇన్‌చార్జ్‌లు సందీప్, చార్లెస్‌లకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కార్యక్రమాన్ని ఆద్యంతం హుషారుగా నడిపించిన యాంకర్ విజయశ్రీ, ఆటలు ఆడించిన పీఈటీ శ్యామ్ మాస్టర్, కృష్ణ మోహన్, ఫొటోగ్రాఫర్, దూరప్రాంతాల నుంచి శ్రమకోర్చి విచ్చేసిన పూర్వ విద్యార్థులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తిరిగి మళ్లీ ఇలాగే కలుసుకుందామన్న ఆత్మీయ వీడ్కోలుతో ఈ సమ్మేళనం కనులపండువగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల యం. అప్పారావు, పార్థ సారధి, శివారెడ్డి, లింగారెడ్డి, ఉపేందర్, పాషా, జానకి రామయ్య, తిరుపతి రావు, నాగమణి, శాంత తదితరులు పాల్గొన్నారు.

# దోమల బెడదతో గ్రామస్థులు ఇబ్బంది

- ఫాగింగ్ చేయాలని పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి



**రాయికల్: జూలై 19(ప్రజావాణి)** వర్షాలు పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో గడ్డి దోమల బెడద విపరీతంగా పెరిగింది.వర్షపు నీరు రోడ్లపై గుంతలలో నిలవడంతో పాటు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతున్నాయి. దీంతో గ్రామస్థులు జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యం కాపాడాలని కోరుతున్నారు.

# శ్రీశ్రీశ్రీ లలితాంబిక శక్తిపీఠంలో వైభవంగా బోనాల పండుగ





**రాయికల్: జూలై 19 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ లలితాంబిక శక్తిపీఠం ఆధ్వర్యంలో ఆదివారం వారాహి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు ఇంటింటి నుండి బోనంతో ఆలయానికి వచ్చి బోనాల కార్యక్రమంలో పాల్గొని లలితాంబిక మాతకు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ లలితాంబిక మాత ఆలయ పురోహితులు రామకృష్ణ, జగదీశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల హామీలతో విజయవంతంగా పీటీఎం సమావేశం

- విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల పూర్తి సహకారం

**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 19** మందమర్రిలోని పి.ఎం.తెలంగాణ మోడల్ స్కూల్ ఌ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల హామీలు అంశంపై తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యా పురోగతి, క్రమశిక్షణ, సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంత ముఖ్యమో ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా, సమయానికి పాఠశాలకు పంపిస్తామని, ఇంటి పనులు, ప్రాజెక్టులు, అసైన్‌మెంట్లు మరియు ఇతర విద్యా కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే




తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలకు తప్పనిసరిగా హాజరై పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకుంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సారా తస్నీమ్ పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థులు వివిధ పరీక్షలు, పోటీలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సాధించిన విజయాలను తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి పాఠశాల, తల్లిదండ్రులు పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.విద్యార్థుల హాజరు, చదువుపై ఆసక్తి, నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించడంలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం అత్యంత అవసరమని సూచించారు. తల్లిదండ్రులు పాఠశాలలో అమలు చేస్తున్న బోధనా విధానం, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలు, సహపాఠ్య కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని, విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. సమావేశం ద్వారా పాఠశాల తల్లిదండ్రుల మధ్య మరింత సాన్నిహిత్యం పెరిగి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలనే సంకల్పం వ్యక్తమైంది.

# స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండేకు ఘన నివాళులు



**మన ప్రజావాణి మందమర్రి:-** జూలై 19 లదేశ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండే జయంతి వేడుకలను రిటైర్డ్ ఆర్మీ జవాన్, ప్రస్తుత సింగరేణి ఏరియా ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ కుమార్ పివ్వాల్, ఆయన సతీమణి రాణి పివ్వాల్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని వారి నివాసంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముందుగా మంగళ్ పాండే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం రాజేష్ పివ్వాల్, రాణి పివ్వాల్ లు మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్ లోని బల్లియా జిల్లాలో జన్మించిన మంగళ్ పాండే 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడని, బ్రిటిష్ పాలనపై తొలిసారి సాయుధ తిరుగుబాటు చేసిన యోధుడని కొనియాడారు. బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ సైన్యంలోని 34వ బెంగాల్ స్థానిక పదాతిదళంలో సైనికుడిగా పనిచేసిన ఆయన, ఆవు, పంది కొవ్వుతో తయారైనట్లు ఆరోపణలు ఉన్న ఎన్‌ఫీల్డ్ తూటాలను ఉపయోగించడానికి నిరాకరించారని తెలిపారు. మార్చి 29, 1857న బరాక్‌పూర్‌లో బ్రిటిష్ అధికారులపై హవాల్దార్ మాత దిన్ వాల్మీకితో కలిసి తిరుగుబాటు జెండా ఎగురవేశారని గుర్తుచేశారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు స్ఫూర్తినిచ్చిన గొప్ప దేశభక్తుడని, ఈ కారణంగా ఏప్రిల్ 8, 1857న బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను ఉరితీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు, నేటి తరానికి స్వాతంత్ర్య సమరయోధుల పోరాట గాథలు తెలియజేసేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి, వారిలో దేశభక్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో క్షత్రియ మహిళల బోనాల ఊరేగింపు

**ఆర్మూర్ టౌన్, జూలై 19(మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరం ఆలయం నుంచి 100 మంది మహిళలు బోనాలు తీసుకొని ముత్యాలవ్వ ఆలయానికి వెళ్లి గంగానీరుతో జలాభిషేకం చేశారు. అక్కడి నుంచి మహిళలు ఊరేగింపుగా నల్ల పోచమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి పూజలు చేశారు. పోచమ్మ తల్లికి గంగనీటితో జలాభిషేకం చేసి మొక్కులు మొక్కినారు. పోచమ్మ తల్లికి పిండి వంటలతో నైవేద్యాలు సమర్పించి హారతి ఇచ్చారు. ఈ బోనాలలో క్షత్రియ సమాజ అధ్యక్షుడు గటడి ఆనంద్, యువజన సమాజ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతే సంతోష్, దుమాని నీరజ్ లు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖాందేశ్ సంగీత, గటడి స్వాతి, బొచ్కర్ వీణ, సులోచన, అల్జాపూర్ చంద్రకళ, సాత్ పుతే మంజుల, గుజరాతి శ్రీలక్ష్మి, లత, అమల, జయశ్రీ, పద్మ, జెస్సు లలిత, రంజిత, శాంతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# క్లోమగ్రంధి వ్యాధి బాధితురాలికి బజరంగ్‌దళ్ యూత్ అండ

● 10 వేల రూపాయల ఆర్థిక సహాయం



**రాయికల్; జూలై 19 (ప్రజావాణి)**రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన అంగోత్ శ్రావణి వయసు 18 సంవత్సరాలు క్లోమగ్రంధి వ్యాధితో బాధపడుతోంది. ఆపరేషన్‌కు 15 నుండి 20 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బజరంగ్‌దళ్ యూత్ సభ్యులు ఆదివారం శ్రావణి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం మరియు దాతలు ఆర్థికంగా సహాయం అందించాలని బజరంగ్‌దళ్ సభ్యులు కోరారు.

# విద్యార్థుల శ్రేయస్సుకై గంటపాటు నో ఫోన్ -- నో టీవీ తీర్మానం

**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 19** విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, మానసిక వికాసం, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఫిల్టర్ బెడ్, మందమర్రిలో తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎమ్) నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడేలా ప్రతిరోజూ సాయంత్రం 6.00 గంటల నుంచి 7.00 గంటల వరకు "నో ఫోన్ -- నో టీవీ" సమయాన్ని పాటించాలని తల్లిదండ్రులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నిర్ణయం ప్రకారం ఆ ఒక గంట సమయంలో మొబైల్ ఫోన్లు, టెలివిజన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పక్కనపెట్టి పూర్తిగా పిల్లలతో గడపాలని, వారి పాఠ్యాంశాలు, ఇంటి పనులు, చదువులో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేయాలని తల్లిదండ్రులు సంకల్పించారు. పిల్లల అభ్యాస పురోగతిని ప్రతిరోజూ పరిశీలిస్తూ వారిలో చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించే బాధ్యతను కుటుంబ సభ్యులు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చిన్న వయస్సులోనే మొబైల్ ఫోన్లు,



టెలివిజన్, ఇతర డిజిటల్ పరికరాల వినియోగం పెరగడంతో విద్యార్థుల ఏకాగ్రత తగ్గడం, చదువుపై ప్రభావం పడడం, కుటుంబ సభ్యులతో గడిపే సమయం తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని సమావేశంలో చర్చించారు. ఈ నేపథ్యంలో రోజుకు ఒక గంటపాటు కుటుంబ సభ్యులంతా కలిసి పిల్లలతో సమయం గడపడం ద్వారా వారి విద్యా ఫలితాలు మెరుగుపడటమే కాకుండా, కుటుంబ బంధాలు మరింత బలపడతాయని ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో



తల్లిదండ్రులు ఉత్సాహంగా స్పందిస్తూ ఈ తీర్మానాన్ని ఇంటింటా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన అలవాట్లు, సమయపాలన, పఠన సంస్కృతిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, డా. భీంపుత్ర శ్రీనివాస్, ఉమాదేవి, రవి, లలితతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో తెలంగాణ అమరవీరుల అమరవీరుల స్థూపం ఆవిష్కరణ..

● జేపీసీ వినతితో ఎమ్మెల్యే సొంత ఖర్చులతో నిర్మాణం..
● ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు..
● ఎమ్మెల్యే వీర్లపల్లికి ఉద్యమకారుల కృతజ్ఞతలు



**షాద్ నగర్ ప్రజావాణి జూలై 19 :** తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడి చివరికి తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి అమరవీరుల కోసం ఒక స్తూపం ఏర్పాటు పుష్కర కాలంగా కలగానే మిగిలింది. ఉద్యమాల ఐకాసా నాయకులు ఎన్నిసార్లు ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. చివరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో ఆ ప్రయత్నం సఫలం అయింది. పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ఆవరణలో నిర్మాణం చేపట్టిన అమరవీరుల స్తూపాన్ని ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరవీరులకు జయ జయ నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం,గద్దర్ కూతురు వెన్నెల, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కూడా ఈ కార్యక్రమానికి హాజరై అమరవీరులకు నివాళులు అర్పించడం విశేషం. ఐకాసా నాయకులు జనార్ధన్, పినపాక ప్రభాకర్, కరుణాకర్, టీజీ శ్రీనివాస్, గిరిధర్, కృష్ణయ్య, వంగూరి గంగిరెడ్డి, వి. రామారావు, సరాపు జగదీశ్వర్ తొలితరం ఉద్యమకారుడు నాగిళ్ళ గోపాలగుప్త, బిజెపి నాయకుడు శ్రీ వర్ధన్ రెడ్డి, మంగులాల్ నాయక్, కలంకార్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పినపాక పట్టి నగర్ నుండి జిన్నెగట్టు వరకు బీటీ రోడ్డు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన...

● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**బూర్గంపాడు మండలం పినపాక పట్టినగర్( ప్రజావాణి) ప్రతినిధి జూలై 19**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టి నగర్ నుండి జిన్నేగట్టు వరకు నిర్మించనున్న ప్రధాన రహదారి బీట్ రోడ్డు నిర్మాణాన్ని శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం పూర్తయితే స్థానికంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలతో పాటు ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుంది అన్నారు. గ్రామీణ ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విద్యార్థులు, రైతులు ,ప్రజలకు ఎంతగానో



ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు పద్మ, ఉప సర్పంచ్ తోటమల్ల వెంకటరమణ, ఉప్పు శాఖ గ్రామపంచాయతీ సర్పంచ్ వరస మంగమ్మ, ఉప సర్పంచ్ పోదాం సుధాకర్, వార్డు మెంబర్లు కొరస. వెంకటేశ్వర్లు, అజ్మీరా బాబురావు, బొల్లి.



రామకృష్ణ,,మడకం అరుణ , ధరావత్.జానకి రాంబాబు,ఉప్పుసాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కందుల రాంబాబు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొప్పని ప్రసాద్,వరస లక్ష్మయ్య, కొరస వెంకటేశ్వర్లు , పొన్నం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐ వెంకటనారాయణ కుటుంబానికి స్నేహితుల చేయూత

● బ్యాచ్‌మేట్ కుటుంబానికి రూ25 లక్షల ఆర్థిక సహాయంతో
● 2014 బ్యాచ్ ఎస్ఐల ఉదారత
● మృతి చెందిన ఎస్సై వెంకటనారాయణ కుటుంబానికి అండగా సహచరులు





**చిలుకూరు, జూలై 19 (ప్రజావాణి):**స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా 2014 బ్యాచ్‌కు చెందిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎస్ఐలు తమ బ్యాచ్‌మేట్ కుటుంబానికి రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటు కున్నారు. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన ఎస్ఐ జి. వెంకటనారాయణ 2014లో సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎంపికై కీసర పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించారు. క్యాన్సర్ వ్యాధితో కొంతకాలంగా బాధపడుతూ ఈ ఏడాది మే 19న ఆయన మృతి చెందారు. దీంతో ఆయన భార్య, ఇద్దరు కుమారులు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మిగిలారు. ఈ నేపథ్యంలో 2014 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్--తెలంగాణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 746 మంది ఎస్ఐలు కలిసి రూ. 25 లక్షలు సమకూర్చి ఆదివారం బేతవోలు గ్రామంలో వెంకటనారాయణ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో ఇద్దరు కుమారులకు చెరో రూ. 10 లక్షల చొప్పున, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు రూ. 5 లక్షల చెక్కును అందించి తమ సహచరుడి కుటుంబానికి అండగా నిలిచారు. 2014 బ్యాచ్ ఎస్ఐల ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు టి. శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్రాల నుంచి సుమారు 50 మంది ఎస్ఐలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ తిరుపతి, ఎస్సైలు శ్రీకాంత్ గౌడ్, సుధాకర్, అశోక్ రెడ్డి, రామకృష్ణ, కోటేష్, నరేష్, ప్రవీణ్ కుమార్, నవీన్, ఇరుగురవి, మహేందర్ లాల్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు న్యాయం చేయాలి

● వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 19** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంపత్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కోసం సుమారు 4,200 నుంచి 4,500 కోట్ల రూపాయల వరకు విద్యాసంస్థలకు చెల్లించాల్సి ఉంటుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 4,100 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయకపోవడంతో మొత్తం బకాయిలు సుమారు



8,200 కోట్ల రూపాయలకు చేరుకోనున్నాయన్నారు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యాల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 850 కోట్ల రూపాయలను మాత్రమే విడతల వారీగా విడుదల చేసిందని, ఇది సమస్య పరిష్కారానికి సరిపోదని తెలిపారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, దీంతో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించలేక విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. స్థానిక మంత్రి, ఎంపీ ఈ సమస్యను విద్యాశాఖను సైతం తన వద్దనే ఉంచుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, కళాశాల యాజమాన్యాలతో చర్చించి, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళ నాయకురాలు ఎండి షరీఫా, పట్టణ అధ్యక్షురాలు జూపాక సంధ్య, సీనియర్ నాయకులు కండె తిరుపతి, మండల అధ్యక్షులు భూనేని సుగుణ, మున్సిపల్ ఇంచార్జి కోడూరి కవిత, పట్టణ ఉపాధ్యక్షులు ఓడ్నాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొడివెల్లి రాజన్న, రాజేష్, నరేష్, అహల్య, రమాదేవి, పార్వతమ్మ, కళావతి, విశాలక్ష్మి, స్వప్న, జ్యోతి లు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా మూడవత్ రాంబల్ నాయక్

■ జేపీసీకి ముఖ్య సలహాదారుగా రాజా వరప్రసాద్, సలహాదారుగా అబ్దుల్ రబ్ జామీని ఎంపిక
■ కన్వీనర్లుగా ఎంఎస్ సత్యనారాయణ (బీఆర్ఎస్), దొడ్డి శ్రీనివాస్ (బీఎస్పీ), టంగుటూరి నరసింహారెడ్డి (సీపీఐ), ఈశ్వర్ నాయక్ (సీపీఎం), బిక్షపతి (డీఎస్పీ), మోహన్ సింగ్ (బీజేపీ)
■ కోఆర్డినేటర్లుగా పినపాక ప్రభాకర్ తదితరులు
■ సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి జేపీసీ ఏర్పాటు
■ జీవో 641 రద్దు వరకు ఉద్యమం కొనసాగిస్తామని ఏకగ్రీవ తీర్మానం

**షాద్ నగర్ ప్రజావాణి జులై 19** :రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని మా కన్వెన్షన్ హాల్‌లో సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (జేపీసీ) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఐదు



గంటలకు పైగా సాగిన సుదీర్ఘ సమావేశంలో సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జేపీసీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేపీసీకి ముఖ్య సలహాదారుగా రాజా వరప్రసాద్, సలహాదారుగా అబ్దుల్ రబ్ జామీని ఎంపిక చేశారు. కోఆర్డినేటర్లుగా తిరుమలయ్య (పౌర హక్కుల సంఘం), పినపాక ప్రభాకర్‌ను నియమించారు. జేపీసీ చైర్మన్‌గా మూడవత్ రాంబల్ నాయక్ ఎన్నిక కాగా, కన్వీనర్లుగా ఎంఎస్ సత్యనారాయణ (బీఆర్ఎస్), దొడ్డి శ్రీనివాస్ (బీఎస్పీ), టంగుటూరి నరసింహారెడ్డి (సీపీఐ), ఈశ్వర్ నాయక్ (సీపీఎం), బిక్షపతి (డీఎస్పీ), మోహన్ సింగ్ (బీజేపీ), వడ్డే బాలయ్య, బొజ్జ శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకున్నారు. కో-చైర్మన్లుగా అర్జునప్ప (టీపీఎఫ్), పెంటనుల్ల నరసింహ మాదిగ (ఎంఆర్పీఎస్), బిచ్యా నాయక్ (ఎల్‌హెచ్‌పీఎస్), వరప్రసాద్ (బీసీ సేన), శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ), ఆకాష్ (ఏఎస్ఎఫ్ఐ), రవీంద్రనాథ్ (పీఏవీ), రామ్‌చందర్ (పీకేఎం), పీజీ శ్రీనివాస్ (టీయూజేఏసీ), సత్యనారాయణ (పెండింగ్ ప్రాజెక్టుల జేఏసీ), బత్తుల జంగయ్య (వ్యవసాయ కార్మిక సంఘం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఈకో పార్క్ పేరుతో సిద్దాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు జారీ చేసిన జీవో నెం.641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 641 రద్దు అయ్యే వరకు జేపీసీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని నిరంతర ఉద్యమాన్ని కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

# మహనీయుల విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమం

- మండల పరిషత్ ముందు మహనీయుల విగ్రహాలు..
- గాంధీజీ, గద్దర్, బూర్గుల రామకృష్ణారావు, అబ్దుల్ కలాం, రాజా వెంకటరెడ్డి విగ్రహాల ఆవిష్కరణ..
- విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ కోదండరాం..







**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 19:** దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన ఉద్యమకారులు, పోరాట యోధులతో పాటు దేశానికి వన్నెతెచ్చిన శాస్త్రవేత్త విగ్రహావిష్కరణల సందడి పట్టణంలోని మండల పరిషత్ వద్ద కనిపించింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత జాతీయ రహదారి పక్కన మండల పరిషత్ ప్రహరీ ముందు జాతిపిత మహాత్మా గాంధీ, బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, స్వతంత్ర పోరాట యోధుడు రాజా వెంకటరెడ్డితో పాటు శాస్త్రవేత్తగా ప్రపంచం వ్యాప్తంగా దేశానికి వన్నె తెచ్చి, రాష్ట్రపతిగా నిస్వార్థ పాలనతో ప్రజల హృదయాలలో నిలిచిపోయిన అబ్దుల్ కలాం, యుద్ధనౌక గద్దర్ విగ్రహాలను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరాంరెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించడం పట్ల కుల సంఘాల నాయకులు,ఆయా నాయకుల అభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ చైర్మన్ అగునూరు బస్వం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు విశ్వం గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి.రఘు,చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, అగునూరు విశ్వం, సజీవన్, ముబారక్ అలీ ఖాన్ లతోపాటు ఐకాసా నాయకులు, కుల సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# శేరిలింగంపల్లి లో TRS జెండా పండుగ





**శేరిలింగంపల్లి నియోజకవర్గం : (ప్రజావాణి) జూలై 19**శేరిలింగపల్లి లో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ లో భాగంగా తెలంగాణ రక్షణ సేన ౧=ా జెండా శేరిలింగంపల్లి లో ౨ాజీ= స్టేడియం దగ్గర చందానగర్ డివిజన్ లో వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగింది. ఈ రోజు తెలంగాణ రక్షణ సేన శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్ ఛార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ముఖ్య అతిధి గా పాల్గొని తెలంగాణ రక్షణ సేన జెండా ని ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో ౧=ా సీనియర్ నాయకులు షేక్ అస్లాం, విష్ణు చారీ , మురుగేసాన్, దయానంద్, లక్ష్మి, మాదవి,సందీప్, ప్రవీణ్, శ్రీనివాస్ మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జెండా కార్యక్రమం విజయవంతం చేసినందుకు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియచేసారు.

# రామప్పను సందర్శించిన ఐపీఎస్ అధికారి





**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి జూలై 19**

మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని ఆదివారం ఏఎస్పి సాయి శివైన్ ఐపీఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఏస్పై చల్ల రాజు, టూరిస్ట్ పోలీసులు బద్రు, శ్రీకాంత్, దశరథ్ దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు

# పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని కలిసిన పరిగి మండల ఎంఈఓ అంజయ్య..





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా జూలై 19:**పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పరిగి మండల ఎంఈఓ అంజయ్య,పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విద్యా సంబంధిత అంశాలపై చర్చించారు.ప్రభుత్వ పాఠశాల ల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై వారు అభిప్రాయాలు పంచుకున్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విద్యా రంగ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# కటికపల్లి వద్దా ఆటో బోల్తా.. 9 మందికి తీవ్రగాయాలు



**పెనుమూరు (మన ప్రజావాణి ప్రతినిధి) జూలై 19:**ఎస్ ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట దేవలంపేట మార్గమధ్యంలో కటికపల్లి వద్ద ఆటో బోల్తా పడి తొమ్మిది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. కొత్తపల్లి మిట్టకు వస్తుండగా మార్గం మద్యంలో ఆటో బోల్తా పడి తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యం.. సైనికుడిలా కృషి చేస్తాం: తుంగతుర్తి రవి



**- మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం**

**మేడిపల్లి : జూలై 19** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్ ఆదేశాల మేరకు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఆదివారం మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ (మేడిపల్లి)లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి జలేందర్ రెడ్డి, పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తను అధిష్ఠానం తప్పకుండా గుర్తిస్తుందని తెలిపారు. పాత, కొత్త అనే తేడా లేకుండా అందరూ సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎప్పుడూ దించకుండా పార్టీ కోసం నిరంతరం పోరాడామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు, అవమానాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా కాంగ్రెస్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ పార్టీల నుంచి పెద్దఎత్తున నాయకులు చేరడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని భావించామని, అయితే కొందరు నాయకులు పార్టీ ఆదేశాలను పట్టించుకోకుండా కేవలం పదవుల కోసం మాత్రమే పనిచేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. తనలో ఏవైనా లోపాలు ఉంటే నిర్భయంగా చెప్పాలని, వాటిని సరిదిద్దుకునేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తుంగతుర్తి రవి స్పష్టం చేశారు. పార్టీ అంటే ఒక పెద్ద కుటుంబమని, అందరూ కలిసి పనిచేసినప్పుడే విజయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తమపై ఎలాంటి కుట్రలు జరిగినా సహించబోమని, పార్టీ క్రమశిక్షణను దెబ్బతీసే చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే డివిజన్ స్థాయి పూర్తి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్త వివరాలను పార్టీ అధిష్ఠానానికి పంపిస్తామని చెప్పారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి అందరూ ఐక్యంగా కృషి చేసి మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని ఘన మెజార్టీతో గెలిపించడమే తమ లక్ష్యమని తుంగతుర్తి రవి అన్నారు. ఈ సమావేశంలో కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఎన్‌ఎస్‌యూఐ, మహిళా విభాగం నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువత, కమిటీ సభ్యులు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహం నందు జనసేన ఇంచార్జ్ స్వెటర్లు ఇవ్వడం జరిగింది





**పెనుమూరు (మన ప్రజావాణి ప్రతినిధి )జూలై 19**గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న., పిల్లలకి టర్కీ టవల్ స్వెటర్ ప్లేట్లో గ్లాసు కప్పు స్పోర్ట్స్ షూ నైట్ వేర్ రెండు చేతులు బ్లాంకెట్ పిల్లలకి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర బాలికల హాస్టల్ సిబ్బంది, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు విజయ్, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, ఆ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, ఇక వర్గ యువజన కార్యదర్శి అన్నామలై, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీటు వదలరు - సిన్సియర్‌గా డ్యూటీ చేయరు కార్పొరేషన్లలో అవినీతి కొండలు

హైదరాబాద్ : ప్రధాన కార్పొరేషన్లలో కొందరు అధికారులు అక్రమార్జన కోసం బరితెగిస్తున్నారు. బినామీ కాంట్రాక్టర్ల కోసం పనుల వ్యయాల అంచ నాలను రెట్టింపు చేస్తూ, ప్రజాధనాన్ని దండు కుంటున్న ఇంజినీర్లు మొదలుకొని, రెవెన్యూ ట్యాక్స్‌ను మదింపు చేయాలంటూ సామాన్య ప్రజలను పీడిస్తున్న సహాయ మున్సిపల్ కమిషర్ల వరకు అక్రమంగా సంపాదించేందుకు దేనికైనా సిద్ధమవుతున్నారు. ఉన్నతాధికారులకు ప్రజా సంక్షేమం, ప్రజాధనంపై పట్టింపు లేకపోవడం వల్ల అక్రమార్కుల ఆగడాలకు అడ్డూ అదుపు ఉండటం లేదు. దీనికి తోడు సిబ్బంది కొరత కారణంగా పలువురు కమిషనర్లు అవినీతి పరులకే పదవులు అప్పగించడం, పదవీ విరమణ అయినవారి సర్వీసులను పొడిగించడం ద్వారా వారి ఉదాసీన వైఖరి తేటతెల్లమవుతోంది.క్రీడా వసతులకు రూ.8 కోట్ల అంచనాలు : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి జోన్?లో ఓ ఇంజినీరింగ్ ఉన్నతాధికారి భారీగా అవినీతికి పాల్పడుతున్నారని తెలిసింది. ఈయన ఇటీవలే ఓ ఫ్లైఓవర్ కింద క్రీడా వసతులు సమకూర్చేందుకు రూ.8 కోట్లతో అంచనాలు వేసి బినామీ కాంట్రాక్టరుకు పనులు అప్పగించారు. సంవత్సరాల పాటుగా అదే జోన్?లో విధుల్లో ఉంటూ కోట్ల రూపాయలు కొల్లగొట్టారని, సొంతూరు పరిసర ప్రాంతాల్లో పదుల ఎకరాల మేర భూములు కొనుగోలు చేశారని సమాచారం.టెండర్?కు ముందే కమీషన్ అందాలి : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో రోడ్లు వేయడం, ప్రధాన కాలువలు, కుంటల్లో పూడికతీసే పనులను ఓ ఇంజినీరింగ్ ఉన్నతాధికారి బినామీ గుత్తేదారులకే అప్పగిస్తుంటారు. సాధారణంగా కాంట్రాక్టర్లు 1 నుంచి 5 శాతం దాకా అధికారులకు కమీషన్ ఇస్తుంటారు. కానీ, ఈ ఇంజినీర్ అధికారికి మాత్రం టెండర్? ప్రకటనకు ముందే పని విలువలో 10 నుంచి 20 శాతం చేతిలో పెట్టాల్సి ఉంటుంది. ఆ సొమ్ముతో నగరంలో ఓ హాస్పిటల్, శ్రీశైలం హైవేలో సాగు భూములు, పలు ప్రాంతాల్లో భవనాలు కొనుగోలు చేశారు.రూ.10 లక్షలు ఇస్తేనే సంతకం : రాజేంద్రనగర్, చార్మినార్? జోన్ల ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు కూడా బినామీ కాంట్రాక్టర్లతో కలిసే దందా సాగిస్తున్నారు. వీరిలో ఒకరు బామ్మర్దికి, మరొకరు చుట్టాలు, గ్రామస్థులకు పనులు అప్పగిస్తున్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ)లో నిర్మాణ అనుమతి దరఖాస్తుకు టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారి నుంచి ఆమోదం పొందాలంటే మధ్యవర్తి ఉండాల్సిందే. కనీసం రూ.10 లక్షలు అందనిదే ఆయన సంతకం చేయరు. కమిషనర్ హెచ్చరిస్తున్నా ఆయన తీరు మార్చుకోవడం లేదని తోటి అధికారులు అంటున్నారు.పన్ను పెంచుతామని బెదిరింపులు : ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిళ్లలోని ఉపకమిషనర్లు కొలువులో చేరిన నాటి నుంచే కుర్చీలాట ఆడుతున్నారు. 15 ఏళ్లుగా అక్కడే పాతుకుపోయారు. వాణిజ్య భవనాలు, అనుమతి లేని నిర్మాణాలు యజమా నులు వీరికి ఏటా మామూళ్లు కట్టాల్సిందే. పలు ప్రముఖ హాస్పిటళ్ల నిర్వాహకులను భయపెట్టి రూ.2 లక్షల చొప్పున దండుకున్నారు. వీరి ఆస్తులు మార్కెట్ విలువ ప్రకారం రూ.100 కోట్లు ఉండొచ్చని అంచనా.అనిశా దాడులతో బయటపడుతున్నా యి : ఉన్నతాధికారులు విధి నిర్వహణలో అవినీతికి పాల్పడుతూ అడ్డగోలుగా పోగు చేసిన అక్రమ సంపాదనలతో శంకర్‌పల్లి, శంషాబాద్, గండిపేట్ మండలాల్లో విల్లాలు, వ్యవసాయ భూములు, బహుళ అంతస్తుల్లో ఫ్లాట్లు కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా పలు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు ఇటీవల సోదాలు చేసి వారి స్థిర, చరాస్థులను పరిశీలించగా ఈ వ్యవహారం బయటకొచ్చింది.ఈ మూడు మండలాల్లోనే ప్రధానంగా ఆస్తులు : శంషాబాద్, శంకర్‌పల్లి, గండిపేట్ మండలాల్లో ఓఆర్ఆర్ ఉండటం వల్ల భవిష్యత్తులో రీజినల్ రింగురోడ్డుకు అనుసంధానించే అవకాశాలున్నాయి. ఈ కారణంగానే ఆయా ప్రాంతాల్లోనే అక్రమార్కులు ఆస్తులు కొంటున్నారు. ఇటీవల హెచ్?ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బుచ్చు రవీందర్, భీమ్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ మర్రి వంశీమోహన్, సర్వేల్యాండ్స్ అధికారి సుంకరి నరహరిరావు ఇళ్లలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్? జిల్లాల్లో వీరికి ఎకరాల మేర భూములున్నప్పటికీ, ఖరీదైన స్థిరాస్తులు మాత్రం పై మూడు మండలాల్లోనే ఉన్నాయి. భీమ్?రెడ్డికి మణికొండలో 3వేల గజాల ప్లాటు, శంషాబాద్ మండలం ముచ్చింతల్?లో 4.2 ఎకరాల భూమి, ల్యాంకోహిల్స్?లో 500 గజాల ప్లాటు ఉంది.

# ఒక్క మేయర్ సీట్‌లో సగం స్థానాలు గెలిచి చూపించండి.



హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి ఐదేళ్ల గడువు ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగియడంతో గ్రేటర్ ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లిందని తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) , సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా విభజిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది.జీహెచ్ఎంసీకి ఈ ఏడాది చివరలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. కాగా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠాలు గెలుపుపై ఆ పార్టీ ఇస్తున్న స్టేట్‌మెంట్స్‌పై బీజేపీ బహిష్కృత నేత రాజాసింగ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.మీడియాలో కానీ, మీటింగ్‌లో కానీ, పేపర్‌లో కానీ జీహెచ్ఎంసీలో మూడు మేయర్ సీట్లు గెలుస్తామని బీజేపీ స్టేట్‌మెంట్స్‌లు అయితే బాగా వస్తున్నయ్. మూడు కాదు.. ఒక్కటి కూడా కాదు.. ఆ ఒక్క మేయర్ సీట్‌లో సగం స్థానాలు గెలిచి చూపించండి అని రాజాసింగ్ సవాలు విసిరారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరి దీనిపై బీజేపీ నేతలు ఎలా స్పందిస్తారనేది చూడాలి.

# ఎంత సెన్స్ ఆఫ్ హ్యూమర్.. నా అభిమాన పొలిటికల్ లీడర్ కేటీఆర్



హైదరాబాద్ : కార్టూనిస్ట్ శేఖర్ మెమోరియల్ అవార్డు -2026 ప్రదానోత్సవ సభ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురించి కార్టూనిస్ట్ శంకర్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కార్టూనిస్ట్ శంకర్ మాట్లాడుతూ.. నాకు కూడా ఇప్పటికి ఒక అభిమాన లీడర్ కేటీఆర్. ఒక కార్టూనిస్టుగా అది నేను గర్వంగా చెప్పగలుగుతానన్నారు.ఆ రోజు నేను కేటీఆర్ వస్తే తనను ఆహ్వానించేందుకు ముందు వచ్చిన. కేటీఆర్ కారు దిగి వస్తున్నడు. నా బ్యాగు సంకలో వేసుకుని మెట్లు ఎక్కుతున్నా.. కేటీఆర్ వెనకనే ఉన్నారు. అన్నా నువ్వు ఈ బ్యాగు లేకుంటే బ్యాలెన్స్ తప్పుతవా అన్నరు. నైట్ కూడా అది వేసుకుని పడుకుంటవా అని కూడా అన్నరు. ఎంత సెన్స్ ఆఫ్ హ్యూమర్. ఇంత పెద్ద పొలిటికల్ లీడర్ స్విచాఫ్, స్విచాన్ లాగా.. ఇంట్లోకి పోతే భర్తలాగా.. తండ్రి తగ్గ కొడుకులాగా ఇది ఎట్లా సాధ్యం..? కేటీఆర్ మీద నాకు అభిమానం కూడా పెరిగిందని చెప్పుకొచ్చారు. కేటీఆర్ వ్యక్తిత్వం గురించి కార్టూనిస్ట్ శంకర్ చేసిన ఈ కామెంట్స్ అందరినీ ఆకర్షిస్తున్నాయి.

# రెండో విడతలో అదనంగా 4,347 బీటెక్ సీట్లు

హైదరాబాద్ :ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ రెండో విడతలో మరో 4,347 బీటెక్? సీట్లు కలిశాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడంతో వాటిని కౌన్సెలింగ్‌లో చేర్చారు. కన్వీనర్, యాజమాన్య కోటా కలిపితే 6,210 సీట్లు కొత్తగా పెరిగాయి. వాటిలో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. మొత్తం 54 కళాశాలల్లో కొత్తగా సీట్లు పెరిగాయి. మరో రెండు కళాశాలలకు సర్కారు అనుమతిచ్చింది. కూకట్?పల్లి విలేజ్ లో ఓ కళాశాల ప్రారంభమైంది. చేవెళ్లలో గతం లో ఉన్న కళాశాల మూతపడగా దానికి మళ్లీ తరగతుల నిర్వహణకు అనుమతి ఇచ్చింది. ఈ రెండింట్లో 240 సీట్లు చొప్పున అందుబాటులోకి వచ్చాయి.మొత్తం 32,834 సీట్లు అందుబాటులో : తొలివిడత కౌన్సెలింగ్? తర్వాత మిగిలినవి 27,487 సీట్లుండగా రెండో విడత కౌన్సెలింగ్?కు మొత్తం 31,834 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 17న రెండో విడత మొదలవ్వగా కొత్తగా 2,622 మంది సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యారు. శనివారం ఉదయం వెబ్? ఆప్షన్ల ప్రక్రియ మొదలవ్వగా తొలిరోజే 27,197 మంది ఆప్షన్లు ఇచ్చుకున్నారు. వెబ్ ఆప్షన్లు గడువు ఇవాళ అర్ధరాత్రి 12 గంటలకు ముగియనుంది.



కొత్తగా వచ్చిన సీట్లకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా అదనంగా కేటాయించారు. అంటే మరో 430 సీట్లు పెరగనున్నాయి.17 బ్రాంచీల్లో కొత్త సీట్లు - వివరాలు ఇలా : కొత్తగా వచ్చిన 4,347 సీట్లు 17 రకాల బ్రాంచీలకు సంబంధించినవని ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. వాటిల్లో అత్యధికంగా సీఎస్ఈలో 1,008, ఈసీఈలో 819, సీఎస్ఈలో 672, సీఎస్ఈ (డేటా సైన్స్)లో 378 కొత్తగా చేరాయి. ఇతర కోర్సుల వారీగా సీట్లు ఏఐ అండ్ డేటా సైన్స్(63), ఏఐ అండ్ ఎంఎల్(84), సీఎస్ఈ సైబం సెక్యూరిటీ (126), కంప్యూటర్ సైన్స్ అండ్? ఐటీ(126), సీఎస్ఈ ఐఓటీ (42), ఐటీ (84), బయోటెక్నాలజీ(84), సివిల్ (189), ఈసీఈ-వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ టెక్నాలజీ(42), ఈఈఈ(168), అండ్ టెక్నాలజీ(231), మెకానికల్(147), ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్84 సీట్లు కొత్తగా కౌన్సెలింగ్‌లో చేరాయి.ఏటా చివరి నిమిషంలో అదనపు సీట్లు : రాష్ట్రంలో బీటెక్? కొత్త సీట్లపై అటు విద్యార్థులు ఇటు కళాశాల యాజమాన్యాల్లో ఉత్కంఠ నెలకొనగా మరోవైపు విద్యాశాఖ అధికారులు నేరుగా ఎప్‌సెట్ ప్రవేశాల కౌన్సెలింగ్‌వెబ్‌సైట్లో పెట్టనున్నారు. మరోవైపు విద్యాశాఖ అధికారులు నేరుగా ఎప్‌సెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ వెబ్‌సైట్లో పెట్టనున్నారు. ప్రతి ఏడాదిలో అదనపు సీట్లను చివరి నిమిషంలో ఖరారు చేస్తుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో అయోమయంలో పడుతున్నారు. కొత్తగా సీట్లకు అనుమతి ఇస్తున్న విద్యాశాఖ ఏ కళాశాలలో ఏ కోర్సు అదనంగా వచ్చింది? ఏ బ్రాంచిలో సీట్లు పెరిగాయన్న వివరాలు ఇవ్వకుండా ఇప్పటికే ఉన్న సీట్లకు కలిపి కౌన్సెలింగ్?లో చేరుస్తున్నారు. దానివల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. ఎలాంటి జీవో జారీ చేయకుండానే? : నిబంధనల ప్రకారం కొత్త సీట్లు మంజూరు చేస్తే ప్రభుత్వం కళాశాలలవారీగా సీట్లు పేర్కొంటూ జీవో జారీ చేయాలి. ఆ తర్వాత వర్సిటీలు నిర్వహించి ఆమోదించిన తర్వాతే కౌన్సెలింగ్?లో చేర్చాలి. దానికి భిన్నంగా ముందు కౌన్సెలింగ్?లోకి చేర్చి తర్వాత అంతర్గత ఉత్తర్వులు ఇస్తున్నారన్న విమర్శలు 2-3 ఏళ్ల నుంచి ఉన్నాయి. మరోవైపు అదనపు సీట్లు ఇవ్వాలంటే కళాశాలలను తనిఖీ చేయాల్సి ఉండటంతో విద్యాశాఖ ఆదేశాలతో జేఎన్?టీయూహెచ్?, ఓయూలు శుక్రవారం తనిఖీలు నిర్వహించాయి. ఓయూలో 6 కళాశాలలకు మూడు బృందాలను పంపినట్లు సమాచారం. జేఎన్?టీయూ హెచ్?లో పదుల సంఖ్యలో కళాశాలలున్నాయి.

# మున్నూరు కాపుల అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి

మంచిర్యాల అర్బన్ : రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపు సామాజిక వర్గం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నార్త్ఇన్ హోటల్లో నిర్వహించిన మున్నూరు కాపు సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ, వారికి తగిన రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం



ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పొరేషన్ ద్వారా విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని కోరారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని, పార్టీలు, వ్యక్తిగత విభేదాలకు అతీతంగా సమాజ అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జనగణన సర్వే లో మున్నూరు కాపుల సంఖ్యను తక్కువ చూపెట్టారని రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, పట్టణ, గ్రామ స్థాయిలో ప్రత్యేక సర్వే నిర్వహించి మున్నూరు కాపుల సంఖ్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పటేల్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో మున్నూరు కాపుల కోసం ఆత్మగౌరవ భవనాలు నిర్మించాలని, హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మేయర్ ధరణి మధుకర్, రాష్ట్ర కార్యదర్శి, ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి గాదె సత్యం, జిల్లా ఇన్‌చార్జి ఇందురి తిరుపతి, జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబులపు శ్రీనివాస్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల నరేష్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సొత్తు మల్లేశ్, రాష్ట్ర కార్యనిర్వాహక తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ దాడిలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త మృతి



హైదరాబాద్ : వరంగల్ జిల్లాలో గత రాత్రి పత్తి కుమార్ అనే రౌడీషీటర్ చేసిన పెట్రోల్ దాడిలో తీవ్రంగా గాయపడ్డ కాంగ్రెస్ కార్యకర్త ఆడెపు మహేష్ ఎంజీఎం దవాఖానలో చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే..వరంగల్ నగరంలోని 14వ డివిజన్ ఎన్‌టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్, మాజీ డివిజన్ అధ్యక్షుడు అడుప మహేశ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పటించగా తీవ్ర కాలిన గాయాలయ్యాయి.మహేశ్ బైక్‌పై ఎస్ఆర్ నగర్ నుంచి కోటి లింగాలగుడి మీదుగా ఎన్‌టీఆర్ నగర్‌కు శనివారం రాత్రి 11.30 గంటలకు బయల్దేరాడు. కోటిలింగాల దేవాలయం సమీపంలోకి రాగా గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో అతడు అదే వాహనంపై ఎన్‌టీఆర్ నగర్‌కు చేరుకొని కేకలు వేశాడు. వెంటనే కాలనీ వాసులు వచ్చి కాపాడేందుకు ప్రయత్నించారు. తనను కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే పెట్రోల్ పోసి కాల్చారని చెప్పాడు. వెంటనే అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

## భూత్పూర్‌లోని పౌల్ట్రీఫారంపై ఈగల్ ఫోర్స్ దాడి.

హైదరాబాద్, జులై 19: మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లోని పౌల్ట్రీ ఫారంపై ఈగల్ ఫోర్స్, నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తయారు చేస్తున్న కిలోకు పైగా అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబంధించి మొత్తం 35 మందిని గుర్తించారు. వారిలో 12 మందిని అరెస్ట్ చేశారు. మరో 23 మంది పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌లో వారిపై క్రైమ్ నెం.20/2026 కేసు నమోదు చేశారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు మలేలా జయప్రకాశ్ గౌడ్‌ను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. 2025లో ఇదే కేసులో అతడు అరెస్టయ్యాడు. ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించారు. అనంతరం బెయిల్‌పై విడుదలై.. మళ్లీ డ్రగ్స్ తయారు చేయడం ప్రారంభించినట్లు ఈగల్ ఫోర్స్ గుర్తించింది. అలాగే ఇదే కేసులో కృష్ణయ్య గౌడ్ కీలక నిందితుడుగా ఉన్నారని తెలిపింది. అతడు కూడా పరారీలో ఉన్నాడని పేర్కొంది. అతడు పలుమార్లు ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాడని వెల్లడించింది.తాటి కల్లులో కల్తీ కోసం ఈ అల్ప్రాజోలం తయారు చేస్తున్నట్లు ఈ దర్యాప్తులో నిందితులు వెల్లడించారని ఈగల ఫోర్స్ తెలిపింది. పౌల్ట్రీ పారంలో ఈ అల్ప్రాజోలం తయారీ యూనిట్‌ను ధ్వంసం చేసింది. ఇక పరారీలో ఉన్న వారిలో రసాయనాల సరఫరాదారులు, వ్యాపారులు కూడా ఉన్నట్లు గుర్తించింది. జీడిమెట్ల, ప్రశాంత్‌నగర్, ఫతేనగర్, బాలానగర్ ప్రాంతాల నుంచి ఈ రసాయనాల సరఫరా చేసినట్లు కనుగొంది. డ్రగ్స్ తయారీకి అవసరమైన రసాయనాలు సరఫరా చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ ఫోర్స్ వివరించింది.

## తరగతుల వారిగా ట్యూషన్ ఫీజు వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాలి

హైదరాబాద్ :రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసే పనిలో ఉంది. ఈ నేపథ్యంలో పాంశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఒక ఆదేశం జారీ చేశారు. దీని ప్రకారం పాఠశాలలు ప్రస్తుత విద్యా సంవత్సరానికి (2026-27) సంబంధించిన తరగతుల వారీగా వసూలు చేసే ట్యూషన్ ఫీజు వివరాలను తమ నోటీసు బోర్డులు, వెబ్‌సైట్‌లలో తప్పనిసరిగా ప్రదర్శించాలి. అలాగే 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన వార్షిక పరిపాలనా నివేదికలు చార్టర్డ్ అకౌంటెంట్ ధృవీకరించిన ఆడిట్ నివేదికలను, ఈ నెల 30వ తేదీలోపు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు.సమర్పించకపోతే షోకాజ్ నోటీసులు :



ఉమ్మడి రాష్ట్రంలో 1994 జనవరి 1న జారీ చేసిన జీవో నం.1 ప్రకారం పాఠశా లలు ఏటా విద్యాశాఖకు ఆడిట్ నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. అయితే ఇన్ని సంవత్సరాలు విద్యాశాఖ వాటిని అడగలేదు. అలాగే పాఠశాలలు కూడా సమర్పించలేదు. ఇప్పుడు వాటిని సమర్పించాలంటూ అధికారిక ఆదేశాలు జారీ కావడం గమనార్హం. గడువులోగా నివేదికలు సమర్పించకపోతే సంబంధిత పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, చర్యలు తీసుకోవాలని నవీన్ నికోలస్ ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులకు స్పష్టం చేశారు.ఇప్పుడే ఎందుకు? : రాష్ట్రవ్యాప్తంగా 12,000 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో చాలా పాఠశాలలు ఏటా ఇష్టానుసారంగా ఫీజులను పెంచుతున్నాయని, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఈ ఫీజులను నియంత్రించేందుకు చట్టం తీసుకురావాలని ప్రభుత్వం రెండేళ్ల క్రితమే నిర్ణయించింది. రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపును ప్రతిపాదిస్తూ ఏడాదిన్నర క్రితమే ముసాయిదా బిల్లును సిద్ధం చేశారు. ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించేందుకు ఈ ముసాయిదాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఫిబ్రవరిలో ఆదేశించారు. కానీ అది ఇంకా కార్యరూపం దాల్చలేదు.2027-28 నాటికి ఫీజు నియంత్రణ చట్టం : ఇటీవల ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్ అధికారులతో ఫీజు నియంత్రణపై చర్చించి ప్రస్తుత ఫీజు వివరాలతోపాటు ఇతర సంబంధిత సమాచారాన్ని సేకరించాలని ఆదేశించినట్లు సమాచారం. అదేవిధంగా తరగతుల వారీగా ఫీజు వివరాలను ప్రదర్శించాలని ఆడిట్ నివేదికలను సమర్పించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ముసాయిదా బిల్లుపై ప్రజల అభిప్రాయాలను సేకరించి మంత్రివర్గంలో చర్చించిన తర్వాత ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## జగన్ క్రెడిట్ చోరీగా మిగిలిపోతారు.. మంత్రి కొండపల్లి సెటైర్లు



**విజయనగరం, జులై 19 :** ప్రపంచంలోనే అత్యాద్భుత విమానాశ్రయాల్లో భోగాపురం ఒకటని ఆంధ్రప్రదేశ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసవ్యాఖ్యానించారు. ఎర్ర బస్సు కూడా లేని భోగాపురానికి ఎయిర్ బస్సు ఎందుకని జగన్ రెడ్డి ప్రశ్నించారని ధ్వజమెత్తారు. ఆయన క్రెడిట్ చోరీగా మిగిలిపోతారని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజయనగరం జిల్లా పర్యటన ఖరారు నేపథ్యంలో ఆయా ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రాంగణాన్ని మంత్రి కొండపల్లి, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు, ఎమ్మెల్యే నాగమాధవి, జిల్లా కలెక్టర్ రాంసుం దరరెడ్డి, జిల్లా ఎస్పీ దామోదర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లా డారు. భోగాపురం విమానాశ్రయా నిర్మాణ ఖ్యాతి మోదీ, చంద్రబాబు, అశోక్ గజపతి రాజు, రామ్మోహన్ నాయుడుకి దక్కుతుందని తెలిపారు. ఇప్పటికే విశాఖపట్నం, విజయ నగరం, శ్రీకాకుళంలో జాతీయ రహదారులు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రగతికి మూలకారకులైన మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఆర్థిక ప్రణాళికతోనే "సిరి" సంపదలు - మదుపర్ల సందేహాలు నివృత్తి


**తిరుపతి:** తిరుపతిలో జరిగిన సిరి మదుపరుల అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. నగరంలోని ఓ హోటల్లో ఈనాడు సిరి ఇన్వెస్టర్స్ క్లబ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్ సంయుక్తంగా సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి నగరవాసులు భారీగా తరలివచ్చారు. ఈ సదస్సుకు హాజరైన ఆర్థిక నిపుణులు ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో పెట్టుబడి అవకాశాలు, క్రమానుగత పెట్టుబడుల ద్వారా ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడం, మ్యూచువల్ ఫండ్ల సాయంతో ఆర్థికంగా స్థిరత్వం సాధించడంపై నగరవాసులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రణాళికలను ఏ విధంగా రచించుకోవాలనే దానిపై పలు సూచనలు చేశారు. పెట్టుబడి అవకాశాలు, మ్యూచువల్ ఫండ్స్‌పై తమకున్న పలు అనుమానాలను నగరవాసులు ఈ సదస్సు ద్వారా నివృత్తి చేసుకున్నారుమదుపర్ల సందేశాలు నివృత్తి: ఏఎంఎఫ్ఐ సర్టిఫైడ్ డిస్ట్రిబ్యూటర్లు శ్రీకాంత్‌రెడ్డి, సురేష్ రాయల్‌తో రాజేంద్ర ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు.



పెట్టుబడులు మధ్యలో ఉపసంహరించుకోవడం వల్ల కాంపౌండింగ్ వెసులుబాటు లేకుండా పోతుందని, తద్వారా నష్టపోతున్న విధానాన్ని వివరించారు. సెబీ పర్యవేక్షణలోని పెట్టుబడుల భద్రత, అసెట్ అలకేషన్ తదితర అంశాల గురించి విశ్లేషిస్తూ పలువురు మదుపర్ల సందేహాలను నివృత్తి చేశారు. 68 శాతం పెరుగుదల: తిరుపతిలో ప్రతినెలా మదుపర్లు రూ.55 కోట్లు మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడిగా పెడుతున్నారని ఆదిత్యబిర్లా సన్‌లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ డిస్ట్రిబ్యూషన్ డెవలప్‌మెంట్ హెడ్ సిద్ధార్థ దమానీ తెలిపారు. ప్రస్తుతం ఇక్కడి నుంచి రూ.7,050 కోట్ల పెట్టుబడులు వివిధ ఫండ్‌లలో కొనసాగుతున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో తిరుపతి 5వ స్థానంలో ఉందన్నారు. గతేడాది కంటే 68 శాతం పెట్టుబడుల వాటా పెరిగినట్లు ఆయన ప్రకటించారు. దేశీయ మార్కెట్ పురోగమిస్తున్నందున మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడులు స్థిరంగా వృద్ధి చెందుతాయని చెప్పారు. "వివిధ వయసుల వారు ఆర్థికంగా స్థిరపడటానికి ఏయే పద్ధతుల్లో పెట్టుబడులు పెట్టాలనే అంశంపై సదస్సులో కూలంకషంగా చర్చించాం. లాంగ్ టర్మ్, మీడియం టర్మ్, షార్ట్ టర్మ్ లక్ష్యాలను ఎలా నిర్దేశించుకోవాలి? వాటి సాధనకు మ్యూచువల్ ఫండ్లు ఏ విధంగా ఉపయోగపడతాయనే విషయాలపై తిరుపతి వాసులకు పూర్తి అవగాహన కల్పించాం. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి అనూహ్య స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో హాజరైన వారికి ఉన్న ఆర్థికపరమైన సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు" – సురేష్ రాయల్, మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్15 ఏళ్ల కిందట ఓ సినిమాని రూ.20 టిక్కెట్‌తో బాల్కనీలో కూర్చొని చూసేవాళ్లం. కానీ ఇప్పుడు అదే సినిమా మళ్లీ విడుదలైతే రూ.300 పెట్టి చూడాల్సి వస్తోందని ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్, డిస్ట్రిబ్యూషన్ డెవలప్‌మెంట్ జోనల్ మేనేజర్ రాజేంద్ర అన్నారు. డబ్బుకు కొనుగోలుశక్తి తగ్గిపోయినందున ఎక్కువ డబ్బుపెట్టి సేవలు పొందాల్సి వస్తోందన్నారు. మన కొనుగోలుశక్తి పెంచుకోవడానికి పెట్టుబడులే శరణ్యమని తెలిపారు. మన డబ్బు మన కోసం పనిచేస్తేనే ఎదుగుదల సాధ్యమని మదుపర్లకు వివరించారు. 20 ఏళ్లలో అవసరాలు, ఖర్చులను దృష్టిలో ఉంచుకుని క్రమబద్ధమైన పెట్టుబడులు దీర్ఘకాలం పెట్టినప్పుడే లక్ష్యాన్ని అందుకోగలమని రాజేంద్ర వివరించారు.

# మళ్లీ 'కరోనా' కలకలం పెరుగుతోన్న కేసులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు జాగ్రత్త పడాల్సిందే

కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది. ఏపీ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో కేసుల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కరోనా లక్షణాలతో ఏపీలో నలుగురు మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. వారంతా దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో మధుమేహం, దీర్ఘకాలంగా స్టెరాయిడ్లు తీసుకుంటున్న వారు, క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటున్న రోగులు, ఆస్తమా, సీవోపీడీ వంటి వాటితో బాధపడుతున్న వారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు, వృద్ధులు, గర్భిణుల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం కనిపిస్తున్న వైరస్ వేరియంట్‌ను గుర్తించేందుకు శాంపిళ్లను పుణె ల్యాబ్‌కు పంపారు. అయితే దీని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. కరోనా ఎండెమిక్ స్థాయిలో ఉండటం వల్ల వ్యాప్తి కూడా తక్కువగా ఉంటుందన్నారు. అప్రమత్తత అవసరం : 'తాజాగా రాష్ట్రాల్లో కరోనా కేసులు నెమ్మదిగా పెరుగుతున్నాయి. కానీ తెలంగాణలో మాత్రం ఇప్పటి వరకు



ఎలాంటి కేసు నమోదు కాలేదు. గాంధీలో భారీ సంఖ్యలో రోగులకు చికిత్స చేసిన అపార అనుభవం ఉంది. ఒకవేళ కేసులు పెరిగితే ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిపై కరోనా ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఇలాంటి వారు గుంపుల్లోకి వెళితే మాస్క్ ధరించడం తప్పనిసరి' అని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు తెలిపారు. 'చేతి శుభ్రత పాటించాలి. ఎక్కువ మంది గుమిగూడే చోటుకు వెళ్లకూడదు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. ఏడాదికి ఒకసారి ఫ్లూ, న్యూమోకోకల్ వ్యాక్సిన్లు తీసుకోవాలి. ఇక చిన్న పిల్లలు, వృద్ధులు తప్పకుండా ఈ టీకాలు తీసుకోవడం ద్వారా కరోనా నుంచి రక్షణ ఉంటుంద'ని జాగ్రత్తలు సూచించారు. మరిన్ని జాగ్రత్తలు :రోజూ కనీసం 45 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. సరైన నిద్ర, నీళ్లు తాగడం, ఒత్తిడి తగ్గించుకోవడం, సమతుల ఆహారంతో వ్యాధి నిరోధక శక్తి తగ్గకుండా చూసుకోవాలి. తీవ్రమైన జ్వరం, నొప్పులు, కడుపులో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరంలో ఆక్సిజన్ శాతం తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రిలో చేర్పించాలి. ఆర్ఎఫ్.5 వేరియంట్‌తో కొత్త కేసులు : ఏపీలో జూన్ 26 నుంచి జులై 16 వరకు నాలుగు జిల్లాల్లో 12 కొవిడ్? కేసులు నమోదైనట్లు ఆ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. వేర్వేరు ప్రాంతాల్లో కొవిడ్? కేసులు వెలుగు చూశాయని, ఒకే చోట గుంపుగా బయటపడలేదని స్పష్టం చేసింది. జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పుణె ల్యాబ్‌కు నమూనాలు పంపించగా, వాటిలో నాలుగింటి ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. దానిలో ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 వేరియంట్‌ను గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. సింగపూర్, ఆగ్నేయాసియా దేశాల్లో ఈ ఆర్ఎఫ్.5 కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి, జులై 19:** బల్లగరువు పర్యటనలో ఇచ్చిన హామీని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. ఇటీవల బల్లగరువు పర్యటన సందర్భంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకొచ్చారు. ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామంలో సుమారు కోటి రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను పూర్తి చేయించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, తాగునీటి వసతులు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను పూర్తి చేయించారు. గ్రామంలోని చిన్నారులు, మహిళల విజ్ఞప్తి మేరకు రూ.55 లక్షల వ్యయంతో మూడు కొత్త అంగన్వాడీ భవనాలను నిర్మించారు. అలాగే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా బోరు ఏర్పాటు చేసి, నీటి సరఫరా కోసం పైప్‌లైన్లను నిర్మించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యాలు కూడా మెరుగుపడ్డాయి. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబంపై భూ ఆక్రమణ కేసు


**శ్రీకాకుళం, జులై 19:** వైసీపీ నేత, ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంతోపాటు ఆయన కుటుంబ సభ్యులపై శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు నమోదు చేశారు. సీతారాం, ఆయన సతీమణి వాణితోపాటు వారి కుమారుడు చిరంజీవి నాగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. చాపురంలోని సత్యసాయినగ ర్‌లో రూ. 4 కోట్ల విలువైన భూమిని సీతారాం కుటుంబం నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయిం చుకుందంటూ జులై 15వ తేదీన పోలీసులకు ఫిర్యాదు అందింది. బాధితుడి ఫిర్యాదు ఆధార ంగా వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని పోలీ సులు అరెస్ట్ చేశారు. ఈ ప్రాంతంలో గతంలో సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన అరుణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఆ కుటుంబం రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమి యజమాని గోవింరాజులు. అతడి పేరిట 900 గజాల



స్థలం ఉంది. ఆయన బతికి ఉండగానే.. మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి.. ఆమదాలవలసలో భూమిని తమ్మినేని సీతారాం కుటుంబం రిజిస్ట్రేషన్ చేయించుకుంది. ఈ నేపథ్యంలో గోవిందరాజులు అల్లుడు కనకలిం గేశ్వరరావు పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా తమ్మినేని సీతారాం ఫ్యామిలీపై కేసు నమోదు చేశారు.

# పోలవరం ప్రాజెక్టు పూర్తికి - 43 అంశాలతో చెక్ లిస్ట్

**పోలవరం:** పోలవరం ప్రాజెక్టును 2027 మార్చికి పూర్తిచేసే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికారులు సూక్ష్మస్థాయి ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మొత్తం 43 అంశాలను గుర్తించారు. వీటి పూర్తికి ఇంకా 8 నెలలే గడువుంది. వీటిలో ప్రధాన డ్యాం గ్యాప్ 1, గ్యాప్ 2 పూర్తిచేయడంలో ఇంకా వివిధ దశలు ఉన్నాయి. డిజైన్లు, అవసరమైన మెటీరియల్ సమీకరణ, స్పిల్ వే సుందరీకరణ, ఎడమ, కుడి కాలువలతో అనుసంధాన పనులు, పోలవరం స్పిల్ వేకు సమాంతరంగా ఎడమ, కుడి గట్టులను కలిపేలా ఐకానిక్ వంతెన, కేబుల్ వంతెన నిర్మించాలి. దీంతోపాటు కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు, ఆ రెండు కాలువల్లో మిగిలి ఉన్న పనులు సహా మొత్తం 43 అంశాలను సూక్ష్మ ప్రణాళికలో పొందుపరిచారు. ప్రధాన డ్యాంలో డిజైన్ల పెండింగ్ అంశాల నుంచి అన్నింటికీ స్థానం కల్పించారు. ఇందులో ప్రధాన డ్యాంతో పాటు అనుబంధ పనుల ప్రణాళిక ఈ విధంగా ఉంది. వీటిలో గ్యాప్ 1, గ్యాప్ 2 డ్యాంల నిర్మాణం పూర్తిచేయడమే అన్నింటికన్నా ముఖ్యమైన లక్ష్యంగా



పెట్టుకున్నారు. గ్యాప్ 2 డ్యాంలో కుడి డ్యాం అబెట్‌మెంట్ పనులకు డిజైన్లు సమర్పించారు. జులై నెలాఖరుకు వీటికి అనుమతులు వస్తాయని భావిస్తున్నారు. ఇదే డ్యాంకు సంబంధించి ప్రస్తుతం ०23.32 మీటర్ల స్థాయి వరకే అనుమతులు లభించాయి. ఆపైన ०53.32 మీటర్ల వరకు డిజైన్లను కేంద్ర జలసంఘానికి సమర్పించారు. ఈ నెలలో వీటి అనుమతులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు గ్యాప్ 2 ప్రధాన డ్యాంలో 80 మీటర్ల చైనేజి నుంచి 1450 మీటర్ల చైనేజి వరకు పనుల తీరుపై అధికారులు సంతృప్తిగా ఉన్నారు. ప్రస్తుతం ०17 మీటర్ల స్థాయి నుంచి ०23.32 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జులై నెలాఖరుకు గ్యాప్ 2 డ్యాం మొత్తం ఈ స్థాయికి తీసుకొచ్చి ०53.32 మీటర్ల ఎత్తుకు పనులు మొదలు పెట్టాలి. ०23 మీటర్ల స్థాయికి పనులు పూర్తయితే గోదావరి సీపేజీ నీటి నుంచి కూడా పనులకు ఇబ్బంది లేకుండా మిగిలిన పై భాగం సులభంగా చేసుకోవచ్చనేది ఉద్దేశం. గ్యాప్ 1 డ్యాం నిర్మాణం ०33 మీటర్ల వరకు పూర్తయింది. ఆ పై నుంచి ०53.32 మీటర్ల వరకు పనులు చేపట్టారు. ఇది 2027 మార్చి నాటికి పూర్తిచేయాలనేది లక్ష్యం. మరోవైపు ప్రధాన డ్యాం గ్యాప్ 1, 2 పూర్తిచేసేందుకు ఇంకా మెటీరియల్ అవసరం. అంటే 8.75 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి మొత్తమ్మీద అవసరం అనుకుంటే ఇప్పటివరకు 2.66 లక్షల క్యూబిక్ మీటర్లు వినియోగించారు. 2.54 లక్షల క్యూబిక్ మీటర్లు డ్యాం వద్ద సిద్ధంగా ఉంది. కావాల్సిన మట్టిలో జులై నెలాఖరుకు మరో 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి సమీకరిస్తారు. 2027 జనవరి నాటికి 2.05 లక్షల క్యూబిక్ మీటర్లు సిద్ధం చేయనున్నారు. 49.20 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం. ఇప్పటివరకు 8.70 లక్షల క్యూబిక్ మీటర్లు వినియోగించారు. 13.10 లక్షల క్యూబిక్ మీటర్లు డ్యాం క్షేత్రం వద్ద సిద్ధంగా ఉంది. 2026 డిసెంబర్ నాటికి దశలవారీగా మిగిలిన రాయి కూడా సమీకరిస్తారు. గేట్ల ఆపరేషన్ షెడ్యూల్ : పోలవరం ప్రాజెక్టు ప్రారంభించే సమయానికి గేట్ల ఆపరేషన్ షెడ్యూల్ సిద్ధంగా ఉంచుకోవాలి. ఐఐటీ రూర్కీ నిపుణులు ఈ ప్రణాళికను ప్రిపేర్ చేస్తున్నారు. 2026 డిసెంబర్‌కు సిద్ధం చేయాలనేది లక్ష్యం. మరోవైపు గ్యాంట్రీ, గేట్లకు సంబంధించి పెండింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ సంవత్సరం చివరికి పూర్తిచేస్తారు. గేట్ల నిర్వహణకు స్కాడా వ్యవస్థతో పాటు కంట్రోల్ రూం ఏర్పాటు పనులూ సాగుతున్నాయి. అప్రోచ్ ఛానల్, స్పిల్ ఛానల్ పెండింగ్ పనులతో పాటు పైడిపాక కొండవద్ద గ్యాప్‌ను పూడ్చేయాలని భావిస్తున్నారు. ఈ అంశం పోలవరం ప్రాజెక్టు అథారిటీ పరిశీలనలో ఉంది.

# రాయలసీమకు అసలైన ముద్దుబిడ్డ ఎన్టీ రామారావు

**కర్నూలు, జులై 19:** రాయలసీమ ఉద్యమం చచ్చేది కాదని.. రోజురోజుకూ బలపడుతూనే ఉంటుందని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా తాను సిద్ధమని అన్నారు. నేడు రాయలసీమ ముద్దుబిడ్డపై పోటీ జరుగుతోందని తెలిపారు. రాయలసీమకు అసలైన ముద్దుబిడ్డ ఎన్టీ రామారావు అని ఆయన గుర్తు చేశారు. ఆదివారం కర్నూలులోని టీజీవీ కళాక్షేత్రంలో స్థానిక ప్రముఖ రచయిత పత్తి ఓబులయ్య రచించిన 'సీమ రైతు కన్నీటి వేత' పుస్తకాన్ని మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్‌తో



కలిసి బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతంలోని సంస్కృతిని కొందరు పాడు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమం ఆగదన్నారు. రాయలసీమలో పుట్టడం తన అదృష్టమని చెప్పారు. రాయలసీమలో చారిత్రాత్మక నేపథ్యం ఉన్న చాలా గ్రామాల పేర్లు మారాయని పేర్కొన్నారు. వాటి పేర్ల మార్చాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాయల సీమలో అపారమైన సహజ సంపద, విలువైన ఖనిజాలతోపాటు పవిత్రమైన నదులు కూడా ఉన్నాయని వివరించారు. రాయలసీమకు అన్యాయం జరిగినప్పుడు తాను, టీజీ వెంకటేశ్ గళాన్ని వినిపిస్తామని అన్నారు. ఆసియాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం రాయలసీమ అని వివరించారు. రాయలసీమ అనేది సెంటిమెంటల్ ఇష్యూ అని తెలిపారు. ఏదో ఓ రోజు రాయలసీమ డిమాండ్ పెరుగుతుందని జోస్యం చెప్పారు. టీజీ వెంకటేష్ తాను ఒకే వేదికపైకి రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. తాము రాయలసీమ నినాదం చేస్తున్నామని.. ఇది ఎంతవరకు వెళ్తుందో తెలియదని అన్నారు. రాయలసీమపై ప్రేమ అభిమానాన్ని ఇద్దరం ప్రజల్లోకి తీసుకెళ్లామని బైరెడ్డి రాజశేఖరరెడ్డి వివరించారు.

## అయోధ్య -- కాశీ దివ్య దర్శన యాత్ర తొలి విడతను ప్రారంభించాం

**అనకాపల్లి జిల్లా, జులై 19 :** అయోధ్య -- కాశీ దివ్య దర్శన యాత్ర తొలి విడతను ప్రారంభించామని అనకాపల్లి జిల్లా ఎంపీ సీఎం రమేశ్ (వ్యాఖ్యానించారు. అనకాపల్లి పార్లమెంట్ నుంచి సుమారు 1600 మందిని దివ్యదర్శన యాత్రకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఒక నియోజకవర్గం నుంచి దివ్య దర్శన యాత్రకు తీసుకెళ్లడం ఇదే మొదటిసారని వెల్లడించారు. తనకు ఈ అవకాశం దక్కడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులతో దివ్య దర్శన యాత్రకు తీసుకెళ్తున్నామని వివరించారు. భక్తులకు ఉచిత ప్రయాణంతో పాటు వసతి, దర్శనం కల్పిస్తున్నామని ఎంపీ రమేశ్ తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ నుంచి భవిష్యత్తులో మరెన్నో దివ్య దర్శన యాత్రలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహాయం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో ఏపీ అభివృద్ధి బాటలో ముందుకెళ్తుందని చెప్పారు. అనకాపల్లి జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనేక పరిశ్రమలు అనకాపల్లికి వస్తున్నాయని ఎంపీ రమేశ్ పేర్కొన్నారు.

# ‘అయోధ్య ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలి’



**అయోధ్య:** రామమందిరానికి భక్తులు సమర్పించిన విరాళాల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి సంయుక్తంగా లేఖ రాశారు. శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై స్వతంత్ర, సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. నగదు, బంగారం, వెండితో సహా భక్తులు సమర్పించిన అన్ని కానుకల నిర్వహణను పరిశీలించాలని, విచారణ నివేదికతో పాటు ట్రస్ట్ ఖాతాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఆదివారం విడుదల చేసిన లేఖలో, రామమందిరానికి విశ్వాసంతో విరాళాలు సమర్పించిన లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఈ ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. భక్తుల కష్టార్జిత సంపాదనతో ఇచ్చిన కానుకలను ఎలా వినియోగించారో తెలుసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని గుర్తు చేశారు.‘ప్రధాని మౌనం సమంజసం కాదు’ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటివరకు స్పందించకపోవడాన్ని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. ఇంత తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పుడు మౌనం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. జవాబుదారీతనం నిర్ధారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని లేఖలో పేర్కొన్నారు. అలాగే శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆర్థిక లావాదేవీలపై తక్షణమే స్వతంత్ర విచారణ జరిపించాలని రాహుల్?, ఖర్గే కోరారు. నగదు, బంగారం, వెండి రూపంలో వచ్చిన విరాళాల నిర్వహణ తో పాటు ట్రస్ట్ నిర్వహించిన అన్ని ఆర్థిక లావాదేవీలను సమగ్రం గా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా విచారణ పూర్తైన అనంతరం నివేదికను, ట్రస్ట్‌కు సంబంధించిన ఖాతాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. దీనివల్ల భక్తుల్లో నెలకొన్న అనుమానాలు తొలగుతాయని అభిప్రాయపడ్డారు. రామమందిర విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలు జూన్ తొలి వారంలో వెలుగులోకి వచ్చినట్లు కాంగ్రెస్ పేర్కొంది. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు, ట్రస్ట్‌కు చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు రాజీనామా చేసినట్లు లేఖలో ప్రస్తావించింది. ట్రస్ట్ ఫిర్యాదు మేరకు జూన్ 25న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని పేర్కొన్నారు. ట్రస్ట్ ఏర్పాటుపై వ్యాఖ్యలును ప్రీంకోర్టు ఆదేశాల మేరకు రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాటు విషయాన్ని పార్లమెంట్‌లో ప్రధాని ప్రకటించినప్పటికీ, ట్రస్ట్ సభ్యులను కేంద్ర ప్రభుత్వమే నియమించిందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ట్రస్ట్ సభ్యుల్లో పలువురికి ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, అనుబంధ సంస్థలతో సంబంధాలు ఉన్నాయని తమ లేఖలో పేర్కొన్నారు. ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి కూడా ప్రభుత్వానికి సన్నిహితుడేనని ఆరోపించారు. హోదా, పలుకుబడితో సంబంధం లేకుండా తప్పు చేసిన వారందరినీ జవాబుదారీగా నిలబెట్టాలని రాహుల్ గాంధీ, ఖర్గే డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎంత పారదర్శకంగా, ఎంత వేగంగా స్పందిస్తుందనే దానిపైనే ప్రభుత్వం, ట్రస్ట్ విశ్వసనీయత ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. “భారత ప్రజలు గమనిస్తున్నారు” అంటూ తమ లేఖను ముగించారు. సీసీ టీవీలో దాదాపు 70 అనుమానాస్పద సంఘటనలుఇదిలా ఉండగా రామ మందిర విరాళాల దొంగతనం కేసును విచారిస్తు న్న ప్రత్యేక దర్యాప్తు బృందం, ఏప్రిల్? 27 నుంచి జూన్? 5 మధ్య సీసీటీవీలో దాదాపు 70 అనుమానాస్పద సంఘటనలు ప్రాథమికంగా నమోదయ్యాయని, సీసీటీవి ఫుటేజీలో లెక్కింపు సిబ్బంది కట్టల కొద్దీ నగదును దాచి పెడుతూ కనిపించారని పేర్కొంది. ప్రాథమిక నివేదిక లోపాలను ఎత్తి చూపుతూ, ఎంట్రీ, ఎగ్జిట్? ద్వారాల వద్ద తనిఖీ చేయకపోవడం, వ్యక్తిగత వస్తువులపై నియంత్రణ లేకపోవడం, పలు విరాళాల పెట్టెల నుంచి నగదును కలిపి లెక్కించడం వంటి కారణాల వల్ల ఈ నేరం జరగడానికి ఆస్కారం కలిగిందని పేర్కొంది. విచారణకు ముందు కొంతమంది ఉద్యోగుల నుంచి సుమారు రూ.78.94 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. 2026 జూన్? 4న కౌటింగ్? రూమ్?కు అనుబంధంగా ఉన్న బాత్రూమ్ నుంచి అదనంగా రూ.2.25 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కనిపించకుండా పోయిన వెండి ఇటుకలు లేదా ఇతర విలువైన కానుకల గురించి సోషల్? మీడియాలో వస్తున్న వాదనలను సమర్థించేందుకు ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లభించలేదని కూడా ఆ నివేదికలో పేర్కొన్నారు.

# అఖిలపక్ష భేటీలో డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు లభించిందన్న వార్తలు బూటకం



**ఢిల్లీ, జులై 19:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో (ఆదివారం) కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ రాజకీయ ఉత్కంఠకు, వివాదాలకు దారితీసింది. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు అఖిలపక్ష సమావేశంలో మద్దతు లభించిందంటూ వస్తున్న వార్తలను కాంగ్రెస్ సీనియర్ నేత, పార్టీ కమ్యూనికేషన్ల ఇన్‌ఛార్జ్, జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ తీవ్రంగా ఖండించారు. అవన్నీ ‘పూర్తిగా అబద్ధం, ఫేక్ న్యూస్’ అని ఆయన కొట్టిపారేశారు.తప్పుడు వార్తలపై జైరాం రమేశ్ ఆగ్రహంఅఖిలపక్ష సమావేశంలో డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు లభించినట్లు కొన్ని టీవీ ఛానెళ్లు ప్రసారం చేస్తున్న వార్తలు కావాలని సృష్టించినవని జైరాం రమేష్ ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ‘కొన్ని టీవీ ఛానెళ్లు డీలిమిటేషన్ బిల్లుకు అఖిలపక్ష సమావేశంలో మద్దతు లభించిందంటూ వార్తలను ఫ్లాష్ చేస్తున్నాయి. ఇది పూర్తిగా ఫేక్ న్యూస్’ అని ఆయన స్పష్టం చేశారు. ఓఅఖిలపక్ష సమావేశంలో విపక్షాల నిరసన.. వాకౌట్! (జులై 20) ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు, ప్రభుత్వ ఎజెండాపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ అఖిలపక్ష సమావేశాన్ని ఇవాళ ఢిల్లీలో ఏర్పాటు చేసింది. అయితే, సమావేశం ప్రారంభంలోనే తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ‘నేషనల్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా’ ని ఈ సమావేశానికి ఆహ్వానించడంపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నిర్ణయానికి నిరసనగా విపక్షాలన్నీ సమావేశం నుంచి వాకౌట్ చేశాయి. అయితే, కొన్ని నిమిషాల నిరసన అనంతరం విపక్ష నేతలు మళ్లీ చర్చల్లో పాల్గొనేందుకు లోపలికి వచ్చారు. ఈ విషయమై జైరాం రమేశ్ మాట్లాడుతూ... లోక్‌సభ స్పీకర్ వద్ద అనర్హత నిర్ణయం పెండింగ్‌లో ఉన్న 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ‘రెబల్’ ఎంపీలకు ఈ ఒక ‘పార్కింగ్ ప్లేస్’ లాంటిదని, అలాంటి పార్టీని మోదీ ప్రభుత్వం ఆహ్వానించడాన్ని నిరసిస్తూనే తాము వాకౌట్ చేశామని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుండగా.. పేపర్ లీకేజీలు, నిరుద్యోగం, ఇతర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి.

# నదుల అనుసంధానంపై పార్లమెంట్‌లో చర్చించాలి



**ఢిల్లీ, జులై 19 :** దేశంలో నదుల అనుసంధాన ంపై మొదటి నుంచి సీఎం చంద్రబాబు మాట్లా డుతున్నారని తెలుగుదేశం పార్టీ లోక్‌సభా పక్ష నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు వ్యాఖ్యానించారు. (ఆదివారం) కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడారు. ప్రస్తు తం ఉన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పార్లమెంట్‌లో నదుల అనుసంధానంపై చర్చ జరగాలని సూచించారు. అన్ని పార్టీలు నదుల అనుసంధానంపై చర్చలో పాల్గొనాలని అన్నారు. గోదావరి, పెన్నా నదులను అనుసంధానించాలని తెలిపారు. ఆక్వా రైతుల ఫీడ్ ధరలు తగ్గించాలని చెప్పారు. పడిపోయిన పొగాకు ధరల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పొగాకు రైతుల సమస్యలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని తెలిపారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌పై పార్లమెంట్‌లో చర్చించాలని చెప్పుకొచ్చారు. వాటిపై కొత్తగా చట్టాలు తీసుకురావాలి..సోషల్ మీడియాలో వ్యక్తిగత హననంపై పార్లమెంటులో స్వల్ప కాలిక చర్చ జరగాలని లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. రాజకీయ నేతలు, సెలబ్రిటీలే కాకుండా సామాన్య ప్రజలు కూడా వ్యక్తిగత హననానికి గురవుతున్నారని చెప్పారు. ఈ విషయంపైన కొత్తగా చట్టాలు తీసుకురావాలని సూచించారు. వీటిపైన పార్లమెంట్‌లో చర్చించాలని అన్నారు.

# నిరాహార దీక్ష ఎంత కష్టమో ఇప్పుడు నాకు తెలుస్తోంది



సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షను భగ్నం చేసి ఆసుపత్రికి తరలించిన నేపథ్యంలో ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు చేశారు. తాను నిరాహార దీక్ష చేపట్టి కేవలం ఒక్కరోజే గడిచిందని, కానీ రెండో రోజుకే అది ఎంత కష్టమో అర్థమవుతోందని అన్నారు. అందుకే వాంగ్‌చుక్‌కు, నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. ”నేను నిరాహార దీక్ష చేపట్టిన రెండో రోజుకే ఇది ఎంత కష్టమో అర్థమవుతోంది. సోనమ్? వాంగ్?చుక్?కు, ఇక్కడ నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులకు నేను సెల్యూట్? చేస్తున్నాను. సోమవారం జరగనున్న పాదయాత్ర కోసం నేను నా శక్తిని ఆదా చేసుకుంటున్నాను.”– అభిజీత్? దీప్కే, సీజేపీ వ్యవస్థాపకుడునిలకడగా వాంగ్‌చుక్ ఆరోగ్యం!ప్రస్తుతం సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌కు ఐవీ ఫ్లూయిడ్స్ (సెలైన్) ఎక్కిస్తున్నామని సీనియర్ వైద్యుడు సురంజిత్ ఛటర్జీ తెలిపారు. ఆయనకు పోషకాహారం అందించడం చాలా అవసరమని పేర్కొన్నారు. ఒక నిర్దిష్ట స్థాయి దాటిన తర్వాత రోగి పరిస్థితి విషమంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. “వాంగ్?చుక్? శరీర కణజాలాల్లో ఆమ్లాల శాతం పెరుగుతోంది. ఆయన డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నారని స్పష్టంగా తెలుస్తోంది. డీహైడ్రేషన్ వల్ల లాక్టిక్ యాసిడ్ ఉత్పత్తి, అసిడోసిస్ పెరుగుతాయి. ఇది కిడ్నీలపై నేరుగా ప్రభావం చూపుతుంది. అయితే ఆయన శరీరం ఈ పరిస్థితితో (కాంపేన్సేటెడ్) పోరాడుతోంది. ఒక వేళ ఈ పరిస్థితి ‘డీకాంపెన్సేటెడ్’ స్థితికి చేరుకుంటే, అది చాలా ప్రమాదకరంగా మారుతుంది. ఒక్కసారి డీకాంపెన్సేషన్ ప్రారంభమైతే, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత, స్పృహ కోల్పోవడం జరుగుతుంది. కొన్నిసార్లు కోమాలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంది. అలాగా కాలేయం, మూత్రపి ండాల పనితీరు దెబ్బతింటుంది. అందువల్ల ఆయనకు ఎలక్ట్రోలైట్స్ ఇవ్వడం అవసరం. ఈ పరిస్థితుల్లో చికిత్స చేయకపోతే, ఆ తర్వాత కోలుకోలేని నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుం ది. అందుకే ఐవీ ఫ్లూయిడ్స్? అందిస్తున్నాం. ఆ యనకు పోషకాహారం అందించడం చాలా అవసరం. ఒక నిర్దిష్ట స్థాయి దాటిన తర్వాత రోగి పరిస్థితి విషమంగా మారే ప్రమాదం ఉంది” అని సీనియర్ వైద్యులు సురంజిత్ ఛటర్జీ తెలి పారు.వారిపై నమ్మకం పోయింది: వాంగ్‌చుక్ భార్య”సఫ్దర్‌జంగ్ ప్రభుత్వ ఆసుపత్రిపై నాకు నమ్మకం పోయింది. ఆయనలో పొటాషియం స్థాయిలు 2.9కి పడిపోయాయి. ఇది ఆందోళనకరైన విషయమని, ప్రాణాపాయం ఉందని వైద్యులు మాకు చెప్పారు. కానీ హెల్త్? బులిటెన్?లో ఈ నంబర్? చెప్పకుండా, కేవలం పొటాషియం స్థాయిలు పడిపోయాయని మాత్రమే చెప్పారు. ఒక స్వతంత్ర ప్రయోగశాలలో జరిపిన పరీక్షలో ఆయనలోని పొటాషియం స్థాయిలు 3.5కు ఉన్నట్లు తేలింది. అత్యవసర విచారణ చేసి, సోనమ్ ఆరోగ్యం మరింత క్షీణించకముందే వేరే ఆసుపత్రికి తరలించేందుకు అనుమతి ఇవ్వాలని కోరాను” అని సోనమ్ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె అంగ్మో ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. నీట్? పేపర్ లీక్, సీబీఎస్ఈ వివాదం నేపథ్యంలో కాక్రోచ్? జనతాపార్టీ జంతర్? మంతర్? వద్ద నిరసనలు చేపట్టింది. వారికి మద్దతు ప్రకటించిన సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించింది. ఈ నేపథ్యంలో దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఆయనను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. వాంగ్‌చుక్‌ను పరీక్షించిన వైద్యులు ఆయన స్పృహలోనే ఉన్నారని, ఆరోగ్యం కూడా స్థిరంగానే ఉందని ఇంతకు ముందు ప్రకటించారు. అయితే ఆయనలో డీహైడ్రేషన్ (శరీరంలో నీటి శాతం తగ్గడం) సంకేతాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఎంత నచ్చజెప్పినప్పటికీ ఆయన నోటి ద్వారా లేదా నరాల ద్వారా ఐవీ ఫ్లూయిడ్స్‌ను తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించడంతో, ఫ్లూయిడ్స్ ఎక్కిస్తున్నట్లు తాజాగా ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు.. నలుగురి మృతి, ఐదుగురి గల్లంతు



**శ్రీనగర్:** జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరి, పూంచ్ జిల్లాల్లో వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. శనివారం సాయంత్రం నుంచి కురిసిన భారీ వర్షాలకు (ఆదివారం) వరదలు పోటెత్తాయి. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. మరో ఐదుగురు గల్లంతయ్యారు. మృతుల్లో భారీ వర్షాల కారణంగా పూంచ్ జిల్లాలో ఇల్లు కూలి ముగ్గురు మరణించగా.. రాజౌరిలో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, భారీ వర్షాలతో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు గల్లంతైన ఐదుగురి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. రాజౌరి జిల్లాలోని దర్హాలి, ఖండ్లీ, సుక్తోహ్, జమోలా నదులతో సహా అన్ని ప్రధాన నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వాటిలో చాలా వరకు ప్రమాదకర స్థాయికి చేరి అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ముఖ్యంగా రాజౌరి పట్టణాన్ని వరద నీరు ముంచెత్తింది. దర్హాలి నదికి వరద పోటెత్తగా బేలా కాలనీ సమీపంలోని రక్షణ గోడ కూలిపోయింది. దీంతో కొత్త బస్టాండ్ ఆవరణలోకి వరద నీరు దూసుకొచ్చి డజన్ల కొద్దీ వాహనాలు కొట్టుకుపోయాయి. అబ్దుల్లా వంతెన సమీపంలోని మురికివాడ కూడా తీవ్రంగా దెబ్బతింది. ఆ ప్రాంతంలోకి వరద నీరు ప్రవేశించడంతో 50కి పైగా కుటుంబాలను అధికారులు ఖాళీ చేయించారు. తారిఖ్ వంతెన సమీప ప్రాంతాన్నీ వరద నీరు ముంచెత్తింది. దీంతో పోలీసులు, అత్యవసర సిబ్బంది స్థానికులను నదీ తీర ప్రాంతానికి దూరంగా తరలించారు. అలాగే, నదీ తీరం, లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే ఇళ్లను ఖాళీ చేయాలని అధికారులు సూచించారు. కాగా, జమ్మూకాశ్మీర్ వ్యాప్తంగా జులై 23 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కుకొట్టుకుపోయాయి. అబ్దుల్లా వంతెన రుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. గత 24 గంటల్లో రియాసిలో అత్యధికంగా 106 మి.మీ. వర్షపాతం నమోదైంది. రాజౌరిలో 103 మి.మీ., ఉధంపూర్‌లో 101.6 మి.మీ., కత్రాలో 85 మి.మీ., పూంచ్‌లో 77 మి.మీ. బటోటేలో 57.5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

# పార్లమెంట్ అఖిలపక్ష భేటీలో హైడ్రామా.



**న్యూఢిల్లీ:** సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నా యి. ఈ నేపథ్యంలో (ఆదివారం) కేంద్ర ప్రభు త్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించిం ది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో హైడ్రామా చోటుచేసుకుం ది. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరిం చాలని కేంద్రం కోరింది. అయితే, ఈ సమావేశానికి తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) తిరుగుబాటు ఎంపీలకు ఆహ్వానం ఇవ్వడాన్ని ఆ పార్టీ నిరసించింది. దీంతో ఇండియా కూటమి పార్టీల నేతలు వాకౌట్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి టీఎంసీ తిరుగుబాటు ఎంపీలను ఆహ్వానించడాన్ని విపక్షాలు తీవ్రంగా తప్పుపట్టాయి. లోక్‌సభలో వారికి ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాటు చేయడం, స్పీకర్ వద్ద అనర్హత పిటిషన్లు ఇంకా పెండింగ్‌లో ఉండగానే వారికి గుర్తింపు కల్పించేలా వ్యవహరించడంపై మండిపడ్డాయి. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించాయి. ఈ సందర్భంగా శివసేన(యూబీటీ) తిరుగుబాటు ఎంపీల విలీన అంశాన్నీ విపక్షాల నేతలు ప్రస్తావించారు. వాకౌట్ అనంతరం కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ.. స్పీకర్ తీసుకున్న నిర్ణయాలకు నిరసనగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకగ్రీవంగా వాకౌట్ చేశాయని తెలిపారు. సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ కూడా టీఎంసీ తిరుగుబాటు ఎంపీలకు ఆహ్వానం ఇవ్వడాన్ని తప్పుపట్టారు. ఇది ప్రజాస్వామ్యానికి జరిగిన అన్యాయంగా అభివర్ణించారు.

# అరెస్ట్ చేయాల్సి వస్తే ముందుగా మేయర్ మామ్దానీకే అరెస్ట్ చేయాలి

**న్యూయార్క్ :**మేయర్ జోహ్రాన్ మామ్దానీ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ తీవ్రంగా స్పందించింది. ఐక్యరాజ్యసమితి లో ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మామ్దానీకి కౌంటర్ ఇచ్చారు. న్యూయార్క్ నగరంలో పెరుగుతున్న యూదు వ్యతిరేకతను (యాంటీ సెమిటిజం) అరికట్టడం చేతకాని మేయర్.. కేవలం హెడ్‌లైన్స్‌లో నిలవడం కోసం ఇజ్రాయెల్‌పై దాడి చేస్తున్నారని విమర్శించారు. మేయర్ బెదిరింపులవల్ల ఏమీ మారదని అన్నారు. ప్రధాని నెతన్యాహు సగర్వంగా న్యూయార్క్ వస్తారని, ఐరాసలో ఇజ్రాయెల్ తరఫున తన గళం విప్పుతారని డానీ డానన్ స్పష్టంచేశారు. ఈ కేసులో ఎవరినైనా అరెస్ట్ చేయాల్సి వస్తే.. మొదట మేయర్ జోహ్రాన్ మామ్దానీనే అరెస్ట్ చేయాలని వ్యాఖ్యానించారు. ఒక రేడియో షోలో నెతన్యాహు మాట్లాడుతూ.. మేయర్ మామ్దానీ హమాస్ ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్నారని, ఆయన మనసులో అమెరికాపై తీవ్ర ద్వేషం దాగి ఉందని ఆరోపించారు.

# ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు



**మధ్యప్రదేశ్:**ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)తో ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు లభిస్తాయని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ కేబినెట్ ఆదివారం యూసీసీ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మధ్యప్రదేశ్ కేబినెట్ ఉమ్మడి పౌర స్మృతి బిల్లు, 2026కు ఏకగ్రీవంగా, హృదయపూర్వకంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నా కేబినెట్? సహచరులకు, మీ అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. రాజ్యాంగబద్ధమైన సమానత్వానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ బిల్లు చారిత్రక భారతీయ సంస్కృతికి, విలువలకు కట్టుబడి ఉంది. జులై 20 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో ఈ యూసీసీ బిల్లును ప్రవేశపెడతాం.”ప్రజల మద్దతు తోనే! ఉమ్మడి పౌర స్మృతికి ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తోందని, రాష్ట్ర జనాభాలో 93 శాతం కంటే ఎక్కువ మంది ఈ చట్టానికి మద్దతు ఇస్తున్నారని సీఎం మోహన్ యాదవ్ అన్నారు. ముస్లిం సమాజం నుంచి వచ్చిన ఫీడ్?బ్యాక్?కు సంబంధించిన డేటాను ప్రస్తావిస్తూ, ఆ సమాజంలోని మెజారిటీ మహిళలు ఈ యూసీసీ చట్టానికి అనుకూలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.‘మా డేటా ప్రకారం, 80 శాతం మంది ముస్లిం మహిళలు, 40 శాతం ముస్లిం పురుషులు ఒకే విధమైన ఉమ్మడి చట్టం ఉండాలని విశ్వసిస్తున్నారు. మాకు 3 కోట్ల సందేశాలు (హామీ) వచ్చాయి. మేము ప్రింట్?, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా కూడా ప్రజాభిప్రాయాన్ని సేకరించాం.

# హిట్‌మ్యాన్‌కు అండగా నిలిచిన టీమ్ మేనేజ్‌మెంట్.



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో, క్రీడా వర్గాలలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో జరగబోయే మ్యాచ్‌తో రోహిత్ తన సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలకబోతున్నాడనే వార్తలు అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. అయితే ఈ ఊహాగానాలకు బీసీసీఐ శనివారం ఒక అధికారిక ప్రకటనతో పూర్తిగా అడ్డుకట్ట వేసింది. మీడియాలో వస్తున్న వార్తలన్నీ కేవలం పుకార్లేనని వాటిలో ఎలాంటి వాస్తవం లేదని బోర్డు తేల్చిచెప్పింది. హిట్‌మ్యాన్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్ న్యూస్‌ఈ రిటైర్మెంట్ పుకార్లపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పందిస్తూ స్పష్టతనిచ్చారు. లార్డ్స్ స్టేడియంలో రోహిత్ శర్మ తన కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడబోతున్నాడనే విషయంపై బోర్డు అంతర్గతంగా ఎలాంటి చర్చలు జరపలేదని ఆయన స్పష్టం చేశారు. అవన్నీ సోషల్ మీడియా సృష్టించిన అబద్ధాలని కొట్టిపారేశారు. టీమిండియా భవిష్యత్తు ప్రణాళికల్లో రోహిత్ శర్మ ఇప్పటికీ అత్యంత కీలకమైన భాగమని, జట్టు వ్యూహాల్లో ఉన్నంత కాలం అతను అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతూనే ఉంటాడని సైకియా తేల్చిచెప్పారు. దీంతో హిట్‌మ్యాన్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంగ్లాండ్ సిరీస్‌లో నెమ్మదించిన రోహిత్ బ్యాటింగ్‌బీసీసీఐ రిటైర్మెంట్ వార్తలను ఖండించిన మరుసటి రోజే టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా కెప్టెన్ రోహిత్‌కు పూర్తి మద్దతుగా నిలిచారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో రోహిత్ ఆశించిన స్థాయిలో రాణించలేకపో తున్నాడు. మొదటి రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి అతను కేవలం 37 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మొదటి మ్యాచ్‌లో 21 బంతులు ఎదుర్కొని 11 పరుగులు చేయగా, రెండో మ్యాచ్‌లో 47 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. పరుగులు తక్కువగా చేయడమే కాకుండా, ఈ సిరీస్‌లో అతని స్ట్రైక్ రేట్ కేవలం 54 గా ఉండటం క్రీడా విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

కెప్టెన్ వెనక అండగా నిలిచిన టీమ్ మేనేజ్‌మెంట్రోహిత్ శర్మ ప్రస్తుత బ్యాటింగ్ ఫామ్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ మాత్రం హిట్‌మ్యాన్‌పై పూర్తి నమ్మకాన్ని వ్యక్తంచేశారు. క్రికెట్‌లో కొత్త బంతితో ఇన్నింగ్స్ ప్రారంభించి, ప్రత్యర్థి బౌలర్లను ఎదుర్కోవడం ఏ బ్యాటర్‌కైనా అంత రోహిత్ శర్మకు అంతర్జాతీయ క్రికెట్‌లో అపారమైన అనుభవం ఉందని, గతంలో కూడా ఇలాంటి ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఫామ్

# ఛీ.. ఇదేం వరల్డ్ కప్ ఫార్మాట్! ఐసీసీపై కెప్టెన్ల మండిపాటు



2027 వన్డే వరల్డ్ కప్ కోసం ప్రకటించిన కొత్త ఫార్మాట్‌పై అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా అసోసియేట్ దేశాల కెప్టెన్లు, పలువురు అంతర్జాతీయ ఆటగాళ్లు ఈ ఫార్మాట్ చిన్న జట్ల అవకాశాలను గణనీయంగా తగ్గిస్తోందని ఆరోపిస్తున్నారు. ప్రపంచ క్రికెటర్ల సంఘం (ఔజూ) ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించిన వారు, ప్రపంచ క్రికెట్ అభివృద్ధి లక్ష్యాలకు ఈ నిర్ణయం విరుద్ధమని పేర్కొన్నారు. ఐసీసీ ఆమోదించిన కొత్త ఫార్మాట్ ప్రకారం.. అర్హత సాధించిన జట్లలో అత్యల్ప ర్యాంకులో ఉన్న మూడు జట్లు ముందుగా ప్రత్యేక సూపర్ సిరీస్ ఆడాల్సి ఉంటుంది. ఆ సిరీస్‌లో విజేతగా నిలిచిన ఒకే ఒక్క జట్టుకు మాత్రమే ప్రధాన 12 జట్ల ప్రపంచకప్‌లో స్థానం లభిస్తుంది. అనంతరం టోర్నమెంట్ సూపర్-7 దశలోకి ప్రవేశిస్తుంది. ఈ మార్పు వల్ల అసోసియేట్ దేశాలకు ప్రపంచకప్‌లో పోటీ పడే అవకాశాలు మరింత కష్టతరమవుతాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ఈ నిర్ణయాన్ని అత్యంత నిరాశపరిచేదిగా అభివర్ణించారు. ఒక దేశం ప్రపంచకప్‌కు అర్హత సాధించడానికి సంవత్సరాల పాటు ప్రణాళిక, పెట్టుబడి, కృషి చేస్తుందని, చివరకు అవకాశాలను తగ్గించే విధంగా నిబంధనలు మార్చడం సరైంది కాదన్నారు. ప్రపంచ క్రికెట్‌ను విస్తరించాలని ఐసీసీ చెబుతుంటే, చిన్న దేశాలకు ప్రపంచ వేదికపై అవకాశాలను తగ్గించడం ఆ లక్ష్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రపంచ క్రికెట్ నిజంగా అభివృద్ధి చెందాలంటే అవకాశాలు తగ్గించడం కాకుండా పెంచాలని ఆయన స్పష్టం చేశారు. నమీబియా కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ మాట్లాడుతూ.. అసోసియేట్ దేశాల ఆటగాళ్లకు వన్డే ప్రపంచకప్ అనేది కేవలం ఒక టోర్నమెంట్ కాదని, వారి కెరీర్‌లకు కేంద్రబిందువని అన్నారు. అత్యున్నత స్థాయిలో పోటీ పడే అవకాశం లభిస్తేనే చిన్న దేశాల్లో క్రికెట్ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ కూడా అసోసియేట్ దేశాలు ప్రపంచ స్థాయి టోర్నమెంట్లకు ప్రత్యేక ఆకర్షణ తీసుకొస్తాయని అన్నారు. ఇటీవల జరిగిన ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో చిన్న

# భారత్ తరఫున టీ20ల్లో అరంగేట్రం చేసిన టాప్ 5

అత్యంత పిన్న వయస్కులైన ఆటగాళ్లు వీరే

ఐపీఎల్ ఎంతో మంది యువ ఆటగాళ్లకు టీమిండియా తరఫున అంతర్జాతీయ టీ20ల్లో ఆడేందుకు అద్భుతమైన అవకాశాలను కల్పించింది. అయితే బ్లూ జెర్సీ వేసుకుని తన మొదటి మ్యాచ్ ఆడకముందే సోషల్ మీడియా నుంచి క్రికెట్ పండితుల వరకు అందరి దృష్టిని ఆకర్షించిన వండర్ కిడ్ ఎవరైనా ఉన్నారా అంటే.. దానికి సమాధానం ఒక్కరే, తనే వైభవ్ సూర్యవంశీ. ఎప్పుడెప్పుడా అని అందరూ ఎదురుచూస్తున్న ఈ 15 ఏళ్ల యువ బ్యాటింగ్ సంచలనం ఎట్టకేలకు అంతర్జాతీయ క్రికెట్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ 2026 సీజన్ లో తన అద్భుతమైన ఆటతీరుతో దుమ్మురేపినందుకు గాను, ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వెళ్లే భారత టీ20 జట్టులో ఈ చిన్నారికి చోటు లభించింది. సరికొత్త చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ఖచ్చితంగా 15 సంవత్సరాల 99 రోజుల వయస్సులోనే వైభవ్ సూర్యవంశీ టీమిండియా తరఫున టీ20 ఇంటర్నేషనల్స్ ఆడి, భారతదేశం తరఫున ఈ ఫార్మాట్‌లో ఆడిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డులకెక్కాడు.



2026, జూలై 4న ఇంగ్లాండ్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరిగిన మ్యాచ్ ద్వారా ఆయన ఈ చారిత్రాత్మక అరంగేట్రం చేశాడు. ఈ క్రమంలో పురుషుల క్రికెట్‌తో పాటు ఓవరాల్ జాతీయ రికార్డులను కూడా వైభవ్ తిరగరాశాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యంత పిన్న వయసులోనే అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన పురుష ఆటగాడిగా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 36 ఏళ్ల నాటి రికార్డును ఈ బీహార్ కుర్రాడు బద్దలు కొట్టడం విశేషం. అయితే, తన తొలి మ్యాచ్ లో వైభవ్ సాధారణ ఆరంభాన్ని మాత్రమే అందుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ రెండో టీ20 మ్యాచ్‌లో 10 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 14 పరుగులు చేశాడు. ఈ చిన్న ఇన్నింగ్స్‌లో రెండు భారీ సిక్సర్లు బాది తన పవర్ ఏంటో చూపించినప్పటికీ, ఆ తర్వాత క్రీజ్ వదిలి ముందుకు వచ్చి షాట్ ఆడబోయి స్టంప్ అవుట్‌గా వెనుదిరిగాడు. భారత్ తరఫున టీ20ల్లో అరంగేట్రం చేసిన టాప్ 5 అత్యంత పిన్న వయస్కులు వీళ్లేభారత క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు అత్యంత తక్కువ వయసులోనే

# ఏటీఎం పిన్‌లో కేవలం నాలుగు నెంబర్లు మాత్రమే ఎందుకుంటాయి..?



బ్యాంక్ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీఒక్కరికీ తప్పనిసరిగా ఏటీఎం కార్డు అనేది ఉంటుంది. అత్యవసరంగా నగదు అవసరమైనప్పుడు సమీపంలోని ఏటీఎంలకు వెళ్లి సులువుగా డెబిట్ కార్డ్ ద్వారా విత్ డ్రా చేసుకుంటాం. ఇక బ్యాలెన్స్ చెకింగ్, నిధులు బదిలీ లాంటివి కూడా ఏటీఎం యంత్రాల ద్వారా చెక్ చేసుకోవచ్చు. ఇక నగదు డిపాజిట్ చేసేందుకు ప్రత్యేక క్యాష్ డిపాజిట్ మిషన్లు ఉంటాయి. డెబిట్ కార్డు ఉపయోగించి మన అకౌంట్లో సులువుగా డబ్బులు జమ చేయవచ్చు. అయితే ఏటీఎం కార్డు పిన్ నెంబర్ చూస్తే కేవలం నాలుగు నెంబర్లు మాత్రమే ఉంటుంది. నాలుగు నెంబర్లు మాత్రమే ఉండటానికి రీజన్ ఏంటి? దీని వెనుక ఉన్న సీక్రెట్ ఏంటి? అనే విషయాలు తెలుసుకుందాం.

ఏటీఎం ఎవరు అభివృద్ధి చేశారు..?

స్కాట్లాండ్‌కు చెందిన జాన్ షెపర్డ్ బారన్ ప్రపంచంలో తొలిసారిగా ఏటీఎంను అభివృద్ధి చేశారు. 1967 జూన్ 27న లండన్‌లోని ఎన్‌ఫీల్డ్ ప్రాంతంలో ఉన్న బార్‌క్లేస్ బ్యాంక్‌లో తొలి ఏటీఎంను తయారుచేశారు. ఒకరోజుబ్యాంకు మూసి ఉండటంతో ఆయన డబ్బులు తీసుకోలేకపోయారు. ఒకరోజు చాక్లెట్లు అమ్మే ఒక వెండింగ్ మెషీన్‌ను చూశారు. దీంతో అప్పుడు దాని తరహాలోనే పనిచేస్తే ఏటీఎం మెషీన్ ఆలోచన వచ్చింది. ఆ తర్వాత కొన్నిరోజులు కష్టపడి షెపర్డ్ బారన్ ీూవీ మెషీన్ తయారుచేశాడు. ఆ తర్వాత సెక్యూరిటీ కోసం ఓ ూ×చీ నెంబర్‌ను క్రియేట్ చేశాడు. షెపర్డ్ బారన్ సంఖ్యలు ఎంత ఎక్కువగా ఉంటేూ×చీ అంత బలంగా ఉంటుందని అనుకున్నాడు. దీనిని గుర్తు పెట్టుకోవడం కష్టంగా ఉంటుంది గనుక మోసాలు జరగవని భావించాడు.

నాలుగు అంకెల పిన్ నెంబర్ ఎందుకు..?

ఒకరోజు తన భార్య కారోలిన్‌కు షెపర్డ్ బారన్ ఆరు అంకెల పిన్ నెంబర్ చెప్పాడు. కానీ ఆమె గుర్తించుకోలేకపోయింది. కేవలం నాలుగు అంకెలు మాత్రమే గుర్తుంచుకున్న ఆమె.. ఆ తర్వాత రెండు నెంబర్లను చెప్పలేకపోయింది. ఇది గమనించిన ఆయన.. పిన్ నంబర్‌ను 4 అంకెలుగా మార్చాడు. షెపర్డ్ బారన్ తీసుకున్న ఈ నిర్ణయం బ్యాంకింగ్ రంగానికి ఎంతో విలువైనదిగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ఏటీఎం యంత్రాలకు నాలుగు అంకెల పిన్ నెంబర్ ఉపయోగిస్తున్నారు. అయితే నాలుగు అంకెల పిన్ నెంబర్ వల్ల మోసాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ.. గుర్తుంచుకోవడానికి సులభంగా ఉంటుంది. అయితే ఏటీఎంలో మూడుసార్లు తప్పు పిన్ నమోదు చేస్తే ఆటోమేటిక్‌గా కార్డు బ్లాక్ అవుతుంది. అందువల్ల నాలుగు అంకెల పిన్ సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. నాలుగు అంకెల పిన్ నెంబర్ వెనుక ఉన్న అసలు రీజన్ ఇదేనని చెప్పవచ్చు.

# ఆదాయపు పన్ను సెక్షన్ 245 నోటీసు ఎందుకు వస్తుంది? మీ రీఫండ్ ఆగిపోతుందా?




మీకు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 245 కింద నోటీసు అందినట్లయితే మీరు తప్పనిసరిగా ఏదైనా తప్పు చేశారని దాని అర్థం కాదు. వాస్తవానికి గత ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను సర్దుబాటు చేయడానికి, ఆదాయపు పన్ను శాఖ మీ ప్రస్తుత సంవత్సరపు పన్ను వాపసు నుండి కొంత డబ్బును తగ్గించాలని కోరుకుంటోందని మాత్రమే ఈ సమాచారం సూచిస్తుంది. అందుకే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ నోటీసును ఎప్పుడు, ఎందుకు జారీ చేస్తారు? దానికి ఎలా స్పందించాలి అనే విషయాలను సిఏ సంతోష్ మిశ్రా సులభంగా వివరించారు. ఈ నోటీసు ఏమిటి? ఇది ఎందుకు వస్తుంది?

ప్రస్తుత అసెస్మెంట్ సంవత్సరానికి మీకు రీఫండ్ రాబోతోందని, కానీ అంతకుముందు ఏదేని ఆర్థిక సంవత్సరం నుండి మీకు చెల్లించని పన్ను బకాయిలు కూడా ఉన్నాయని డిపార్ట్‌మెంట్‌కు తెలిసినప్పుడు, సెక్షన్ 245 కింద ఈ నోటీసు జారీ చేస్తారు. సిఏ సంతోష్ మిశ్రా ఒక ఉదాహరణతో వివరిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మీకు రూ. 12,000 రీఫండ్ రావాల్సి ఉందనుకుందాం . కానీ, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ట్యాక్స్ క్రెడిట్స్‌లో తేడా రావడం వల్ల లేదా పన్ను చెల్లింపులో డిఫాల్ట్ అవ్వడం వల్ల, మీరు రూ. 8,000 పన్ను బకాయి పడ్డారు. అటువంటి సందర్భంలో ఈ బకాయి మొత్తాన్ని మీ రీఫండ్ నుండి తీసివేయడానికి డిపార్ట్‌మెంట్ సెక్షన్ 245 కింద ఒక ప్రతిపాదనను పంపుతుంది. ఫలితంగా మీకు రూ. 12,000కు బదులుగా కేవలం రూ. 4,000 నికర రీఫండ్ మాత్రమే లభిస్తుంది. అసలు బంగారం ధర ఇంకా తగ్గుతుందా? పెరుగుతుందా? తాజా రేట్ల వివరాలుఅలాగే ఈ సర్దుబాటు చేసే ముందు మీకు ముందుగానే తెలియజేయడం శాఖకు తప్పనిసరి. సాధారణంగా పన్ను చెల్లింపుదారులు ఈ నోటీసు అందిన 30 రోజులలోపు స్పందించాల్సి ఉంటుంది. ఈ వ్యవధిలోగా ఎటువంటి స్పందన రాకపోతే శాఖ ఎటువంటి ఆటంకం లేకుండా మీ వాపసు మొత్తాన్ని సర్దుబాటు చేయగలదని అన్నారు. మీ బకాయి పన్నును ఎక్కడ తనిఖీ చేసుకోవాలి?

మీరు ఎంత పన్ను చెల్లించాలో తెలుసుకోవాలనుకుంటే, పూర్తి సమాచారం ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది. ముందుగా పోర్టల్‌లో మీ ఖాతాకు లాగిన్ అవ్వండి. ఆ తర్వాత, 'పెండింగ్ యాక్షన్స్' ఎంపికకు వెళ్లండి.

'బకాయి ఉన్న డిమాండ్‌కు ప్రతిస్పందన'పై క్లిక్ చేయండి. మీకు బకాయి ఉన్న అన్ని పన్ను డిమాండ్‌ల జాబితా కనిపిస్తుంది.

ఇక్కడ నుండి మీరు పాత, కొత్త సెక్షన్ 245 నోటీసులను చూడవచ్చు లేదా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# బంగారం ధరల్లో ఊహించని మార్పులు

గత కొంత కాలం నుంచి బంగారం ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో దూసుకెళ్లిన పసిడి ధరలు.. తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇరాన్ -- అమెరికా యుద్ధం, అంతర్జాతీయంగా పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులతో బంగారం, వెండి ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇదిలాఉంటే.. శనివారం ఒక్కరోజే పది గ్రాముల స్వచ్ఛమైన బంగారంపై రూ. 760 మేర ధర పెరిగింది. జులై 19 ఆదివారం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధర రూ. 1,43,290 గా ఉంది.

22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాముల ధర రూ. 1,31,350 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,30,000 లు గా కొనసాగుతోంది.


అయితే.. ప్రాంతా వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.



ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే. హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,43,290, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,31,350 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,35,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ. 1,43,290, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ. 1,31,350 ఉంది. వెండి కిలో ధర రూ. 2,39,900 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 1,43,440, 22 క్యారెట్ల ధర రూ. 1,31,450 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,30,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,43,290, 22 క్యారెట్ల ధర రూ. 1,31,350 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,30,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 143,290, 22 క్యారెట్ల ధర రూ. 1,31,350 ఉంది. వెండి కిలో ధర రూ. 2,35,000 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,43,290, 22 క్యారెట్ల ధర రూ. 1,31,350 ఉంది. వెండి కిలో ధర రూ. 2,30,000 లుగా ఉంది.

కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## చరణ్ సినిమా కోసం సుకుమార్ మాస్టర్ ప్లాన్.



రామ్ చరణ్ ఇటీవల నటించిన పెద్ది సినిమా భారీ వసూళ్లతో సక్సెస్ అందుకుంది. దీంతో సుకుమార్ డైరెక్షన్‌లో రానున్న చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ క్రమంలో కథను మలుపు తిప్పే ఒక ప్రత్యేకమైన పాత్ర కోసం చిత్ర యూనిట్ స్టార్ హీరోయిన్‌ను సంప్రదించినట్టు వార్తలు వస్తున్నాయి.భారీ అంచనాలుచిత్ర పరిశ్రమలో కొన్ని కాంబినేషన్లకు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. గతంలో టాలీవుడ్‌ను షేక్ చేసిన 'రంగస్థలం' కాంబో రామ్ చరణ్, సుకుమార్ మళ్లీ కలిసి సినిమా చేస్తున్న 'ఆర్‌సీ17'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సుకుమార్ సినిమాల్లోని క్యారెక్టరైజేషన్లు ఎంత బలంగా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కేవలం హీరో హీరోయిన్ల క్యారెక్టర్లకే పరిమితం కాకుండా, కథను నడిపించే ఇతర పాత్రలను కూడా ఎంతో పవర్‌ఫుల్‌గా తీర్చిదిద్దుతారు. ఇప్పుడు 'ఆర్‌సీ17' విషయంలోనూ అదే మేజిక్ చేస్తారని అభిమానులు భావిస్తున్నారు.పవర్‌ఫుల్ రోల్‌లో..ప్రస్తుతం సినీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో ఒక కీలకమైన, కథను మలుపు తిప్పే పాత్ర కోసం లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. ఇందులో ఆమె సాధారణ పాత్రలో కాకుండా, విలక్షణమైన శైలితో పవర్‌ఫుల్ రోల్‌లో మెరవనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ పూర్తయినట్లు, దర్శకుడు సుకుమార్ చివరి మార్పుల కోసం అమెరికా వెళ్లినట్లు ఇండస్ట్రీ టాక్. కథలో నయనతార పాత్ర చిత్రణ అద్భుతంగా కుదిరిందని, అందుకే ఆమె అయితేనే ఆ క్యారెక్టర్‌కు పూర్తి న్యాయం జరుగుతుందని చిత్ర బృందం భావిస్తోందట.మెగాస్టార్ తర్వాత..ఇటీవల మెగాస్టార్ చిరంజీవి సరసన నటించి భారీ విజయాన్ని అందుకున్న నయనతార, ఇప్పుడు కొడుకు రామ్ చరణ్ చిత్రంలో ఒక ప్రత్యేక పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఈ సినిమా రేంజ్ పాన్-ఇండియా స్థాయికి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. నయనతార కేవలం గ్లామర్ పాత్రల వైపు మొగ్గు చూపరు. కథలో ప్రాధాన్యత ఉండి, తన నటనకు స్కోప్ ఉంటేనే ప్రాజెక్టులకు ఓకే చెప్తారు.

## త్రిష ఆ పని చేస్తే సినిమా సూపర్ హిట్టే.



స్టార్ హీరోయిన్ త్రిష సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. కోలీవుడ్ స్టార్ హీరోస్ బ్లాక్ బస్టర్ మూవీస్‌లో ఆమె భాగం కావడమే ఇందుకు కారణం. ఇందుకు సంబంధించి ఓ అభిమాని చేసిన పోస్ట్ వైరల్ కాగా... దాన్ని త్రిష కూడా తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. వివరాల్లోకి వెళితే.. సూర్య హీరోగా నటించిన కరుప్పు (తెలుగులో వీరభద్రుడు) సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. మే 15న రిలీజైన ఈ సినిమా ఇప్పటకే రూ. 250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. అంతేకాదు సూర్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అంతకు ముందు స్టార్ హీరోస్ అజిత్, విజయ్ ల కెరీర్‌లోనేనే అత్యధిక వసూళు సాధించిన మూవీస్‌లో త్రిషనే హీరోయిన్ గా చేసింది. విజయ్, త్రిషల కాంబినేషన్ లో వచ్చిన లియో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించింది. ఇప్పటివరకు విజయ్ కెరీర్ లోనే ఇదే బిగ్గెస్ట్ హిట్. అలాగే అజిత్, త్రిషలు హీరో, హీరోయిన్లుగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ కూడా భారీ వసూళ్లను రాబట్టింది. ఇది కూడా అజిత్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్. ఇప్పుడు కరుప్పు కూడా సూర్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇందులో లాయర్‌గా ప్రీతి పాత్రలో త్రిష మెప్పించింది..

## సాయి పల్లవి ఆ సూపర్ హిట్ సినిమాను మిస్ చేసుకుందా



లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి.. ఈ అందాల భామలు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రేజే వేరు. స్టార్ హీరోలకు సమానంగా ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది సాయి పల్లవి. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. స్కిన్ షోకు దూరంగా ఉంటూ ప్రేక్షకుల మనసులను దోచేసింది సాయి పల్లవి. ఇప్పుడున్న హీరోయిన్స్ అందరూ గ్లామర్ షోతో ఆకట్టుకుంటున్నారు.. కానీ సాయి పల్లవి అలాంటి వాటి జోలికి పోకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేసుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కుర్రాలందరూ సాయి పల్లవి లాంటి లవర్ మనకు ఉండాలని అనుకుంటుంటారు. మలయాళం ప్రేమమ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది ఫస్ట్ మూవీతోనే ఓ రేంజ్ ఫాలోయింగ్ సంపాదించుకుంది.అంతకు ముందు పలు చిత్రాల్లో సైడ్ క్యారెక్టర్స్ పోషించింది. ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. తెలుగుతో పాటు తమిళ్, హిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది సాయి పల్లవి. తెలుగులో చివరగా తండేల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ భామ.. ఇప్పుడు హిందీలో రామాయణం చిత్రంలో నటిస్తుంది. ఇందులో రణభీర్ కపూర్ రాముడిగా నటిస్తుండగా.. సీత పాహిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది సాయి తలో సాయి పల్లవి కనిపించనుంది.ఇదిలా ఉంటే సాయి పల్లవి ఓ క్రేజీ సినిమా ఆఫర్ ను మిస్ చేసుకుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ఆ సినిమా ఎదో కాదు విజయ్ దేవరకొండ హీరోగా నటించిన డియర్ కామ్రేడ్. విజయ్, రష్మిక జంటగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా చాలా మంది ఫేవరెట్ మూవీ. అయితే ఈ సినిమాలో ముందుగా హీరోయిన్ గా సాయి పల్లవిని ఎంపిక చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## జాతీయ అవార్డుల్లో మెరిసిన తెలుగు సినిమా.




జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా మెరిసింది. ఏకంగా 7 అవార్డులను సాధించింది. ఈ ఏడాది జాతీయ స్థాయిలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ తన సత్తా చాటుతూ పలు విభాగాలలో అవార్డులను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ విజేతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో తెలుగు సినిమా ఇంత అద్భుతంగా రాణించడం చూడటం ఎంతో గర్వంగా ఉందంటూ ఆయన ట్వీట్ చేశారు. "72వ జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలందరికీ నా హృదయపూర్వక అభినందనలు. జాతీయ వేదికపై తెలుగు సినిమా ఇంత అద్భుతంగా రాణించడం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందంటూ" ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. చిత్రాల వారీగా అవార్డులు గెలుచుకున్న టీమ్స్ అందరినీ ఆయన పేరుపేరునా అభినందించారు.ఎన్టీఆర్ అభినందనలు అందుకున్న చిత్రాలు ఇవే.బెస్ట్ పాపులర్ మూవీ అవార్డు గెలుచుకున్న కల్కి 2898ఏడీ చిత్రానికి గానూ దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాతలు స్వప్న దత్, ప్రియాంక దత్, చిత్ర బృందానికి తారక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పుష్ప 2 చిత్రానికి గాను క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, చిత్ర బృందానికి ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చిత్రానికి సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డును దక్కించుకున్నారు. చిన్న చిత్రంగా వచ్చి పెద్ద విజయం సాధించిన కమిటీ కుర్రోళు సినిమా నిర్మించిన నిహారిక కొణిదెల, దర్శకుడు యదు వంశీలతో పాటు పూర్తి చిత్ర యూనిట్‌కు తారక్ శుభాకాంక్షలు అందజేశారు. ఈ చిత్రం ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. ఫీల్ గుడ్ ఎమోషన్స్‌తో అలరించిన 35 చిన్న కథ కాదు చిత్ర బృందం కూడా జాతీయ స్థాయిలో రెండు అవార్డులను గెలుచుకోవడంపై ఎన్టీఆర్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.వెంకీ అట్లూరికి స్పెషల్ విషెస్

## అమ్మ పాదాలను బంగారంతో చేయించి పెట్టుకున్న ఏకైక హీరో.



నటుడు నరేశ్, తన తల్లి, తెలుగు సినిమా చరిత్రలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ నటి, దర్శకురాలు విజయ నిర్మల స్మృతిని శాశ్వతంగా నిలిపి ఉంచేందుకు ఒక అపురూపమైన కార్యాన్ని చేపట్టారు. ఆమె మరణానంతరం, తన మిత్రుడు వికాస్ ఇచ్చిన ఆలోచన మేరకు, ఆమె పాదాల మౌల్డ్‌ను సేకరించి బంగారంతో తయారు చేయించారు. ఈ బంగారు పాదాలను తన ఇంట్లో ప్రత్యేకంగా ప్రతిష్ఠించి, నిత్యం పూజిస్తూ, తల్లికి తన ప్రేమను, కృతజ్ఞతను చాటుకుంటున్నారు. నరేశ్ దృష్టిలో ఇవి కేవలం జ్ఞాపకాలు కావు, తన జీవితానికి రెండు బలమైన స్తంభాలు అని అన్నారు. వాటిని ప్రతి ఉదయం దర్శించడం వల్ల తనకు అపరిమితమైన ధైర్యం, ప్రేరణ లభిస్తాయని ఆయన అన్నారు. విజయ నిర్మల కేవలం తన పాదాల ద్వారానే కాకుండా, ఆమె జీవించిన విధానం ద్వారా, ఆమె అలవాట్లు, ఆకాంక్షల ద్వారా కూడా తన ఇంట్లోనే నిత్యం సజీవంగా ఉన్నారని నరేశ్ బలంగా నమ్ముతున్నాని అన్నారు. తన తల్లికి ఇష్టమైన పిల్లితో.. ఆమెకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమె మరణానంతరం కూడా ఆ పిల్లి ఆమె ఫోటో కింద పడుకుంటూ, ఆమె గ్లాసులో నీరు తాగేదని, చివరికి మరణించిన తర్వాత ఆమె విగ్రహం వెనుకనే పూడ్చి పెట్టామని నరేశ్ వెల్లడించారు. ఈ అనుభవాలు ఆమె స్ఫూర్తి ఇంట్లో నిండి ఉందని నరేశ్ నమ్మకాన్ని బలపరుస్తాయని తెలిపారు. విజయ నిర్మల కేవలం తన పాదాల ద్వారానే కాకుండా, ఆమె జీవించిన విధానం ద్వారా, ఆమె అలవాట్లు, ఆకాంక్షల ద్వారా కూడా తన ఇంట్లోనే నిత్యం సజీవంగా ఉన్నారని నరేశ్ బలంగా నమ్ముతున్నాని అన్నారు. తన తల్లికి ఇష్టమైన పిల్లితో.. ఆమెకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమె మరణానంతరం కూడా ఆ పిల్లి ఆమె ఫోటో కింద పడుకుంటూ, ఆమె గ్లాసులో నీరు తాగేదని, చివరికి మరణించిన తర్వాత ఆమె విగ్రహం వెనుకనే పూడ్చి పెట్టామని నరేశ్ వెల్లడించారు. ఈ అనుభవాలు ఆమె స్ఫూర్తి ఇంట్లో నిండి ఉందని నరేశ్ నమ్మకాన్ని బలపరుస్తాయని తెలిపారు. అందుకే, తన తల్లి జీవించి ఉన్నప్పుడు ఆచరించిన దినచర్యను ఇప్పటికీ అదే విధంగా కొనసాగిస్తున్నానని అన్నారు. ప్రతిరోజూ ఉదయం ఆమెకు బెడ్ కాఫీ, అల్పాహారం (చెన్న మసాలా, పూరి, ఉప్మా వంటివి), మధ్యాహ్న భోజనం, సాయంత్రం కాఫీ, రాత్రి భోజనం ఆమెకు ఇష్టమైన మెనూ ప్రకారమే సిద్ధం చేస్తారు. ఇంట్లో ఆమె వాడిన వస్తువులు, అలంకరణలలో ఎలాంటి మార్పు చేయలేదని, ఆమెకు ఎంతో నచ్చిన మహేశ్ బాబు ఫోటోను కూడా ఆమె సూచన మేరకు అలాగే ఉంచారని నరేశ్ వివరించారు.

## సినిమా ఇండస్ట్రీలో అతనే నా ఫ్రెండ్.. వచ్చే జన్మలో అలా పుట్టాలని ఉంది



ప్రముఖ నటుడు సయాజీ షిండే ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించారు. ఒకప్పుడు ఆయన సినిమాలు వరుసగా విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకునేవి. ఈ మధ్యకాలంలో ఆయన పెద్దగా కనిపించడం లేదు. తెలుగుతో పాటు మరాఠీ సినిమాల్లోనూ నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సాయాజీ షిండే. కాగా గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన సినీ జీవితం, వ్యక్తిగత జీవితం, రాఖీ సినిమా అనుభవాలతో పాటు అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. హాస్యనటుడు అలీతో తనకున్న సన్నిహిత అనుబంధాన్ని వివరిస్తూ, ఇద్దరి పోరాటాలు, జీవిత అనుభవాలు, కష్టతరమైన రోజులు, ప్రస్తుతం పొందిన స్థానం గురించి తరచుగా మాట్లాడుకునేవారమని తెలిపారు. అలీతో తన కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఎప్పుడూ నచ్చేదని షిండే పేర్కొన్నారు.సినీ పరిశ్రమలో పదేళ్లుగా తన పద్ధతుల్లో ఎటువంటి మార్పు రాలేదని సయాజీ షిండే తెలిపారు. ఆయన పనిపైనే పూర్తి ఏకాగ్రతతో ఉంటారని, పార్టీలు, గ్రూపులకు దూరంగా ఉంటారని చెప్పారు. వందకు పైగా చిత్రాలలో నటించినా, ప్రతి షూటింగ్‌లో ఒక విద్యార్థిలా డైరెక్టర్‌ను సన్నివేశం గురించి అడిగి, అసిస్టెంట్‌తో మాట్లాడి, పెన్, ప్యాడ్‌తో డైలాగులు రాసుకుని, వాటిపై పని చేస్తానని వెల్లడించారు. ఇది తన నిబద్ధతకు నిదర్శనమని, దీనివల్లే తాను ఎక్కువ సినిమాల్లో నటించగలిగానని తెలిపారు. సయాజీ షిండే


Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com